ఆదివారం
గత వారంలోని ముఖ్య విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 200 పేజీలు: 16 వెల: 6.50

## 6 వేల విద్యార్థి వీసాలు రద్దు!

## మరో 15 యేళ్లలో చంద్రునిపైకి భారత్ వ్యోమగామి

5లో

## విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి
# జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి



### ప్రకటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే
### న్యాయవేత్తగా సుదర్శన్ రెడ్డి ప్రఖ్యాతి
### ఎన్డీయే అభ్యర్థి ఏకగ్రీవ యత్నాలకు గండికొడుతూ బరిలోకి దిగిన విపక్షం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ స్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగ ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. 'దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్‌రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి' అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

**ఉస్మానియా వర్సిటీ నుంచి..**

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జూలైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. >>2

## సంపన్నుల చేయూత
# పేదలకు అందాలి



మంగళవారం కుప్పం బంగారు కుటుంబాలకు అడాప్ట్ ట్రీని అందించిన సిఎం చంద్రబాబు

### పి-4 పథకాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు
### ప్రజారోగ్య పరిరక్షణకు 'సంజీవని' కొత్త పథకం
### విదేశాలలో ఉన్న మార్గదర్శులతో జూమ్‌లో మాట్లాడిన సిఎం

**విజయవాడ, ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సంస్కరణలవల్ల సంపద సృష్టించడం చాలా సులభమైన ప్పటికీ, సమాజంలో పేదలు ఇంకా అలానే ఉన్నారని సిఎం చంద్రబాబు అన్నారు. అలాంటి వారిని ఆర్థికంగా అందరితో సమానంగా పైకి తీసుకొచ్చేందుకే పి4 కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరిట కొత్త పథకం తీసుకొస్తున్నట్లు సిఎం స్పష్టం చేశారు. ఉత్తమ ఆరోగ్య విధానంగా సంజీవిని అమలవుతుందని అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతామని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవనిలానే ఈ పథకం అమలవుతుందని వెల్లడించారు. మంగళగిరిలో నిర్వహించిన పి4 ప్రారంభ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత బంగారు కుటుంబాలు, వారిని దత్తత తీసుకున్న మార్గదర్శులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. మానవత్వంతో మంచి సమాజం కోసం పని చేయాలని కోరుతున్నానని అన్నారు. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోని అభివృద్ధి చెందాలని సిఎం ఆకాంక్షించారు.

సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలని తెలిపారు. విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. బంగారు కుటుంబాల దత్తతకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. అలాగే కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత తీసుకున్నారు. దత్తత సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ మార్గదర్శులు డబ్బులివ్వడమే కాదు, ఇబ్బందులు తొలగించేలా భరోసా ఇవ్వగలగాలని స్పష్టంచేశారు. ఓ అజ్ఞాత భక్తుడు తాను పెట్టిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ.140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని వెంకన్నకు ఇస్తున్నారని గుర్తుచేశారు. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదని వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు ఉన్నప్పుడు మనుషులుగా బతకాలి చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలని అభిప్రాయపడ్డారు. మానవత్వంతో మంచి సమాజం కోసం పని చేయాలని కోరుతున్నానని అన్నారు.

మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోని అభివృద్ధి చెందాలని సిఎం ఆకాంక్షించారు. మార్గదర్శులు ఇచ్చిన చేయూతను బంగారు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చిందని, ఇప్పుడు సమాజంలో >>2

## అధికారంలోకి రాగానే సిఇసిపై చర్యలు

### గయ సభలో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
### ఓట్ల చోరీ కోసమే బీహార్ ప్యాకేజి



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఓట్ల చోరీ వ్యవహారంలో సిఇసి జ్ఞానేశ్ కుమార్‌తో పాటు, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లపై కూడా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా గయాలో నిర్వహించిన సభలో రాహుల్ ప్రసంగిస్తూ ఇసిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో ఓట్ల అవకతవకల వ్యవహారం వెలుగుచూసినప్పటికీ, ఎలక్షన్ కమిషన్ తనను అఫిడవిట్ దాఖలు చేయాలని కోరుతోందని రాహుల్ విమర్శించారు. కొద్ది సమయంఇస్తే, ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ స్థానంలో ఇసి లోపాలను ప్రజల ముందు ఉంచుతామని, అప్పుడు వారే ఎన్నికల సంఘాన్ని అఫిడవిట్ ఇవ్వాలని అడుగుతారని రాహుల్ అన్నారు.

**ఎస్ఐఆర్ ఓట్ల చోరీకి ఒక కొత్త రూపం!**

'ప్రధాని మోడీ స్పెషల్ ప్యాకేజీ గురించి మాట్లాడినట్లే, ఇసి కూడా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట బిహార్ కోసం ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చింది. ఓట్ల దొంగతనానికి ఇదొక కొత్త రూపం. అయితే, బిహార్ ప్రజలు ఈ మోసాన్ని జరగనివ్వరు. అయితే ఒక్క విషయం కచ్చితంగా గుర్తుంచుకోండి. కేంద్రంలో, బిహార్‌లో కచ్చితంగా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడే రోజు వస్తుంది. అప్పుడు సిఇసితో సహా ఎలక్షన్ కమిషనర్లపై చర్యలు తీసుకుంటాం'అని రాహుల్‌గాంధీ హెచ్చరించారు. ఆ సమయంలో భోరున వర్షం పడుతున్నప్పటికీ రాహుల్ తన >>2





### సిద్ధమవుతున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే
### ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా
### తెలంగాణ ఫోర్త్ సిటీకి ఈ ప్రాజెక్టు అనుసంధానం

## విజయవాడ నుంచి హైదరాబాద్
# రెండు, మూడు గంటలే


**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలంగాణా రాష్ట్రాలను అనుసంధానం చేసే అత్యంత కీలకమైన విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి ఆధునీకంగా తీర్చిదిద్దుతున్నారు. అమరావతి- హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మిస్తున్నారు. ఆంధ్రా-తెలంగాణ అనుసంధానంలో సరికొత్త గేమ్‌ఛేంజర్ అవుతుందంటున్నారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల రాజధానుల నడుమ రెండు నుంచి మూడు గంటల్లోనే వెళ్లే అవకాశం ఉంది. ప్రతిపాదనలే కాదు ప్రభుత్వాల ప్రముఖులు కూడా తరచూ ఈ ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తున్నారు. 2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు సుముఖంగా ఉండటంతో కేంద్రం కూడా ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. అందులో భాగంగానే సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలు ప్రారంభించాలని కేంద్రం ఆదేశించింది.

ఇరు రాష్ట్రాలు అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాయి. తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫోర్త్‌సిటీకి ఈ ప్రాజెక్టులు అనుసంధానం చేయాలని భావిస్తోంది. హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మించి అక్కడి నుంచి మచిలీపట్నం పోర్టు వరకు కొత్త రైలు మార్గానికి ప్రణాళికలు చేస్తోంది. ఇదే విషయం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఏపి సిఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్‌లతో చర్చలూ జరిపారు. ఇక ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరిగితే ఇరు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలకు లబ్ధి చేకూరనుందని రవాణారంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకోవడానికి 5 గంటలకు పైగా సమయం పడుతుంది. అలాగే, ఇరు రాష్ట్రాలకు ఎగుమతులు, దిగుమతులు సులభం అవుతాయి. కారిడార్ సమీపంలోని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. రహదారి వెంబడి వాణిజ్య, వ్యాపారాలు పెరిగి ఆర్థికవృద్ధి జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఇరు రాష్ట్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అభివృద్ధితో పాటు ప్రాంతీయ సమైక్యత బలపడి రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు బలోపేతం కావాడానికి ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఇరు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే అంశాలపై తెలంగాణ, ఏపి ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటోంది. అందులో భాగంగానే అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం హైదరాబాద్‌విజయవాడ మధ్య 65వ నంబరు నేషనల్ హైవే ఉంది. ప్రస్తుతం >>2

## వివేకా కుమార్తె అల్లునిపై కేసులు క్వాష్ చేసిన 'సుప్రీం'

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకా హత్య కేసుపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎంఎం సుందరేష్,జస్టిస్ ఎన్‌కె సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు అల్లుడి నర్రెడ్డి రాజశేఖర రెడ్డి, అప్పటి సిబిఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకాకుమార్తె సునీత తరపున న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిలును రద్దు చేయాలనికోరారు. సుప్రీంకోర్టుగడువువల్లే దర్యాప్తు ముగించినటుల సిబిఐ చెబుతోందని లూథ్రా వివరించారు. వివేకా హత్యకేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతో పాటు రాంసింగ్ పైనా కుట్ర పూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీం కోర్టు >>2



మంగళవారం ప్రకాశం బ్యారేజీ నుంచి భారీగా దిగువకు వదులుతున్న వరద నీరు

## ప్రకాశం బ్యారేజ్‌కి
# భారీగా వరద


### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదికి వరద పోటెత్తుతోంది..దాంతో అధికారులు విజయవాడ ప్రకాశం బ్యారేజీవద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యారేజీకి ప్రస్తుతం 3.91లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగు తోంది. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం నాటికి ఇన్‌ఫ్లో 6 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీ 69 గేట్లు ఎత్తి పూర్తి స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పైనుండి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్‌వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల >>2

# 'ఉచిత బస్సు'కు భారీ స్పందన

### ● ఒక్కరోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు ● మహిళలకు రూ. 7 కోట్లు పైగా ఆదా

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం స్త్రీశక్తికి అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. రోజు రోజుకీ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. నిన్న ఒక్క రోజులోనే 18 లక్షల మందికి పైగా మహిళలు జీరో ఫేర్ టికెట్ తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. దీంతో వారికి రూ.7 కోట్లకు పైగా ఆదా అయ్యింది. పథకం ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో 47 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగా.. దాదాపు రూ.19కోట్ల మేర వారికి ఆదా అయ్యింది. రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం అమలు తీరుపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో సచివాలయంలో సిఎం సమీక్షించారు. ఘాట్ రూట్‌లలోని ఆర్టీసీ సర్వీసుల్లో స్త్రీ శక్తి పథకం అమలుకు సిఎం అంగీకారాన్ని తెలిపారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీసీ ఉచితబస్సు ప్రయాణ పథకం కింద ప్రయాణించే మహిళల గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ జిరాక్సుతో పాటు మొబైల్ డిజిటల్ లాకర్లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు రోజువారీ ప్రయాణంలో తమకు ఎంతమేర ఆదా అవుతుందన్న అంశాలను మహిళలు తమతో సంతోషంగా పంచుకుంటున్నట్టు అధికారులు సిఎంకు తెలిపారు. స్త్రీశక్తి పథకం వర్తించే సర్వీసులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సులోపలా బయటా బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న స్త్రీశక్తి పథకం ప్రభుత్వానికి భారం కాదు, బాధ్యతన్నారు. ప్రజలు ఆనందించే ప్రతీ పథకాన్ని అవహేళన చేయటమే వైఎస్సార్సీ పనిగా పెట్టుకుందన్నారు. దిగ్విజయంగా అమలవుతున్న స్త్రీ శక్తి పథకాన్ని చూసి కడుపుమంటతో వైఎస్సార్సీ ఓర్వలేక పోతోందన్నారు. ఆధార్, పాన్, ఓటర్ కార్డుల లాంటివి జిరాక్సులు, సాఫ్ట్ కాపీలు కూడా అనుమతిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం దిగ్విజయంగా



అమలు కావడం వైఎస్సార్సీ వారికి నచ్చడం లేదన్నారు. లక్షలాది మంది అక్క, చెల్లెమ్మలకు ఈ పథకంద్వారా నేరుగా లబ్ధి చేకూరుతుంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో వైఎస్సార్సీ నాయకులు సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ, అక్కసుతో ప్రవర్తించడం పట్ల ప్రజలు తీవ్ర ఆక్షేపణ చేస్తున్నారన్నారు.

## డి.సిఎంపై సిబిఐ విచారణకు డిమాండ్

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** హరిహర వీరమల్లు సినిమా,వాణిజ్య కార్యక్రమాలను ప్రమోట్ చేసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రభుత్వ నిధులు,అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని,ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ మాజీ ఐఎఎస్,లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్‌కుమార్ వేసిన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. విచారణను వారంరోజులకు వాయిదావేసింది. సిబిఐ, ఎసిబి తరపు న్యాయవాదుల పేర్లను కేసుల విచారణ జాబితాలో (కాజ్‌లిస్ట్‌లో) చేర్చాలని రిజిస్ట్రీనిఆదేశించింది. ప్రతివాదులకు నోటీసులు ఇవ్వాలని పిటీషనర్ తరపు న్యాయవాది బాల చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ దశలో ఎలాంటి నోటీసులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. వ్యాజ్యంపై ప్రాథమిక విచారణ అనంతరం తగిన ఉత్తర్వులు ఇస్తామని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

# గోదావరి-శబరికి వరదపోటు

### ● నాలుగు రోజులుగా కుండ పోత ● భద్రాచలం వద్ద 36.2 అడుగులు దాటిన గోదావరి ● చింతూరు వద్ద 33 అడుగులు దాటిన శబరి ● నీటమునిగిన ఎన్‌హెచ్ 326 ఎపి- ఒడిశా మధ్య రాకపోకలు బంద్

**చింతూరు/కూనవరం ఆగస్టు 19 ప్రభాతవార్త :** గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో గత నాలుగు రోజులుగా కుంభ వృష్టి కురుస్తుంది.దాంతో మంగళవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 36.2 అడుగులు దాటింది.చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం 33 అడుగులు దాటడంతో ఎపి నుంచి చింతూరు మీదుగా ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి ఎన్‌హెచ్ 326 చింతూరు మండలం నిమ్మలగూడెం-కుయుగూరు గ్రామాల మధ్య నీటమునిగింది. కుయుగూరు వాగుపై ఉన్న వంతెన సైతం మునిగిపోవటంతో ఇరువైపుల వందలాది భారీ వాహనాలు బారులుదీరాయి. శబరి నదికి ఉపనదులు అయిన చంద్రవంక, సోకిలేరు, చీకటివాగు, అన్నవరంవాగు, రామవరంకాలువ, అత్తకోడళ్లవాగు పొంగిప్రవహిస్తున్నాయి. చింతూరు నుంచి విఆర్ పురం మండలాన్ని కలిపే 33కిలోమీటర్ల రహదారి అనేక చోట్ల నీటిమునిగిపోయి రవాణా వ్యవస్థ పూర్తిగా స్ధంభించిపోయింది. బంగాళా ఖాతంలో వరుస వాయుగుండాల కారణంగా గోదావరి,శబరి ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి.ఎడతెరపి లేని వర్షాల కారణంగా జనజీవనం స్ధంభించింది.నాలుగు రోజులుగా ఇండ్ల నుండి ప్రజలు బయటకువచ్చే పరిస్థితికనిపించటం లేదు.వందలాది >>2



అన్నవరం వాగు వంతెన వద్ద వరద ఉధృతి

## తీరం దాటిన వాయుగుండం

### 24న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసేఅవకాశం ఉందన్నారు. గంటకు 35 నుంచి 45 కి.మీ >>2



మంగళవారం ఢిల్లీలో వరదలకు గురయిన ప్రాంతాలను సందర్శించిన సిఎం రేఖాగుప్తా

# పేదలకు అందాలి

>> అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు.ఉగాది రోజు పి4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పి4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పి4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందన్నారు.250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది.

ఐర్లాండ్ నుంచి వచ్చిన కార్తికేయను అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన నుంచి చదివిస్తే ఇప్పుడు గుర్తుపెట్టుకుని వచ్చి భాగస్వామి అవుతామంటున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రెండు శాతం వరకూ తీసుకువచ్చారు. దేశంలో సంపద సృష్టించడం చాలా కష్టంగా ఉండేది. ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం సులభమైంది.మంచి రోడ్లు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్‌లు బాగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అమెరికా, చైనా తర్వాత భారత్ త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. రూ. 33వేలకోట్లు పెన్షన్‌ల రూపంలో పేదలకు కూటమి ప్రభుత్వం ఇస్తుంది. పేదల సేవ పేరుతో ఇంటికే వచ్చి అధికారులు వీటిని అందిస్తున్నారు. ఆగస్టు 1వ తేదీన పెన్షన్‌లు, ఆగస్టు 4వ తేదీన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద పిల్లలకు ఫీజులు ఇచ్చాం ఏడుమంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం ఇచ్చాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేశాం.. వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చామన్నారు.ఆడపిల్లలు స్కూలుకు, వ్యాపారాలకోసం వెళ్లడం, దేవాలయాలకు వెళ్లడం, తదితర కార్యక్రమాలకు ఫ్రీ బస్సు ఉపయోగపడుతుంది. నేను ఇచ్చే పథకాలు వినియోగించగలిగితే మీ ఆదాయమే ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంటుంది ఐటీ రంగంలో భార్యభర్తలు ఉంటే వారిలో 80 శాతం మందికి భార్యలకే ఎక్కువ జీతం ఉంటుందని తేలింది. ఏపీలో జనాభా తగ్గిపోతుంది.గతంలో జనాభా పెరుగుతుందని 1995 తర్వాత చెప్పాం.. ఇప్పడు రివర్స్ ప్రమోట్ చేస్తున్నాం. ఖర్చులు పెరగడంతో చాలామంది పిల్లలను కనడం కూడా మానేస్తున్నారు. యూరప్ , చైనా, జపాన్లు మన మీద ఆధారపడుతున్నారు... వారికి మిషన్లు ఉన్నాయి. వాటి ఆపరేషన్‌కు మనుషులు మనవద్ద నుంచి వెళ్తున్నారు.అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# రెండు, మూడు గంటలే

>> ఉన్న రోడ్ల అభివృద్ధి, వరసల పెంపుతో ఆ ఫలితాలు ఇప్పటికే చూస్తున్నాం. వాటికి కొనసాగింపుగా ఇప్పుడు మరో మెగా ప్రాజెక్టు రానుంది. అదే అమరావతిహైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే. కేంద్ర ప్రభుత్వం కూడా దీని నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరి, ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్‌కు అయ్యే ఖర్చెం? ఇది అందుబాటులోకి వస్తే ఇరురాష్ట్రాలకు కలిగే లాభాలేంటి? అనే అంశాలు తెలుసుకుందాం. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే హైదరాబాద్ నుంచి కాకుండా ఫోర్త్ సిటీ నుంచి ఉంటే బాగుంటుందని తెలంగాణ ప్రభుత్వం, ఏపీ సర్కారు తెలిపినట్లు సమాచారం. అమరావతిఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే విజయవాడహైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి అది సమాంతర రోడ్డు అవుతుంది. ఇప్పుడున్న జాతీయ రహదారికి అటూఇటుగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారు అవుతుంది. దీనిపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల చర్చల్లో ఎక్స్‌ప్రెస్ హైవే ఎలైన్‌మెంట్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలైన్‌మెంట్ ఇచ్చిన తర్వాత కూడా ఏవైనా మార్పులుంటే వాటినీ పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల సిఎంలు ఈ రహదారిపై చర్చించి ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్ విజయవాడ వరకు ఉన్న పాతరహదారితో పోల్చితే కొత్తగా రాబోతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేతో సుమారు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. పోర్టుల ద్వారానే విదేశాలకు సరకు రవాణా జరుగుతుంది. ఐతే, తెలంగాణకు సముద్రతీరం లేకపోవడంతో పోర్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు. దీంతో సముద్రమార్గంద్వారా ఎగుమతులు, దిగుమతులు చేయడానికి ఏపీపై ఎక్కువ ఆధారపడుతోంది. అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే అందుబాటులోకి వస్తే ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు తగ్గనున్నాయి. ఇందుకోసం తెలంగాణప్రభుత్వం రాజధాని నగర శివారులో డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఇందుకోసం అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను మచిలీపట్నం పోర్టు వరకు పొడగించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్లు సమాచారం.

# క్వాష్ చేసిన 'సుప్రీం'

>> క్వాష్ చేసింది. సిబిఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. 'నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు.కానీ...హత్య తీరు చూస్తే నిందితులకు 2,5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం,సాక్షాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది.

ముందు గుండెపోటు అని..తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయి'అని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ 'నిందితుడు శివశంకర్‌రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి.జైలు కెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు సాక్ష్యాలున్నాయి'అని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణ శిక్ష విధించే అవకాశం కూడ ఉందని సిబిఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.



చింతూరు-విఆర్ పురం మధ్య నీటమునిగిన రహదారి

# గోదావరి-శబరికి వరదపోటు

>> గ్రామాలకు రహదారులు నీటమునగటంతో బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాలో భారీ వర్షాలతో గోదావరి-శబరి నదులు ఉప్పొంగుతున్నాయి. భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం గోదావరి నీటి మట్టం 36.2 అడుగులకు చేరింది. మహారాష్ట్రలో భారీవర్షాలతో గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ఇప్పటికే మహారాష్ట్ర లోని బాబ్లి,జయక్వాడి ప్రాజెక్టుల్లోకి భారీగా వరదనీరు చేరింది. అక్కడి నుండి తెలంగాణాలోని శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి,కాళేశ్వరం ప్రాజెక్టుల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. గోదావరి నది నీటి మట్టం భద్రాచలంవద్ద 36.2 అడుగులు దాటగా, కూనవరం వద్ద గోదావరి నది నీటి మట్టం 37 అడుగులు దాటింది. గోదావరి,శబరి నదులకు వరద ముప్పు పొంచి ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కూనవరం మండలం టేకులబోరు-కొనరాజుపేట కావేజ్ మునిగిపోయింది. అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.చింతూరు నుంచి చూటూరు,ముకునూరు,ఎజికొడేరు,ఉలమూరు,మల్లెతోట గ్రామాలతో పాటు వి.ఆర్.పురం మండలంలోని అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు.ఈ రెండు మండలాలను కలిపే రహదారి నీట మునిగితె వారంరోజుల క్రితం వి.ఆర్.పురం మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోఉన్న అన్నవరం వాగుపై ఉన్న తాత్కలిక వంతెన కూలిపోయింది. ఇప్పటికే వేలాది ఎకరాల్లో వేసిన పంటలు నీటమునిగాయి. ప్రస్తుతం ఉన్న వరద తగ్గు ముఖం పడుతుందా? లేదా వాయిగుండాలు,వరుస తుఫానులతో 2022 పునఃరావృతం అవుతుందా? అనే ఆందోళనతో ముంపు మండలాల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.

# ప్రకాశం బ్యారేజ్‌కి భారీగా వరద

>> క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దు " అని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

# జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి

>> తర్వాత అదే యేడాది డిసెంబరు 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సిజెగా పనిచేశారు. 2007-11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలుచేసింది. ఇందులో భాగంగాకాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్‌చేసి మద్దతుఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి మధ్య పోటీ అనివార్యమైంది.

# వరద ముంపులో ముంబయి

## భారీ వర్షాలకు 8 మంది మృతి

## 14 లక్షల ఎకరాల్లోని పంటలు ధ్వంసం



ముంబై, ఆగస్టు... (caption overprinted, partly illegible) ...సాగుతోంది. కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా ఎనిమిది మంది మృత్యువాత పడగా, 14 లక్షల ఎకరాల్లోని పంటలు ధ్వంసమయ్యాయి. 350 మిల్లీమీటర్ల వర్షం నమోదు కాగా, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రంగంలో 350 మందిని కాపాడి సురక్షితంగా ప్రాంతాలకు తరించాయి. వర్షం కారణంగా పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఇచ్చారు. కొనసాగుతున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. ఆర్థిక రాజధానిలో నిరంతరాయంగా కొనసాగుతున్న కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. దాదాపు 250 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై ఎయిర్‌పోర్ట్‌నుంచి బయల్దేరే దాదాపు 155 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబైకి వచ్చే విమానాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. దీంతో పలు ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేశాయి. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో సెంట్రల్ రైల్వే మార్గంలో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖవాచ్చరించింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# సౌర కుటుంబంలో మరో అద్భుతం

## భూమికి సూర్యుడికి మధ్య పెరగనున్న దూరం

## నాలుగు రోజుల పాటు చల్లబడనున్న భూమి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** సౌర కుటుంబంలో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. రాబోయే నాలుగు రోజుల పాటు భూమికి సూర్యుడికి మధ్య దూరం ఒక్కసారిగా పెరిగిపోనుంది. దీని కారణంగా భూమిపై వాతావరణం చల్లబడనుందని నాసా, అంతరిక్ష శాస్త్రవేతలు చెబుతున్నారు. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో వాతావరణంలో మార్పులు సంభవించి చల్లగా మారుతుందని వారంటున్నారు. సౌర కుటుంబంలో నాలుగైదు రోజుల పాటు ఏర్పడనున్న ఈ మార్పులను అఫెలియన్‌గా పిలుస్తారు. సాధారణంగా భూమికి, సూర్యుడికి మధ్య దూరం తొమ్మిది కోట్ల కిలో మీటర్ల వరకు వుంటుంది. కానీ అఫెలియన్ సమయంలో ఈ దూరం 15 కోట్ల 20 లక్షల కిలోమీటర్ల దూరం వరకు పెరుగుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. భూమికి, సూర్యుడికి మధ్య దూరం 66 శాతం పెరగడంవల్ల భూమికి సూర్యుడినుంచి వచ్చే వేడి చాలా వరకు తగ్గుతుందని వారంటున్నారు. ఈ కారణంగా భూమి చల్లబడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే ఇదే సమయంలో అనారోగ్య సమస్యలు వున్నవారికి కొన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం కూడా వుందని వారంటున్నారు. అస్తమా, జలుబు, గొంతునొప్పి, జ్వరం, దగ్గు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడే వారు జాగ్రత్తగా వుండాలని వారంటున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం కూడా భారీగా తగ్గే వీలుంది.

# భారత్-చైనా సరిహద్దులు ప్రశాంతం

## జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారత్ - చైనా దేశాల మధ్య సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయని, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయని చెప్పారు. గత ఏడాది అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన తొలగినప్పటి నుంచి రెండు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో మంగళవారం అజిత్ దోవల్ భేటీ అయ్యారు. ఇద్దరూ ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఆ సదస్సుకు ప్రధాని మోడీ హాజరుకానున్నారని దోవల్ ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది నెలలుగా భారత్‌చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. 'సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధిపొందాయి' అని దోవల్ చెప్పారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీమాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రెండు దేశాల సంబంధాల్లో ఎదురైన ఆటుపోట్లు ఎవరికీ మంచివి కావని అన్నారు. గత యేడాది మోడీ, జిన్‌పింగ్ భేటీ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి సరైన దిశానిర్దేశం చేసిందని, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఊతమిచ్చిందని తెలిపారు. 'సరిహద్దుల్లో ఇప్పుడు నెలకొన్న స్థిరత్వం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రధాని మోదీ మా ఆహ్వానం మేరకు ఎస్‌సిఓసదస్సు కోసం చైనాకు రానుండటాన్ని మేం ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నాం' అని పేర్కొన్నారు.కాగా 2020 ఏప్రిల్ -మే నెలల్లో లద్దక్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద మొదలైన సైనిక ప్రతిష్టంభన, ఆ తర్వాత గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా ఇరు దేశాల సంబంధాలు ఆరు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. 2024 అక్టోబర్ 21న ప్రతిష్టంభనకు తెరపడటంతో ఆ తర్వాత రెండు రోజులకే మోదీజిన్‌పింగ్ కజాన్‌లో సమావేశమై సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయించారు.

# అధికారంలోకి రాగానే సిఇసిపై చర్యలు

>> ప్రసంగాన్ని కొనసాగించారు. మరోవైపు 'ఎన్నికల కమిషనర్లు బిజెపి సభ్యత్వం తీసుకున్నారని, ఆ పార్టీ కోసం పనిచేస్తున్నారు' అని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు.అంతకుముందు, ఔరంగాబాద్ జిల్లాలో ఓట్లు కోల్పోయామని చెప్పిన పౌరులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. 'గత 4 5 ఎన్నికల్లో ఓటు వేసిన వారి ఓట్లను కూడా చోరీ చేశారు. ఇదేమని ఎన్నికల సిబ్బందిని ప్రశ్నిస్తే, పైనుంచి ఆదేశాలు వచ్చాయని చెబుతున్నారు. మేము పేదల హక్కుల కోసం పోరాడుతున్నాం. కచ్చితంగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేస్తాం' అని రాహుల్ పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంపై బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కూడా స్పందించారు. ఓట్లు కోల్పోయామని చెబుతున్న వ్యక్తులు, తమ వివరాలు అందజేయాలని, అప్పుడు వారి సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**నిరాధార ఆరోపణలు**

అంతకుముందు, ఎస్ఐఆర్ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఖండించారు. ఇసికి అధికార, విపక్ష పార్టీలు అనే భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తుందని స్పష్టం చేశారు. ఓటు చోరీ పేరుతో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇసి లాంటి రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని కోరారు. లేనిపక్షంలో వాటిని నిరాధారమైన ఆరోపణలుగా పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**16 రోజులపాటు కొనసాగనున్న యాత్ర**

ఆగస్టు 17న ససారంలో ప్రారంభమైన 'ఓట్ అధికార్ యాత్ర' సెప్టెంబరు 1న పాట్నాలో ముగుస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిహార్‌లో ఇదే అతి పెద్ద యాత్ర. ఈ ఓట్ అధికార్ యాత్ర 24 జిల్లాలు, 60 అసెంబ్లీ స్థానాలను కవర్ చేస్తుంది. ఓటర్ల హక్కులను పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి అవగాహన కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ యాత్రలో రాహుల్‌తో పాటు ఇండియా కూటమిలో భాగస్వాములైన ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్, ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారు.

# తీరం దాటిన వాయుగుండం

>> వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.బుధవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. వాయుగుండం తీరం దాటే సమయంలో సముద్రం అలజడి దృష్ట్యా గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. కృష్ణపట్నం, వాడరేవు, నిజాంపట్నం, మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టుల్లో 3వ నంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఈ నెల 24 ఆదివారం వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 3.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 6 లక్షల క్యూసెక్కులపైగా వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతోంది. శ్రీశైలం నుంచి ఐదున్నర లక్షల క్యూసెక్కులకు పైగా దిగువకు విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మెదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. వరద పెరుగుతున్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వాగులు, కాలువలు దాటేందుకు ప్రజలు యత్నించవద్దని చెబుతున్నారు.

**పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద వరద ప్రవాహం:**

గోదావరిలో వరద ఉధృతి పెరుగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం సాయంత్రానికి అడుగు మేర నీటిమట్టం పెరగడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. పోశమ్మగండి నుంచి డి.రావిలంక వరకు రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది. సీతపల్లి వాగుకు వరద ప్రవాహం పెరగడంతో పోలీసులు రాకపోకలను నిషేధించారు. వర్షాలకు తోడు మధ్యలో కుంట వద్ద శబరి వచ్చి కలవడంతో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరిగే అవకాశం ఉందని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద సోమవారం రాత్రికి నీటిమట్టం 31.15 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 6.89 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

**పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద వరద ప్రవాహం:**

గోదావరిలో వరద ఉధృతి పెరుగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం సాయంత్రానికి అడుగు మేర నీటిమట్టం పెరగడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. పోశమ్మగండి నుంచి డి.రావిలంక వరకు రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది. సీతపల్లి వాగుకు వరద ప్రవాహం పెరగడంతో పోలీసులు రాకపోకలను నిషేధించారు. వర్షాలకు తోడు మధ్యలో కుంట వద్ద శబరి వచ్చి కలవడంతో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరిగే అవకాశం ఉందని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద సోమవారం రాత్రికి నీటిమట్టం 31.15 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 6.89 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

20-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి మ.2.01
పునర్వసు రా.12.29
వర్జ్యం : ఉ.8.23-9.57
దు.ఉ.11.46-12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మొండి బాకీలు వసూలవుతాయి.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువుల నుండి వస్తులాభం.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై చేయూతనందిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వివాహ యత్నాలుఫలిస్తాయి.

**సింహం:** ఉద్యోగంలో అనుకోని చిక్కులు ఎదురవుతాయి. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కన్య :** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వాహన యోగం.

**తుల :** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు.

**ధనుస్సు:** దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. పెట్టుబడులకు అనుకూలం.

**మకరం:** భాగస్వామ్యవ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**మీనం:** కొన్ని కీలక వ్యవహారాలలో సన్నిహితుల సహాయం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిఎం కార్యక్రమాల సమన్వయకర్తగా మంతెన సత్యనారాయణ రాజు

**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులయ్యారు. ఆయనకు సహాయ మంత్రి హోదా కల్పించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని జీఏడీ, ప్రోటోకాల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టిడిపిలో క్రియాశీలకంగా పని చేసిన సత్యనారాయణ రాజు 2017-2023 మధ్య కాలంలో ఎమ్మెల్సీగా పని చేశారు. పార్టీలో వివిధ పదవులు నిర్వహించారు. 2007-2013 మధ్య కాలంలో తెలుగు యువత కార్యదర్శిగా, ఆ తర్వాత 2013లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించి పార్టీ అధినేత చంద్రబాబు అప్పజెప్పిన పనులను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సమయంలో చంద్రబాబు నిర్వహించిన 'మీ కోసం' పాదయాత్రలో రాజు వాలంటీర్ల సమన్వయకర్తగా పని చేశారు. శాసనమండలిలో ప్రజా సమస్యలను, పార్టీ గళాన్ని గట్టిగా వినిపించారు. గత వైఎస్సార్సీ హయాంలో శాసనమండలిలో నారా లోకేశ్ నేతృత్వంలో మూడు రాజధానుల బిల్లు పాస్ కాకుండా అడ్డుకోవడంలో సత్యనారాయణ రాజు తన వంతు పాత్ర పోషించారు. అంతే కాకుండా శాసన మండలిలో నారా లోకేశ్ మీదకు నాటి అధికార పార్టీ నేతలు దూసుకొచ్చిన సమయంలో ఆయనపై దాడి జరగకుండా ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్‌తో కలిసి అడ్డుకున్నారు. ఇక 2022 నుంచి పార్టీ కార్యక్రమాల సమన్వయకర్తగా వ్యవహరిస్తూ వచ్చారు.

20-08Pg3exHMNWJQEK.qxd:20-08Pg3exHMNWJQEK.qxd 1/1/02 8:59 AM Page 1



## విజయవాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు ఆకస్మిక దాడులను నిర్వహించారు. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ జాయింట్ ఆపరేషన్‌తో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ దాడులు నిర్వహించారు. నగరంలోని గుర్తింపు పొందిన హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. నిల్వ ఉంచిన మటన్. ఇతర మాంసాలను అధికారులు గుర్తించారు. ఆహార భద్రతా నియమాలను ఉల్లఘించి. నిర్దేశిత వ్యవధిని దాటినప్పటికి నిల్వ ఉంచిన ఆహార పద్దార్దాలను శాంపిల్స్ను వారు సేకరించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హోటల్స్ గుర్తించారు. వాటికి నోటీసులు జారీ చేసారు. ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉంది.

## గుంతల్లోకి నీరు వస్తే అమరావతి మునిగిపోయినట్లేనా?

### : వైసిపి నాయకులపై మంత్రి నారాయణ ఆగ్రహం



అమరావతిలో కొండవీటి వాగు ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ.ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోన్న వైసీపీ నాయకులపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు...అమరావతిలో కొండవీటి వాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంత్రి నారాయణ పరిశీలించారు...అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీ పార్ధసారధి తో కలిసి ఆయా ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. విజయవాడ పశ్చిమ బైపాస్ పై ఈ 11 రోడ్డు వద్ద కొండవీటి వాగుపై నేషనల్ హైవేస్ అధికారులు ఓ వంతెన నిర్మించారు...ఈ వంతెన నిర్మాణ సమయంలో అక్కడ మట్టిని అలాగే వదిలేయడంతో అక్కడే కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది...దీంతో వంతెన దిగువ నుంచి నీరు వెళ్లే మార్గం లేక నీరుకొండ పరిసర ప్రాంతాల్లో పొలాల్లో వరద నీరు నిలిచిపోయింది....వాస్తవపరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారాయణ అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు...ప్రొక్లెయిన్ లు ఏర్పాటు చేసి మట్టి తొలగించడం తో పాటు జాతీయ రహదారి పై కూడా స్వల్పంగా గండి కొట్టి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు...ఆ తర్వాత అక్కడి కొచ్చిన మీడియాతో మంత్రి నారాయణ మాట్లడుతూ వైసీపీపై తీవ్రంగా మండిపడ్డారు. అమరావతిపై ఇకనైనా మీ ఏడుపులు ఆపాలంటూ వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. లేదంటే ఈసారి ఆ 11 సీట్లు కూడా ప్రజలు మీకివ్వరన్నారు...ఎక్కడైనా నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్ల రావా...?గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లేనా?అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు..అమరావతిపై దుష్ప్ర చారం చేస్తే ప్రజలు సహించరని అన్నారు... పశ్చిమ బైపాస్ పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో నీరు నిలిచిపోయిందన్న మంత్రి...అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందన్నారు. మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటికి వెళ్లిపోయిందన్నారు...ప్రస్తుతం కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని వేగంగా తొలగించే పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు మంత్రి..ఎవరెన్ని అనుకున్నా అమరావతి పనులు జరిగిపోతూనే ఉంటా యన్నారు.. వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లు కూడా సిద్ధం చేస్తున్నా మన్నారు... రాజధాని మునిగిపోయిందని ప్రచారం చేస్తున్న వారు వచ్చి చూడాలి.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత !

### - అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ రద్దు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామికి రానున్న సెప్టెంబర్ 24నుండిమొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దేవుని బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలుతోబాటు 300 రూపాయలు ఆన్‌లైన్ దర్శనాలు, ఆర్జితసేవలు కూడా రద్దుచేశారు. తొమ్మిదిరోజులు 14 వాహనాలపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగే మలయప్పస్వామి వాహనసేవలను ఉదయం 8గంటలకు ప్రారంభించి 10గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రాత్రి వాహనసేవలు 7గంటలకుమొదలవుతాయి. భక్తుల మధ్య భగవంతుని వాహనసేవలు జరగనున్నందున పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉంది. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా సర్వదర్శనం మాత్రమే అమలుచేస్తారు. భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు నిల్వ ఉంచుతారు. భద్రత పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల పార్కింగ్‌కు అసౌకర్యం కలగకుండా పోలీసులతో టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో వ్యవహరించనుంది. తిరుమలలో పూర్తిగా శ్రీవారి ఆలయం, తిరుమలలోని పలు ముఖ్యకూడళ్లను సర్వాంగసుందరంగా అలంకరించే పనులు మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం ముఖ్యమైన ప్రధాన ఘట్టాలు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

## టిటిడిలో విఅండ్ఇ దర్యాప్తు అంతా గప్‌చుప్!

### - ధార్మికసంస్థలో విచ్చలవిడి అనుమతులపై నో యాక్షన్



**ప్రభాత వార్త ప్రతినిధి- తిరుపతి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ విచారణ ఎంతవరకు సాగిందనేది అంతా గప్‌చుప్‌గా మారింది. ఆరునెలల క్రిందట రెండు దఫాలుగా టిటిడిలో పలు విభాగాలపై సోదాలు చేసిన విజిలెన్స్ అధికారులకు కీలక అంశాలు వెలుగు చూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు, నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి ,సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. అప్పటికే శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు, బ్రేక్ దర్శనాలు, పలు రకాల ఇంజనీరింగ్ పనులు, కీలక టెండర్లు, ప్రముఖుల సిఫార్సు లేఖలపై తిరుమలేశుని విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకేటాయింపు వంటి అంశాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు కొన్ని కీలక రికార్డులు, ఆధారాలను కూడా సేకరించారనేది కీలక సమాచారం. ఇదే అంశంపై తిరుపతికి చెందిన బిజెపి నాయకుడు పి. నవీన్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ ఎస్పీ కరీముల్లాషరీఫ్‌ను కలసి ఆధారాలతో ఫిర్యాదు కూడా చేయడం అప్పట్లో సంచలనం కలిగించింది. చేశారు. ఇప్పుడు ఈ అంశం పూర్తిగా పక్కదారిపట్టిందనేది టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది. నవీన్ అందించిన సమాచారంతో టిటిడిలో ఇంజనీరింగ్ పనులకు టెండర్ల ఆమోదం, నిధులు విడుదల, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలతో నివేదిక సమర్పించడం విజిలెన్స్‌కు మరింత మార్గం సుగమమైందని అప్పట్లో హాట్‌టాఫిక్‌గా మారింది. అప్పుడే తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఇద్దరు కీలక అధికారులను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించి ఆధారాలు సేకరించారు. ఈ ఆధారాలతో దర్శనాల అక్రమాలపై కీలక అధికారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని చర్చ జరిగింది. 14 అంశాలకు సంబంధించి టిటిడిలో అవినీతి అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై కూపీ లాగింది. విజిలెన్స్ అధికారులు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో అన్నప్రసాదం, ఇంజనీరింగ్ విభాగం, సేవాటిక్కెట్ల అక్రమాలు, నిధులు ప్రైవేటు బ్యాంకులకు మళ్ళింపు, లడ్డూ తయారీకి వినియోగించే ముడిసరుకుల కొనుగోళ్ళలో అక్రమాలు, నాణ్యతా ప్రమాణాలు వంటివాటికి సంబంధించి సేకరించిన ఆధారాలతో సాక్ష్యాలను సేకరించారనేది అప్పట్లో వినిపించిన వార్తలు. మరీ ఈ దర్యాప్తు నివేదికలు ప్రభుత్వానికి చేరితే ఇంతకాలం ఎందుకు గప్‌చుప్‌గా ఉన్నారనేది టిటిడిలో ఇప్పుడు పెద్ద చర్చమొదలైంది.

## పాడనా తెలుగు పాట - కరోకే గాయనీ గాయకులకు ఆహ్వానం

### - డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి** :తెలుగు చలన చిత్ర అపూర్వ గీతాలను వెలికితీయడం, వాటిని యువతకు చేరవేయడం లక్షనంగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో, రానున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం "పాడనా తెలుగు పాట" నిర్వహిస్తున్నారు. ఆ పరిషత్ పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఈ విషయాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో డా. ఘంటసాల- ఎస్.పి.బాలు వేదికపై - తెలుగు పాటకు నీరాజనంగా ప్రతిభా వంతులైన కరోకే గాయనీ గాయకులకు గానం చేసే అవకాశాన్ని అందిస్తోందనీ మంచి సాహిత్యం కలిగిన రెండు తెలుగు చలన చిత్ర గీతాలను కరోకే ద్వారా ఫోన్‌లో ఆడియో రూపంలో రికార్డు చేసి ఇమెయిల్ ద్వారా పంపాలి. మీ ఎంట్రీలు 10 సెప్టెంబర్ 2025 లోపున మాకు ఈమెయిల్ ద్వారా చేరాలి. అర్హత పొందిన గాయకులను ఎంపిక చేసి, ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై గానం చేసేందుకు అధికారిక ఆహ్వానం పంపబడుతుంది. పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రం, తెలుగు మహాసభల పతకము అందజేయబడతాయి. మీ ఎంట్రీలు అమ్మపందు ఈ మెయిల్ కు పూర్తి వివరాలతో పాటు, మీ ఫోటో, రెండు కరోకే పాటల ఆడియోలు పంపాలి. తెలుగు చలన చిత్ర అపూర్వ గీతాల సౌందర్యాన్ని ఆవిష్కరించడానికి, ప్రతిభావంతులైన గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర సారస్వత పరిషత్తు విజ్ఞప్తి చేస్తోందని పరిషత్తు కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, మహాసభల సమన్వయకర్త పి.రామచంద్ర రాజు తెలిపారు.

## తిరుమలలో పెళ్లికి ఆన్‌లైన్‌లోనే బుకింగ్!

### - కల్యాణవేదికలో సకల సౌకర్యాలతో ఉచిత వివాహాలు



**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆయన చెంత పేద, మధ్యతరగతి వర్గాల యువతీయువకులు ఉచితంగా కల్యాణాలు చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్యాణవేదిక ఉంది. పాపవినాశనమ్ మార్గంలో అత్యాధునిక సౌకర్యాలతో కల్యాణవేదికను నిర్మించి అందులో అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఇందుకు తెలుగురాష్ట్రాలనుండేగాక దేశం నలుమూలల నుండి కూడా యువతీయువకుల కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే వారివారికి ఇష్టమైన తేదీల్లో బుక్‌చేసుకునేలా అవకాశం ఉంది. తిరుమలలో టిటిడి నిర్వహిస్తున్న ఉచిత వివాహాలకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన లభిస్తోంది. 2016 ఏప్రిల్ 25నుండి 2025 తాజా సమాచారం మేరకు 35వేలకుపైగా జంటలకు వివాహాలు అయ్యాయి. ఇందులో పురోహితుడు, మంగళవాయిద్యంతోబాటు పెళ్ళిసమయంలో పసుపు, కుంకుమ, కంకణంను టిటిడి ఉచితంగా అందిస్తుంది. వివాహానికి అవసరమైన సామాగ్రిని వధూవరులే తీసుకురావాల్సి ఉంటుంది. వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. పెళ్ళికి రాలేని సందర్భంలో అందుకు సంబంధించి ఆధార పత్రాలను సమర్పించాలి. వివాహానంతరం పెళ్ళికుమారుడు, పెళ్లికుమార్తెతోబాటు ఇరువురు తల్లిదండ్రులను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల ద్వారా ఆరుమందికి సుపథం క్యూలైన్ ద్వారా ఉచితంగా శ్రీవారి దర్శనం కల్పిస్తారు. దర్శనానంతరం ఆరుమందికి 6ఉచిత లడ్డూలు కౌంటర్లలో అందుకోవచ్చు. తిరుమలలోని కల్యాణవేదికలో పెళ్లిచేసుకోవాలనే యువతీయువకులు ఉచిత వివాహాలు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లోనే కల్యాణవేదిక స్లాట్స్ బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. 2016 మేనెల నుండి నూతన వధూవరులకు టిటిడి కల్పించింది. ఆయా ప్రాంతాల్లోని నెట్‌సెంటర్‌లలో టిటిడి హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ ద్వారా బుక్‌చేసుకోవాలి. కరెంట్ బుకింగ్, ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకునే జంటలు తప్పనిసరిగా హిందూ మతస్థులై ఉండాలి. వధువుకు 18 సంవత్సరాలు, వరునికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ద్వితీయ వివాహాలు ,ప్రేమ వివాహాలు జరుపబడవు. ఇతర విరాలకు 0877-2263433నంబర్‌కు సంప్రదించాలి.

## న్యాయస్థానం నోటీసు సెలవుపై వెళ్లిన లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ హైకోర్టు అసహనం

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు నోటీసు తీసుకోకుండా ఉండేందుకు వారం రోజులు సెలవుపై వెళ్లిన కడప జిల్లా, లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌పై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.

సెలవులో ఉన్నట్లు పోస్టుమెన్ చేత రాయించారని వ్యాఖ్యానించింది ఎస్ఐ చెప్పకుంటే హైకోర్టు నోటీసుపై ఒక పోస్టుమెన్ ఎలా రాస్తారని ప్రశ్నించింది. ఈసారి నోటీసుకు స్పందించకపోతే ఎస్ఐ కౌంటర్ చేసినా, చేయకపోయినా తామే విచారణ పూర్తి చేస్తామని తేల్చి చెప్పింది. విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేస్తూ జస్టిస్ రావు రఘు నందన్‌రావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్ డివిజన్ బెంచ్ ప్రకటించింది.

## కృష్ణా, కర్నూలు జిల్లాల్లో విఎఎల బదలీలు రద్దు

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** నిబంధనలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకే గ్రామ సచివాలయాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల (విఎఎ)లను బదిలీ చేయడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. ఉమ్మడి కర్నూలు, కృష్ణా జిల్లాల్లో జరిగిన బదిలీలను రద్దు చేసింది. గత మే, జూన్ నెలల్లో వెలువడిన జీవోలు 23, 5లకు అనుగుణంగా తిరిగి కౌన్సెలింగ్/ బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పై రెండు జిల్లాల్లో అత్యధికంగా ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకే బదిలీలు జరిగాయని గుర్తించింది. పారదర్శకత, వ్యక్తిగతాభిమానం, ఆశ్రిత పక్షపాతం అడుకోవాలని పేర్కొంది. సిఫార్సులను యాంత్రికంగా జిల్లా కలెక్టర్లు ఆమోదించారని తప్పుపట్టింది. రూల్స్ ప్రకారమే బదిలీలు జరిగాయన్న ప్రభుత్వ వాదనను కొట్టివేసింది. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుగుణంగా బదిలీలు జరిగాయని, ఈ విషయాన్ని ప్రభుత్వం ఖండించలేదని చెప్పింది. బాధ్యత నుంచి అధికారులు తప్పుకున్నట్లు ఉన్నారని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ న్యాపతి విజరు ఇటీవల ఆదేశాలిచ్చారు. బదిలీ జరిగిన తీరును సవాలు చేస్తూ కడప, అన్నమయ్య, అనంతపురం, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి కర్నూలు జిల్లాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు పెద్ద సంఖ్యలో పిటిషన్లు వేశారు. ఆ రెండు జిల్లాల్లోనే 217 మంది బదిలీకి ఎంపీ, ఎమ్మెల్యేలు సిఫారసు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 115 మంది, ఉమ్మడి కృష్ణా జిల్లాలో 102 మందిని బదిలీ చేయాలని ప్రజాప్రతినిధులు సిఫార్సులు చేశారు. ఈ రెండు జిల్లాల్లో జరిగిన బదిలీలను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. మిగిలిన జిల్లాల్లో ప్రజాప్రతినిధుల సిఫార్సులు పెద్దగా లేవని, ఆ బదిలీల్లో జోక్యం చేసుకోబోమని ప్రకటించింది.

## కష్టమొస్తే గోవిందా అంటే అంతా శుభాలు

### - శ్రీవారిసేవలో క్రీడాకారిణి సైనాజైస్వాల్



**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో అనుభూతి కలుగుతుందని, అంతేగాక ఎవరికైనా కష్టమొస్తే,ఆపద ఉంటే గోవిందా అంటే ఆ కష్టం తీరిపోతుందని,కో.. అంటే కొండలరాయుడు పలికే దైవమని టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి సైనాజైస్వాల్ దేవునిపట్ల అత్యంత విశ్వాసం వ్యక్తం చేశారు. కొండల్లో నెలకొన్న తిరుమల క్షేత్రం తనకు ఎంతో ఇష్టమని, ఇక్కడ ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతుందన్నారు. భక్తులు ప్రశాంతమనస్సుతో దేవుని దర్శనం చేసుకుని మనసులో ఏది తలచుకున్నా అంతా శుభం జరుగుతుందని ఆమె అన్నారు. తనకు శ్రీవారి ఆశీస్సులతోనే అంతా మంచిజరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్‌కు కూడా శిక్షణ పొందుతున్నట్లు సైనా చెప్పారు. భక్తులు కూడా దేవునిపట్ల భక్తితో విశ్వాసం కలిగి ఉండాలన్నారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన సైనాజైస్వాల్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి ఆశీస్సులందజేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కాణిపాకం బ్రహ్మోత్సవాలకు పలువురు మంత్రులకు ఆహ్వానం



దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని బ్రహ్మోత్సవాలకు ఆహానిస్తూ ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీ, ఆలయ అధికారులు తదితరులు

**కాణిపాకం, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయ ఎక సా ్వమివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రముఖులను ఆహ్వానిస్తూ మంగళవారం దేవస్థానం తరపున ఆహ్వానపత్రికలను అందజేశారు. దేవస్థానంలో ఈనెల 27 నుండి సెప్టెంబర్ 16 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్‌లను అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, కాణిపాకం ఆలయ ఏఈఓ ధనుంజయ, స్థానిక టీడీపీ నాయకులతో కలసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేపదండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, టీడీపీ ఐరాల మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు, జడ్పీటీసీ సుచిత్ర, నాయకులు గిరధర్‌బాబు, నాయకులు హేమాద్రినాయుడు, నరసింహులునాయుడులతో అర్చకులు, వేదపండితులుపాల్గొన్నారు.

## ఆంజనేయపురం చెక్‌పోస్ట్ వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీలు

### పట్టుబడ్డ ఎర్రచందనం స్మగ్లర్




**రేణిగుంట ఆగస్టు 19 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఆంజనేయపురం చెక్‌పోస్ట్ వద్ద టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ సూచనలతో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా మామండూరు వైపు నుండి రేణిగుంట వైపుకు రెండు కార్లు వేగంగా రావడాన్ని గుర్తించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు రెండు కార్లను అడ్డుపడి ఆపారు. ఒక కారు డ్రైవర్ పారిపోగా, మరో కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా దాదాపు 20 ఎర్రచందనం దుంగలు దొరికాయి. పట్టుబడిన డ్రైవర్ కర్ణాటక వ్యక్తిగా గుర్తించారు. వాహనాలు తనిఖీ చేసిన వారిలో ఆర్ఐ సాయి గిరిధర్, ఆర్ఎస్సిఐ వినోద్ కుమార్ బృందం ఉన్నారు. పట్టుబడిన వ్యక్తిని, ఎర్రచందనం దుంగలను, కార్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

## ఇరుముడితో శబరిమలైకి మాజీమంత్రి పెద్దిరెడ్డి



**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అనుచరులతో కలసి అయ్యప్పదీక్షలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం ఇరుముడులతో శబరిమలైకు బయలుదేరి వెళ్ళారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోబాటు ఆయన సోదరుడు తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పలువురు వైసిపి నాయకులు,మాజీ ఎంపి రెడ్డప్ప తో కలసి ఇరుముడులతో అయ్యప్పస్వామి దర్శనానికి తిరుపతి రైల్వేస్టేషన్ నుండి బయలుదేరారు.

## ఆదరణ 3లో మత్స్యకారులకు ప్రాధాన్యం

### :బిసి సంక్షేమ మంత్రి సవిత



మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజుతో మాట్లాడుతున్న మంత్రి సవిత

**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధే చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదరణ 3.0 పథకం అమలులో కూడా మత్స్యకారులకు ప్రాధాన్యమిస్తామని, ఆధునిక పరికరాలు అందజేస్తామని వెల్లడించారు. మంత్రి సవితను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ గా అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు. ఇప్పటికే వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి అందజేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు రూ.10వేల చొప్పున అందజేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ కూటమి ప్రభుత్వం రూ.20 వేలు అందజేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.29 లక్షలకు పైగా మత్స్యకారులకు రూ.259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 217 ను రద్దు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు భృతి ఇవ్వాలని నిర్ణయించిన ఘనత కూడా సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. మత్స్యకారులకు 50 ఏళ్లకే ఫించన్లు అందజేసిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. 2014లో తొలిసారిగా వేట నిషేధ సమయంలో భృతి అందజేశారన్నారు.

## ఆగస్టు 31న సండేస్ ఆన్ సైకిల్ పేరుతో ర్యాలీలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడఆగస్టు,19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆగస్టు 29 నుండి 31 వరకు దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం-2025ను నిర్వహిం చేందుకు క్రీడాశాఖ విస్తృత ప్రణాళికలు రూపొం దించింది. ఈ సందర్భంగా కేంద్ర క్రీడాశాఖ మంత్రి మనసుఖ్ మాండవీయ అధ్యక్ష తన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయ ఛాంబర్ నుండి పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం
గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ
(ఉపకార వేతనాల విభాగం)
2025-26 సంవత్సరానికి ST విద్యార్థుల (NFST) యొక్క ఉన్నత విద్య కొరకు జాతీయ ఫెలోషిప్
భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, 2025-26 సంవత్సరానికి "ST అభ్యర్థుల యొక్క హైయర్ ఎడ్యుకేషన్ కొరకు నేషనల్ ఫెలోషిప్ & స్కాలర్‌షిప్" పథకం క్రింద నేషనల్ ఫెలోషిప్ కొరకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. Ph.D ప్రోగ్రామ్‌ల అనుసరణ కొరకు ఎంపికైన విద్యార్థులకు ఫెలోషిప్ ఇవ్వబడుతుంది.
ఫెలోషిప్ కొరకు స్లాట్స్ యొక్క సంఖ్య : 750
ఆసక్తిగల అభ్యర్థులు నేషనల్ ట్రైబల్ ఫెలోషిప్ పోర్టల్ https://fellowship.tribal.gov.in/ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేయవలెను. దరఖాస్తుల దాఖలు నిమిత్తం 1వ ఆగస్ట్ 2025 నుండి 30వ సెప్టెంబరు 2025 (సా.5.30గం) వరకు పోర్టల్ తెరిచి ఉంచబడుతుంది. మరిన్ని ఎక్కువ వివరాల కొరకు అభ్యర్థులు మంత్రిత్వశాఖ యొక్క పోర్టల్:- https://tribal.nic.in/ScholarshiP.aspx వీక్షించవలెను.
CBC 43101/11/0019/2526

20-8Pg6exHMNWJQE.qxdo/p:20-8Pg6exHMNWJQE.qxd 1/1/02 9:55 AM Page 1



## ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ దేశానికి ఆదర్శంగా ఉండాలి

### పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** వికసిత్ భారత్ 2047లో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ దేశానికి ఆదర్శంగా నిలవాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో ఏపీకి కేంద్రం 935 పీఎంశ్రీ పాఠశాలలను కేటాయించిందని, ఇది శుభపరిణామమని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 సంకల్పంలో భాగంగా విజయవాడలో సోమవారం 'స్కూలింగ్-బిల్డింగ్ బ్లాక్స్' అనే అంశంపై రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా కోన శశిధర్ మాట్లాడుతూ 'అభివృద్ధి చెందిన ,సుసం పన్నమైన దేశంగా మార్చడమే వికసిత్ భారత్ సంకల్పం.ఈ లక్ష్య సాధనకు పాఠశాల,విద్య కీలకం. ఉపాధ్యాయులు, అధికారులు ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో భాధ్యతాయుతమైన సమిష్టి కృషి చేయాలి. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో 125 పురపాలికల్లో అటిజం కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాం. త్వరలో మంగళగిరిలో ప్రారంభించనున్నాం. పునాది దశ నుంచే లిటరసీ,న్యూమరసీలో నైపుణ్యం సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్లు విజయ రామరాజు, కృతిక శుక్లా,స్ఎస్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎండిఎస్ తాజా నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** నీట్-పీజీ(ఎండీఎస్) కటాఫ్ శాతాన్ని 19,863కి తగ్గించిన నేపథ్యంలో విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కన్వీనర్,యాజమాన్య కోటా సీట్ల భర్తీకి తాజాగా సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కటాఫ్ తగ్గించిన తర్వాత అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 18 రాత్రి 7 గంటల నుంచి 21 వరకు రాత్రి 7 గంటల ల్లోగా కొత్తగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి. మాప్-అప్ రౌండ్ కౌన్సిలింగ్ అనంతరం కన్వీనర్ కోటాలో 15 సీట్లు, యాజమాన్య కోటాలో 96 సీట్లను విశ్వ విద్యాలయం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.కొత్తగా ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు మార్గ నిర్దేశకాల్లో సందేహాలుంటే 89787 80501 నంబరుకు,సాంకేతిక సమస్యలు తలెత్తితే 90007 80707 నంబరుకు ఫోన్ చేయచ్చని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు.

## వెంకటపాలెం వేంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి: వెంకటపాలెం(అమరావతి)** శ్రీ వేంకటేశ్వరసస్వామి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో అంతర్భాగంగా ఉదయం యాగశాలలో పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం నిర్వహించారు. అనంతరం స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు విశేషంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట, అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు. ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21వ తేదీ బుధవారం ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు.

## వైఎస్సార్సీ ఎంపి మిథున్ రెడ్డి పై చంద్రబాబు తప్పుడు కేసులు బనాయించారు

### ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 19 (ప్రభాతవార్త):** వైయస్ఆర్‌సీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై సిఎం చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించి సెంట్రల్ జైల్లో పెట్టించారని ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్,ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో మిధున్ రెడ్డి తో ములాఖత్ అయ్యేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఎంపీ మిథున్ రెడ్డి పై చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టినందుకు జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలిసేందుకు వచ్చానన్నారు.అధికార బలంతో ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా కోర్టులో వాటిని రుజువు చేయలేరని త్వరలోనే మిథున్ రెడ్డి నిర్దోషిగా బయటకు వస్తారని బొత్స అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన అధికార కూటమి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదన్నారు.

## సెప్టెంబర్ 5నుండి పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుచానూరు,ఆగస్టు19ప్రభాతవార్త:** తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో సెప్టెంబర్ 5వతేదీ శుక్రవారం నుండి 7వతేదీ ఆదివారం వరకు మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబర్ 2వతేదీ మంగళవారం సాయంత్రం విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతిఉత్సవం ,అంకురార్పణ చేపట్టనున్నారు. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలిసీతెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు మూడురోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. సెప్టెంబర్ 5వతేదీ పవిత్రప్రతిష్ట, 6న పవిత్ర సమర్పణ, 7వతేదీ పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. 750 రూపాయలు చెల్లించి పవిత్రోత్సవాలు టిక్కెట్ పొందే గృహస్థభక్తులకు 2లడ్డూలు, 2వడలు బహుమానంగా అందజేస్తారు. ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబర్ 4న అంకురార్పణ సందర్భంగా అమ్మవారికి జరిగే తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 5వతేదీ అభిషేకానంతరం దర్శనం, లక్ష్మీపూజ సేవలు రద్దుచేశారు. అలాగే సెప్టెంబర్ 5,6,7తేదీల్లో మూడురోజులు కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన,ఊంజల్‌సేవలు టిటిడి రద్దుచేసింది.

## అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేసిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేసిన కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ, ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా అధికారుల సమష్టి కృషితోనే ఎన్నో మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించగలిగామని.. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో ఉత్తమ ఫలితాల సాధనకు సమర్థవంతమైన అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాజధాని హెడ్ క్వార్టర్ డిస్ట్రిక్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కలెక్టర్ లక్ష్మీశ. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన 376 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ముమ్ముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావడంలో భాగస్వాములు కావాలంటూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడ నగరంలో గత ఏడాది కాలంలో ఎన్నో భారీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని.. ఒకవైపు ఆయా శాఖల కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తూనే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషిచేశారని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, కళాకారులు ఇలా ప్రతిఒక్కరి భాగస్వామ్యం ఉందని.. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తుచేసుకోవాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. .అవార్డుల గ్రహీతలు:.. కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమం సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్‌ల పని విధానంపై నిర్దిష్టమైన ఆదేశాలు!

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19,ప్రభాతవార్త** రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు తమ విధి నిర్వహణలో భాగంగా బాధిత రైల్వే సిబ్బంది, కుటుంబాలను నిర్ణీత పని వేళలలో మాత్రమే సంప్రదించాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ సిపిఓ ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలలోని కొన్ని రైల్వే డివిజన్‌లలో వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల పనితీరుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పిసిపిఓఈ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. రైల్వే ఉద్యోగి మృతి, నార్మల్ రిటైర్మెంట్, అధర్ ధాన్ నార్మల్ రిటైర్మెంట్,విఆర్ఎస్,మెడికల్ డీ-క్యాటగిరైజేషన్, మిస్సింగ్, రాజీనామా, కంపల్సరీ రిటైర్మెంట్ తదితర కారణాల వల్ల ఏర్పడిన సమస్యలను సదరు బీట్,సెక్షన్,యూనిట్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు బాధ్యతలతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కారుణ్య నియామకాలు, సెకండరీ ఫ్యామిలీ పెన్షన్ తదితర కేసులను నిర్ణీత కాలవ్యవధిలోగా నివేదికలను సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించే పనిలో భాగంగా సమయం, సందర్భం లేకుండా ఎప్పుడుబడితే అప్పుడు బాధిత కుటుంబాలను విసిగించరాదని, రైల్వే ఉద్యోగి మృతిచెందితే ఆఫీసులకు తిప్పుకోకుండా సదరు ప్రాంత వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ బాధ్యత తీసుకుని రైల్వే శాఖ మానవతా దృక్పథంతో చెల్లిస్తున్న రూ.25వేల ఫెనరల్ అడ్వాన్స్‌ను బాధిత కుటుంబ సభ్యులకు అందచేయాల్సి ఉంటుంది. కొందరు వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు ఫెనరల్ అడ్వాన్స్ మొత్తం ఇవ్వలేదు.

## జలాశయాల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలి : అదనపు ఇఒవెంకయ్య చౌదరి

**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** తుఫాన్ ప్రబావంతో వరుసగా వర్షాలు కురుస్తున్నా తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలకు నీరుచేరకపోవడంతో ఉన్న నీటిని పొదుపుగా సద్వినియోగం చేసుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే నిరంతర సరఫరా సాధ్యమవుతుందని సూచించారు. రానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ,తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటినిల్వలపై మంగళవారం సాయంత్రం గోకులం విశ్రాంతి భవనంలో అదనపు ఇఒ చౌదరి సమీక్షించారు. తిరుమల,తిరుపతిలోని అన్ని డ్యామ్‌లలో నీటిలభ్యత, వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. తిరుమలలోని డ్యాముల ధృఢత్వంపై సమగ్ర నివేదిక అందించాలని వాటర్‌వర్క్స్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఐదు జలాశయాల్లో నీటినిల్వలు డిసెంబర్ వరకు భక్తుల అవసరాలకు సరిపోతాయని,

రాబోయే కార్తీక మాసంలో వర్షపాతం ఆధారంగా భవిష్యత్ అవసరాలకు సరిపడే విధంగా నీటిని వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన చెప్పారు.

## ప్రభుత్వ వైద్యశాలలో తమకు రక్షణ లేదంటూ నర్సింగ్ సిబ్బంది పోరుబాట




**నెల్లూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మేల్ నర్సు వెంకటయ్య మరో మేల్‌నర్స్ కళ్యాణ్ కుమార్‌పై పీజీలు, హౌస్ సర్జన్ల దాడి ఘటనపై జీజీహెచ్‌లోని నర్సింగ్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు మేల్ నర్సులపై దాడికి పాల్పడ్డ ట్రైనీ వైద్యులను శిక్షించాలంటూ జీజీహెచ్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బంది, హెడ్ నర్సులు మాధురి, శాంతి, వరలక్ష్మీ తదితరులు మాట్లాడుతూ పీజీలు, హౌస్ సర్జన్లు మేల్ నర్సు వెంకటయ్యను, మరో మేల్ నర్స్ కళ్యాణ్ కుమార్‌ను విచోణ రహితంగా కొట్టడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలతో ఆసుపత్రిలో ప్రశాంత వాతావరణం ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు జరుగుతున్నా దీనిపై పర్యవేక్షణ లేదని, ఈ ఘటనలతో తమకు అభద్రతా భావం ఏర్పడుతుందని వెల్లడించారు. జరిగిన దాడి ఘటనపై ఫోర్త్ టౌన్ పోలీసు స్టేషన్లో కంప్లైంట్ చేశామని, అయితే సోమవారం సాయంత్రం జరిఇన దాడి పై ఫిర్యాదు చేస్తే ఇంత వరకు చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఇదేమని సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మాధవి ని వివరణ కోరగా కేసు పెడితే జైలుకెళ్తారు. ఏమవుతుంది అని వివరణ ఇచ్చారని, ఆమె బాధితుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారో ఈ విషయం తేట తెల్లం చేస్తుందన్నారు.

## ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ ఆపాలి

### - ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ విజ్ఞప్తి

**తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏబీసీ వర్గీకరణ అమల్లోకి వచ్చే వరకు ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ ఆపాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీఎంఆర్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.స్థానిక డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో మంగళవారం అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి దండు వీరయ్య మాదిగ హాజరై మాట్లాడారు. ఏపీలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం మాదిగ ఉప కులాలు 31 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేపట్టడం జరిగిందన్నారు. 2000లో అమల్లోకి వచ్చిన వర్గీకరణ 2004 నవంబరున సుప్రీంకోర్టు తీర్పుతో రద్దయిందన్నారు.




## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలకు ప్రత్యేక చట్టం

### - హోంమంత్రి వంగలపూడి అనిత

**సచివాలయం,ఆగష్టు 19,ప్రభాత వార్త:** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా బావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంతంగా అమలుచేయడంతో ప్రతిపక్ష పార్టీ తట్టుకోలేక పోతుందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తుందని హోంమంత్రి అనిత విమర్శించారు.ఒక్క ఆగష్టు లోనే తల్లి కి వందనం,అన్నదాత సుఖీభవ,నేతన్నలకు నాయీబ్రాహ్మణులకు 200వరకు ఉచిత విద్యుత్ స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సుసౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం ప్రస్తుత ం జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు మంత్రి అనిత పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరుపుతున్నాయని ఈ సంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టంచేవారు.శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు .క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారిచెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దుచేసి తిరిగి జైలుకు పంపామన్నారు.ఈ ఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్‌కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోమ్‌శాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నా అని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు మొండి చెయ్యి చూపిన కూటమి ప్రభుత్వం

### - ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ

- విజయవాడలో ఇఫ్టూ బిసి డబ్ల్యూయు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర స్థాయి ధర్నా

విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి: భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాకా కూటమి ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందనిఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. ఇఫ్టూ బిసి డబ్ల్యూయు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ధర్నా మంగళవారం ధర్నా చౌక్ లో నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాలు 36 రకాల వృత్తులలో భవననిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. నిత్యం ప్రమాదాలు అంచున పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల భద్రత కోసం అనేక సంవత్సరాలు గా ఎన్నో ప్రభుత్వాలపై సుదీర్ఘంగా పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు న కార్మికులకు అందుబాటులో లేదు. 1996 కేంద్ర చట్టాన్ని అనుసరించి తయారుచేసిన ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో 2007 అమలు చేసిన భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసారు. సంక్షేమ బోర్డు నుండి దేశంలో భవన నిర్మాణ కార్మికులకు అనేక రాష్ట్రాలలో అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం 6 సంవత్సరాలుగా సంక్షేమ బోర్డు వల్ల కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేకుండా సంక్షేమ బోర్డును నిరుపయోగంగా తయారు చేసిన పాలకవర్గాలు ప్రమాదాల బారిన పడ్డ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి నష్ట పరిహారాలు ఇవ్వాలి అంటే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి రూపాయి తీయ్య నవసరం లేదు. భవన నిర్మాణ కార్మికులు పనిచేసే నిర్మాణాలు పది లక్షల దాటితే ఆ నిర్మాణాల వద్ద నుండి 1 సెక్స్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు కార్మిక శాఖ వసూలు చేసిన జమ చేస్తుంది. అలా జమ అయిన డబ్బులు కార్మికుల సంక్షేమాన్ని కి ఖర్చు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయి.

## బిజెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా నాలి మధుసూదన్

**గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త** భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షునిగా తిరుపతి జిల్లా గూడూరు పట్టణానికి చెందిన నాలి మధుసూదన్‌ను భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాశ్ జాతవ్ సూచన మేరకు ప్రధాన కార్యదర్శి ఏ డి వి రక్ష పాల్ సింగ్ నియమించారు. మధుసూదన్ విశ్వహిందూ పరిషత్ బాధ్యలగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేసేవారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ పనిచేస్తోంది. ఈ క్రమంలో నాలి మధుసూదన్‌ను బిజెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పట్ల పట్టణంలో పలు కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ తనను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించేందుకు తోడ్పాటు అందించిన ఎన్డీఏ కూటమి ఎన్ సి పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు సూచనల మేరకు ప్రకటించిన భారతీయ మజ్దూర్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు బీజేఎంఎస్ నాయకులకు, కార్యకర్తలకు కార్మిక సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అనంతపురం జిల్లాలో 9601పిహెచ్ ఫించన్లు తొలగింపు

### రెండు రోజుల క్రితమే నోటీసులు జారీ - అప్పీలు అవకాశం కల్పించిన ప్రభుత్వం



**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త** బోగస్ ఫించన్లు ఏరివేతకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా 40 శాతం కంటే వికలాంగ శాతం తక్కువుగా ఉండటంతో వికలాంగులకు సంబంధించి జిల్లాలో 9601 ఫించన్లు తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ఫించన్ దారులకు నోటీసులు జారీ చేసింది. అందులో అర్హులుంటే ఆయా మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అప్పీలు చేసుకోవడానికి ప్రభుత ్వం అవకాశం కల్పించింది. అనంతపురం జిల్లాలో వివిధ క్యాటగిరిలకు సంబంధించి 2,83,219 ఫించన్లు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీ రూ.125.960 కోట్లు ఫించన్లు రూపంలో పంపిణీ చేస్తుంది. అయితే గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా ఫించన్లు మంజూరు చేశారని కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ ఫించన్లు ఏరివేతకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొదట విడతలో వికలాంగుల ఫించన్ల పరిశీలన ప్రక్రియను ప్రారంభించింది. 40 శాతం వికలాంగ శాతం తక్కువుగా ఉన్న 9601 ఫించన్లు జిల్లాలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి వారందరికి ఈనెల 14న నోటీసులు జారీ చేసింది. అందులో హెల్త్ ఫించన్స్ 326,డిజెబుల్ ఫించన్స్ 9275 మొత్తం 9601 ఫించన్లు బోగస్ ఉన్నాయి. వికలాంగుల ఫించన్లు తొలగిస్తున్నట్లు ప్రభుత్వం నుండి నోటీసులు అందుకున్న ఫించన్‌దారులకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించింది. పాత సందరం సర్టిఫికెట్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, పెన్షన్ కోల్పోయిన నోటీస్, బియ్యం కార్డు జిరాక్స్‌తో సహా అప్పీలు దరఖాస్తులను ఆయా మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాలి. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు ఫలాన రోజు ఫలాన ఆసుపత్రికి వెళ్లి చెకప్ చేసుకోవాలని మరలా ఫించన్‌దారులకు నోటీసులు అందజేస్తారు. ఆ నోటీసు ప్రకారంగా డాక్టర్లు చెకప్ చేసిన తర్వాత ఫించన్‌కు అర్హత ఉందని గుర్తించి సర్టిఫికెట్ ఇస్తే ఆ సర్టిఫికెట్‌ను ఎంపీడీవో, కమిషన్లకు అందజేస్తే ఫించన్‌ను పునరుద్ధరణ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. అయితే ఆ విధంగా తొలగించిన వికలాంగుల ఫించన్లలో ఎంత మంది అర్హత సాధిస్తారో అన్నది వేచి చూడాల్సిందే. అనంతపురం జిల్లాలో వికలాంగులకు సంబంధించి 9601 ఫించన్లు తొలగిస్తూ రెండు రోజులు క్రితం నోటీసులు ఇవ్వడం జరిగింది. అలా నోటీసులు అందుకున్న ఫించన్‌దారులు సంబంధిత పత్రాలతో ఆయా మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అప్పీలు చేసుకోనే అవకాశం వుంది. అలా అప్పీలు చేసుకున్న వారికి ఒక నోటీసు ఇచ్చి ఆసుపత్రిలో డాక్టర్‌తో చెకప్ చేయిస్తాం. డాక్టర్ ఇచ్చే

## దుర్గమ్మ ఆలయంలో వైద్యశాల ఆకస్మిక తనిఖీ



దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 19, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకందిస్తున్న వైద్య సౌకర్యాలను మంగళవారం క్షేత్రస్థాయిలో అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రంగారావు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఆయనకు మెడికల్ ప్రాక్టీషనర్ కనకరావు, నర్సింగ్ సిబ్బంది తమ కార్యకలాపాలను వివరించారు. భక్తులకు సేవల ందిస్తున్న సేవలు వివరిం చారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,008ల విరాళాన్ని విజయవాడకు చెందిన కడియాల శాంతి సుభాష్ మంగళవారం ఇఒ వికె శీనా నాయక్‌కు అందించారు. అలాగే విజయవాడకు చెందిన రు.1,00,116ల విరాళాన్ని కొల్లి కృష్ణమోహన్‌రెడ్డి, తమ తండ్రి కొల్లి వీర వెంకట శివప్రసాద్ పేరిట అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## అనంతపురం ఎమ్మెల్యే ఆడియోపై భగ్గు మన్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు - పలుచోట్ల నిరసనలు

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమా రిలీజ్ సందర్భంగా ఇటీవల అనంతపురం ఎమ్మెల్యే ఒక వ్యక్తితో బూతులు తిట్టిన ఆడియో వైరల్ ఆయన నేపథ్యంలో అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు, చిత్తూరు , తదితర జిల్లాలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నిరసనలకు దిగుతున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఈ విషయంలో జూనియర్ ఎన్టీఆర్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అనంతపురం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నిరసన వ్యక్తం చేయడంతో పాటు పలుచోట్ల కూడా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు.. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమాను అనంతపురంలో ఆడించే ప్రశ్నలేదని అంటూ జూనియర్ ఎన్టీఆర్ ను ఒక వ్యక్తితో తిట్టిన ఆడియో వైరల్ అయింది..ఆ ఆడియో నాది కాదు ఎవరో కావాలని నాపై కుట్రపడి ఇలా చేశారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఒక వీడియో సందేశం ద్వారా స్పష్టం చేశారు.. అయినప్పటికీ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తమ నిరసనను కొనసాగిస్తూనే ఉన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ తో పాటు రాష్ట్రంలో మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై దర్యాప్ చేసి ఇవ్వాలని పార్టీ ముఖ్యులను ఆదేశించారు. సీఎం ఎలాంటి చర్యలు తీసుకుంటాడు అన్నది పార్టీ కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది. వ్యక్తిగత దూషణలు ఏంటి అని జూనియర్ ఎన్టీఆర్ ఆక్రోషం.

## తాడిపత్రి అరాచకాలపై సిట్‌తో విచారణ జరిపించాలి

### - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి డిమాండ్

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఉన్నారా లేదా..? తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ అరాచకాలు చేస్తున్నారని, పోలీసులను అడ్డం పెట్టుకొని వైసిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైసిపి నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. తాడిపత్రిలో జరుగుతున్న అరాచకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్ వేసి విచారం జరిపించాలని, సిట్‌తో విచారం జరిపిస్తే నేను తప్పులు చేశానో జేసీ ప్రభాకర్ రెడ్డి తప్పులు చేశారో తేలుతుందని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ..నేను వెదవలతో రాజకీయాలు చేయదలుచుకోలేదని.. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి లాంటి వారితో రాజకీయాలు చేయాల్సి వస్తోందన్నారు. నేను తాడిపత్రికి ఎక్కడ వస్తానో అని.. జెసి నిద్రలో కూడా కలవరించుకుంటున్నాడని ఆయన జోష్యం చెప్పారు. హైకోర్టు ఒక ఆర్డర్ ఇస్తే దానిని అమలు చేయకుండా.. నన్ను ఆపేందుకు 700 మంది పోలీసులను తాడిపత్రిలో పెడుతున్నారంటే పోలీసులు వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుందో అర్థమవుతోందన్నారు. రోజురోజుకీ పోలీసుల మీద ప్రజలకు నమ్మకం పోతుందని అని పెద్దారెడ్డి అభిప్రాయపడ్డారు. నేను ఇంటి నుంచి బయలుదేరగానే జెసి ప్రభాకర్ రెడ్డి తన ప్రైవేట్ సైన్యానికి, అనుచరులను ఇంటి వద్దకు రావాలంటూ మెసేజ్‌లు పెడుతున్నారన్నారు. పైగా తనను ప్రజలు అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# 6 వేల విద్యార్థి వీసాలు రద్దు!



## అమెరికా ప్రభుత్వం తాజా నిర్ణయం

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాలో నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొంటున్నారు. తాజాగా 6,000 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్లు బిబిసి రిపోర్టులో పేర్కొంది. అమెరికా విదేశాంగ శాఖ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. 4,000 మంది దేశ చట్టాలు ఉల్లంఘించడం, దాడులు, మత్తులో డ్రైవింగ్, దోపిడీలకు పాల్పడటం వంటివి చేసినట్లు తెలుస్తోంది. అమెరికా చట్టాల్లోని ఐఎన్ఎ 3బి కింద ఉగ్రవాదానికి పాల్పడిన దాదాపు 300 మంది కూడా ఈ జాబితాలో ఉన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ వీసాల రద్దు వ్యవహారం వెలుగులోని రావడం గమనార్హం.

ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక దేశంలో ఉన్నత విద్యా వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించే పనిలో పడ్డారు. ప్రధాన విశ్వవిద్యాయాలను లక్ష్యంగా చేసుకొని తీవ్రస్థాయిలో పాలసీల మార్పులు చేపట్టారు. ఇవి అంతర్జాతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తొలుత జనవరిలో యాంటీ సెమిటిజిమ్‌ను (యూదులపై వ్యతిరేకత) అరికట్టేలా బిల్లును పాస్‌చేశారు. అంతర్జాతీయ విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు చేపడితే ఈ ఆదేశాల ప్రకారం వారిని దేశ బహిష్కరణ చేయవచ్చు.

విదేశీ విద్యార్థులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ జూన్‌లో ట్రంప్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. అనంతరం సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినతరం చేశారు. ఫారెన్ స్టూడెంట్స్ కచ్చితంగా వారి సామాజిక మాధ్యమ ఖాతాలు బహిర్గతం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పోస్టులు, కామెంట్లు, లైక్‌లను అమెరికా అధికారులు పరిశీలించి.. వారు జాతీయ భద్రతకు ముప్పు కాదు అని భావిస్తే మాత్రమే వీసా ప్రక్రియలో ముందుకువెళతారు.

ఇక కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో కోత విధించారు. క్యాంపస్‌ల్లో పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న చాలామంది విదేశీ విద్యార్థులను అరెస్టు చేయించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులను నియమించుకోకుండా బ్లాక్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్ కార్యవర్గం, విశ్వవిద్యాలయం మధ్య న్యాయపోరాటం మొదలైంది.

గతేడాది గణాంకాల ప్రకారం.. దాదాపు 10 లక్షల మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు. వారి నుంచి దాదాపు 43.8 బిలియన్ డాలర్లు అమెరికాకు లభించాయని ఎన్ఎఎఫ్ఎస్ఎ అసోసియేషన్ వెల్లడించింది. దేశంలోని మొత్తం విద్యార్థుల్లో వీరు 6 శాతం వరకు ఉంటారు.



## యుఎస్-ద.కొరియా సైనిక విన్యాసాలు

### ఉత్తర కొరియా నియంత కిమ్ కన్నెర్ర

**ప్యాంగ్‌యాంగ్, ఆగస్టు 19:** అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అధునాతన యుద్ధనౌకను పరిశీలించిన కిమ్. ప్రత్యర్థుల సైనిక విన్యాసాలు శత్రుత్వాన్ని పెంచేవేనని అన్నారు. అమెరికా, ద.కొరియా చేపడుతున్న సైనిక కసరత్తులను దండయాత్రకు సన్నాహాలుగా వాదిస్తున్న కిమ్.. తన సైనిక, అణ్వాయుధ కార్యక్రమాలను సమర్థించుకుంటున్నారు. ఈ క్రమంలోనే అణుసామర్థ్యం కలిగిన చోహ్యోన్ అనే యుద్ధనౌకను తాజాగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి మునుపటి కంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతిస్పందించేందుకు తాము కూడా సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

'ఉ. కొరియా చుట్టూ భద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇప్పటికే ఉన్న సైనిక, అణు సామర్థ్యాలను వేగంగా మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉంది' అని కిమ్ పేర్కొన్నట్లు ఉత్తరకొరియా అధికార వార్తా సంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. ఉత్తర కొరియా నుంచి పొంచి వున్న ముప్పును ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతున్న అమెరికా, దక్షిణ కొరియా బలగాలు.. వార్షిక సైనిక విన్యాసాలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నాయి. 11 రోజులపాటు కొనసాగే ఈకసరత్తుల్లో సియోల్‌కు చెందిన 18 వేల మందితో సహా మొత్తం 21వేల మంది సైనికులు పాల్గొంటున్నారు. క్షేత్రస్థాయి శిక్షణ, కంప్యూటర్ సిమ్యులేటెడ్ కమాండ్ పోస్టుతో పాటు ఆయుధ పరీక్షలు కూడా నిర్వహించనున్నారు.

## కాంగోలో ఊచకోత

### 52 మందిని నరికేసిన రెబల్స్

**కిన్‌షాస, ఆగస్టు 19:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటు దారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఎడిఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఎడిఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతోసహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ కాథ్యలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటు దారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలుకోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు సంస్థ ఎడిఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013నుంచి ఇప్పటి వరకు దాదాపు ఆరు వేల మందికిపైగా బలిగొన్నట్లు నివేదికలుఉన్నాయి. ఎడిఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

## అభిప్రాయం చెప్తాం.. తీర్పు ఇవ్వం

### తమిళనాడు కేసుపై స్పష్టం చేసిన సిజెఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** తమిళనాడు కేసుపై తమ బెంచ్ అభిప్రాయం వెల్లడిస్తుందే కానీ తీర్పు ఇవ్వదని సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గవాయ్ పేర్కొన్నారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తేల్చాలని కోర్టులు నిర్దేశించవచ్చా అన్న అంశంపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది. తొలుత ఈ పిటిషన్‌ను విచారణకు చేపట్టడంపై ఉన్న అర్హతలను వింటామని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బిఆర్ గవాయ్ వెల్లడించారు. దీనిపై సీనియర్ న్యాయవాది కెకె వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ అంశంలో చాలా విషయాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను చూడాలని పేర్కొన్నారు. పంజాబ్, తమిళనాడు, తెలంగాణ కేసుల్లో వీలైనంత త్వరగా అన్న పదంవల్ల జాప్యం చోటుచేసుకొందన్నారు. తమిళనాడు కేసు వల్ల ఇప్పుడుగడువు విధించారని వెల్లడించారు. దీనిపై సిజెఐ స్పందిస్తూ స్వయంగా రాష్ట్రపతి దీనిపై రిఫరెన్స్ అడిగారు. దీనిలో మీకున్న సమస్య ఏమిటని ఆయన ప్రశ్నించారు. మరోవైపు అటార్నీ జనరల్ వెంకటరమణి స్పందిస్తూ తాము రాజ్యాంగ ధర్మాసనం పరిశీలన కోరతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు కూడా విన్న సిజెఐ గవాయ్ స్పందిస్తూ తాము కేవలం అభిప్రాయాలు మాత్రమే చెబుతామని తమిళనాడు కేసుపై తీర్పు మాత్రం ఇవ్వమని పేర్కొన్నారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహ కూడా తమబెంచ్ కేవలం అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తుందని, అది తమిళనాడు కేసు జడ్జిమెంట్‌పై ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొన్నారు.

తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్ఎన్‌రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ యేడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్ గరిష్టంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. ఈతీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టు ఉందని జస్టిస్ జెబిపార్ధీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గడువు విధించడంపై అభిప్రాయాలు తెలియచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇప్పటికే దీనిపై కేంద్రం స్పందించింది. ఒక రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం రాజ్యాంగపరమైన గందరగోళానికి దారి తీస్తుందని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. అలాచేయడం ప్రభుత్వం తనకు రాజ్యాంగం ఇవ్వని అధికారాన్ని అందిపుచ్చుకుని చెల్లాయించినట్లువుతుందని పేర్కొంది.

## నెలాఖరులో ప్రధాని చైనా పర్యటన: దోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెలలో చైనాలో పర్యటించనున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వెల్లడించారు. భారత్ పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భేటీ సందర్భంగా దోవల్ ఈ విషయాన్ని దృవీకరించారు. తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొననున్నారని చెప్పారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీతో 24వ ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు ఢిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా అజిత్ దోడల్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది నెలల్లో సరిహద్దుల్లో పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం కొనసాగుతుందన్నారు. తాజా ద్వైపాక్షిక చర్చలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న ఆయన ఇరు దేశాధినేతలు కజాన్‌లో భేటీకావడం ఉద్రిక్తతలను తగ్గించిందన్నారు. చైనాలోజరిగే ఎస్‌సిఒసదస్సుకు ప్రధాని మోడీ హాజరవుతున్నారని అధికారికంగా ప్రకటించారు. వాంగ్ యీ మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మన ప్రయోజనాలకు అనుగుణంగా లేవు. మోడీ, జిన్‌పింగ్‌లు కజాన్‌లో భేటీ కావడం, ఆ తర్వాత సరిహద్దులోనూ పరిస్థితులు స్థిరంగాఉండటం సంతోషకరమైన విషయం. ఎస్‌సిఒ సదస్సుకు ప్రధాని మోడీ రాకను స్వాగతిస్తున్నాం. భారత్, చైనాల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు దీర్ఘకాలిక ప్రయోజనాలకు దోహదం చేస్తాయని చరిత్ర, వాస్తవికత రుజువు చేస్తోంది అని చెప్పారు.

## 75 వేల కిలోల రాకెట్‌ను సిద్ధం చేసిన ఇస్రో

### ఇప్పటిదాకా ఇదే 'పవర్‌ఫుల్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారతదేశ అంతరిక్ష లక్ష్యాలకు పెద్ద ముందడుగు వేస్తూ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇప్పటివరకు అత్యంత శక్తివంతమైన రాకెట్‌పై పని చేస్తోంది. ఈ రాకెట్ 40 అంతస్తుల ఎత్తు ఉంటుంది. ఇది 75,000 కిలోల బరువు గల ఉపగ్రహాన్ని భూమికి దగ్గరి కక్ష్యలోకి తీసుకెళ్తుంది. ఈ ప్రాజెక్టును ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రకటించారు. 35 కిలోల నుండి 75,000 కిలోలకు ప్రయాణం ఇస్రో ప్రారంభ దశలను గుర్తు చేసుకుంటూ నారాయణన్ డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో రూపొందించిన మొదటి రాకెట్ 17 టన్నుల బరువు ఉంటుందని, అది కేవలం 35 కిలోలను మాత్రమే భూమికి దగ్గరి కక్ష్యలో ఉంచగలదని చెప్పారు. 'ఈ రోజు, మేము 75,000 కిలోలను కక్ష్యలో ఉంచగల రాకెట్‌ను రూపొందిస్తున్నాము. ఈ రాకెట్ 40 అంతస్తుల భవనం ఎత్తు ఉంటుంది' అని ఆయన అన్నారు. ఇది భారతదేశ సాంకేతిక అభివృద్ధిలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. 2025లో ఇస్రో కార్యక్రమాలు ఇస్రో చేపట్టనున్న కార్యక్రమాలు నావిక్ ఉపగ్రహాలు భారత స్వతంత్ర జీపీఎస్ వ్యవస్థను మెరుగుపరచడం.కొత్త ఎన్1 రాకెట్, ఇది భారీ ప్రయోగాలకు వెన్నెముకగా పనిచేస్తుందని భావిస్తున్నారు. 6,500 కిలోల అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహ ప్రయోగం, ఇది భారతదేశ తక్కువ ధర ప్రయోగ వాహనాలపై ప్రపంచ దేశాలకు పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తుంది.

**టెక్నాలజీ డెమోన్‌స్ట్రేషన్ శాటిలైట్ ప్రయోగం.**

భారత నావికాదళం కోసం ఒక సైనిక కమ్యూనికేషన్ ఉపగ్రహం జీశాట్7ఆర్ ప్రయోగం, ఇది పాతబడిపోయిన జీశాట్7 (రుక్మిణి) స్థానంలో వస్తుంది. భారతదేశ ఉపగ్రహాల సంఖ్యను పెంచడం ప్రస్తుతం, అంతరిక్షంలో భారతదేశానికి 55 ఉపగ్రహాలు పనిచేస్తున్నాయి. అవి నావిగేషన్, కమ్యూనికేషన్, రక్షణ, వాతావరణ శాస్త్రం, భూమి పరిశీలనలకు ఉపయోగపడుతున్నాయి.

ఈ సంఖ్య రాబోయే మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో మూడు రెట్లు పెరుగుతుందని నారాయణన్ చెప్పారు. ప్రపంచ పరిస్థితి, ప్రాధాన్యత ఈ ప్రకటన భారతదేశాన్ని అమెరికా, చైనా, రష్యా వంటి అభివృద్ధి చెందిన అంతరిక్ష దేశాల సరసన నిలుపుతుంది. ఈ దేశాలు కూడా భారీ ప్రయోగ వాహనాలను రూపొందిస్తున్నాయి.

## ఇది పరిహాసమా.. ఒక జిల్లా మొత్తాన్ని రాసిస్తున్నారా?

### ఒక కంపెనీకి 992 ఎకరాల భూమిని కేటాయించడంపై గువాహతి హైకోర్టు సీరియస్!

**గువాహతి, ఆగస్టు 19:** రాష్ట్రంలోని డిమా హసావో జిల్లాలో మహాబల్‌సిమెంట్స్ అనే ప్రైవేట్ సిమెంట్ కంపెనీకి ఏకంగా 3,000 బీఘాల (దాదాపు 992ఎకరాలు) భూమిని కేటాయించడంపై గువాహతి హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాన్ని అసాధారణమైనదిగా అభివర్ణించిన న్యాయస్థానం 'ఇది పరిహాసమా.. ఒక జిల్లా మొత్తాన్ని రాసిస్తున్నారా?' అంటూ సీరియస్‌గా ప్రశ్నించింది.

విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కుమార్ మేధి భూ కేటాయింపుల గురించి తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ కంపెనీకి 3000 బీఘాలా? అది బీడు భూమి అయినా ఇంత పెద్ద మొత్తంలో కేటాయించడం ఏమిటి? ఇక్కడ కంపెనీకి ఎంత భూమి అవసరం అన్నదికాదు, ప్రజా ప్రయోజనమే ముఖ్యం' అని వ్యాఖ్యానించారు. ఈ భారీ భూ కేటాయింపుకు సంబంధించిన అన్ని రికార్డులు, ప్రభుత్వ విధాన పత్రాలను తమముందు ఉంచాలని నార్త్ కచార్ హిల్స్ అటానమస్ కౌన్సిల్‌ని న్యాయస్థానం ఆదేశించింది. డిమా హసావో జిల్లా రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలోకి వస్తుందని, ఇక్కడి గిరిజన తెగల హక్కులు, ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోర్టు గుర్తుచేసింది. కంపెనీ తరపు న్యాయవాది వాదిస్తూ అది పూర్తిగా బీడు భూమి అని ఫ్యాక్టరీ నిర్మాణానికి అంతభూమి అవసరమని చెప్పారు. టెండర్‌ద్వారా పొందిన మైనింగ్ లీజుకు కొనసాగింపుగానే ఈ కేటాయింపు జరిగిందని తెలిపారు.

## మరో 15 యేళ్లలో చంద్రుడిపైకి భారత్ వ్యోమగామి




### 2027లో మానవసహిత గగన్‌యాన్

### శుభాంశు శుక్లా ఘనతపై లోక్‌సభ చర్చలో కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. శుభాంశు శుక్లాను అభినందిస్తూ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ సోమవారం లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషిస్తుందని సింగ్ చెప్పారు. 'సంస్కరణల ద్వారా అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించాక సంబంధిత వాణిజ్యం 800 కోట్ల డాలర్లకు చేరింది. వచ్చే దశాబ్ది నాటికి ఇది 4,500 కోట్ల డాలర్లకు చేరుతుంది. వ్యోమమిత్ర అనే రోబోను వచ్చే యేడాది అంతరిక్షంలోకి పంపించనున్నాం. 2027లో తొలిసారిగా మానవసహిత అంతరిక్ష యాత్ర చేపట్టనున్నాం. 2040లో చంద్రుడిపై భారత వ్యోమగామి పాదం మోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష కేంద్రం ఉంటుంది' అని జితేంద్ర సింగ్ వివరించారు. బీహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు లోక్‌సభలో నినాదాలు చేశాయి. జితేంద్ర సింగ్ ప్రసంగిస్తున్న సమయంలోనూ ఇవి కొనసాగాయి. వాకౌట్ చేసిన ప్రతిపక్షాల తీరును ఎన్డీయే నేతలు తప్పుబట్టారు. 'మీకు బిజెపిపై, ప్రభుత్వంపై కోపం ఉండవచ్చు. వ్యోమగామిపైనా మీరు కోపంగా ఉండటం ఆశ్చర్యకరం. ఆయనొక వ్యోమగామి మాత్రమే కాకుండా క్రమశిక్షణ గల వాయుసేన సైనికుడు. ఆయనకు ఏ పార్టీతో సంబంధం లేదు' అని జితేంద్ర చెప్పారు.

**ఇలాంటి వాటిపైనా రాజకీయాలా? : రక్షణమంత్రి రాజ్‌నాథ్**

దేశం అభివృద్ధి చెందడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని, వాటి తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విమర్శించారు. దేశానికి గర్వకారణమైన అంశాల్లోనైనా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయానికి అడ్డుపడిన సభ్యులపై స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలు ప్రశ్నలడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. విపక్ష నిరసనలతో సభ వాయిదా పడినందువల్ల అసంపూర్తిగా మిగిలిన చర్చ మంగళవారం కొనసాగింది. ప్రతిపక్షాల ఆందోళనతో రాజ్యసభ కూడా వాయిదా పడింది. గందరగోళం మధ్యనే భారతీయ ఓడరేవుల బిల్లును సభ ఆమోదించింది. విపక్షాలు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అరాచకంగా వ్యవహరిస్తున్నాయని సభాపక్ష నేత జెపి నడ్డా విమర్శించారు.

## సంక్షిప్తంగా..

### నెహ్రూ దేశాన్ని రెండుసార్లు విభజించారు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్తాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోడీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయిందని, ఎన్డీఎ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

### హద్దుమీరితే అరెస్టులే: అసోం సిఎం శర్మ

**గౌహతి, ఆగస్టు 19:** ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు తమ రాష్ట్రంలో పర్యటించడంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 'కొత్త వ్యక్తులు' రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారని, సున్నిత అంశాలపై రాజకీయం చేస్తే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. కేరళ, ముంబయి, ఢిల్లీ ఇలా ఎక్కడివారైనా నిబంధనలకు లోబడి నడుచుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యటించే కొందరిపై నిఘా ఉంచాం. ఎన్‌ఆర్‌సి అప్‌డేషన్ సమయంలోనూ కొందరు అలజడులు సృష్టించడానికి ప్రయత్నించారు. అప్పుడు వారిపై ప్రభుత్వం అంతగా దృష్టి పెట్టలేదు. కానీ ఇప్పుడు మాత్రం వారిపై కన్నేసి ఉంచాం. నిబంధనలు అతిక్రమించి హద్దులు దాటి ప్రవర్తిస్తే అరెస్టు చేస్తాం అని సిఎం హిమంత పేర్కొన్నారు. రాష్ట్రంలోని సున్నితమైన అంశాలపై రాజకీయం చేస్తే సహించే ప్రసక్తే లేదని అస్సాం ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేరళ, ముంబయి లేదా ఢిల్లీ ఎక్కడి నుంచి వచ్చినా కొన్ని వర్గాల వారి కార్యకలాపాలను ప్రోత్సహించే ప్రయత్నాలను ఉపేక్షించమన్నారు.

### నేడు రాధాకృష్ణన్ నామినేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19 :** ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాధాకృష్ణన్ నామినేషన్ పేపర్లపై ఎన్డీఎ పక్ష నేతలు సంతకాలు చేయనున్నారు. ఆయనకుమద్దతుగా 20 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. ఎన్నిక సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం ఉదయం ఎన్డీయే పక్ష నేతలు సమావేశం కాగా, సాయంత్రం 4.30 గంటలకు మరోసారి సమావేశమయ్యారు.

**ప్రతిపక్షాల మద్దతు కోరిన మోడీ**

కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలని ప్రధానమంత్రి మోదీ కోరారు. ఏకగ్రీవంగా ఆయననుఎన్నుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియం మంగళవారం ఉదయం ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని స్వయంగా ఎంపీలకు పరిచయం చేశారు. అనంతరం రాధాకృష్ణన్‌ను సన్మానించారు. కాగా, 20వ తేదీ ఉదయం 11 గంటలకు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారని కిరణ్ రిజిజు చెప్పారు.

### అమెరికాలో మెలోనీ వీడియో వైరల్..

**వాషింగ్టన్, ఆగస్టు 19:** భారత ప్రధాని నరేంద్రమోడీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీల పేర్లు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వీరిమధ్య ఎలాంటి భేటీ జరగలేదు. అయితే, అమెరికాలోని వైట్‌హౌస్‌లో సమావేశంకోసం వచ్చినఆమె.. అక్కడిఅధికారులను భారతీయ సంప్రదాయంలో నమస్తే అంటూ పలకరించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారగా.. మోడీ ఎఫెక్ట్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. రష్యాతో యుద్ధం ముగించే అంశంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీఅయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి యూరోపియన్ నేతలు కూడా హాజరయ్యారు. అందులో ఇటలీ ప్రధాని మెలోనీకూడా ఉన్నారు. వైట్‌హౌస్‌కుచేరుకున్న ఆమెకు ట్రంప్ పరిపాలనాధికారులు స్వాగతం పలికారు. ముందుగా షేక్‌హ్యాండ్స్‌తో వారినిపలకరించిన మెలోనీ.. అనంతరం నమస్కారం చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

Main tab page 8_Main tab page 8.qxd 8/19/2025 11:49 PM Page 1



## నిర్లక్ష్యంగా వైద్యంచేసి గిరిజన మహిళ అనారోగ్యానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- రోగులకు బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలి
- ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ

**ముంచంగిపుట్టు ఆగస్టు 19, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల కేంద్రం నివాసి అయిన గిరిజన మహిళ నాయకం దొసుద కు నిర్లక్షయంగా వైద్యం చేసి చేతికి ఇంజక్షన్ వేయడంతో చెయ్యి సెప్టిక్ అయి బాధిత గిరిజన మహిళ విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతోంది ఈ విషయం తెలుసుకున్న ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ మంగళవారం ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుకు సంబంధించి వివరాలను సంబంధిత ఆసుపత్రి సూపరిండెంట్ గీతాంజలి ని అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది ఇంజక్షన్ సక్రమంగా చేయకపోవటంతో తన భార్యకు సెప్టిక్ అయిందని ముంచింగిపుట్టు చెందిన నాయకం. శంకర్రావు ఆరోపించారు ఈ విషయాన్ని ఆమె సూపరిండెంట్ దృష్టికి తీసుకువెళ్లారు. సూపర్డెంట్ దగ్గర సెప్టిక్ కి గల కారణాలు ఆరా తీసారు, రోగుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్తానని సన్యాసమ్మ తెలిపారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని నిర్లక్షయంగా వ్యవహరించి రోగుల ప్రాణాలతో చలగాటాలు వాడటం సరైన పద్ధతి కాదన్నారు. ఆసుపత్రుల్లో అర్హత లేని ఔట్సోర్సింగ్ సిబ్బందితో వైద్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది మంచి పద్ధతి కాదని, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందితో రోగులకు వైద్యం చేయించాలే తప్ప అర్హత లేని వారితో వైద్యం చేయించడం సరికాదన్నారు. రోగులకు వైద్య సేవలు అందించే సమయంలో సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని అదేవిధంగా శిక్షణ పొందిన సిబ్బంది తోనే రోగులకు పర్యవేక్షణ ఉండాలని ఆమె సూచించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. రోగులకు మెనూ సక్రమంగా పెట్టాలని అదేవిధంగా వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యం కోసం వచ్చిన రోగులకు బెడ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎ.సిఎస్ చైర్మన్ సామల. బాబ్జి, యూనిట్ ఇంచార్జ్ కె. సింహాచలం, బూత్ కన్వీనర్ చెట్టి. నవీన్ కుమార్, వనుగు. మహేష్, సిహెచ్ సి బ్బంది పాల్గున్నారు.

## చోడవరంలో ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

**చోడవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త**



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు మంగళవారం చోడవరంలో స్థానిక ఫోటోగ్రాఫర్లు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ ప్రాముఖ్యతపై పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బొంగరాల సురేష్, స్వామి, దుర్గారావు, శివ, ఫోటో కోటి, గోవిందు, బద్రి, కొరుప్రోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పిఎస్ పేట విద్యార్థులు

**చోడవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త**




బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఉమ్మడి విశాఖ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న అచ్యుతాపురం మండలం నునపర్తి లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు చోడవరం మండలం పి ఎస్ పేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బోంధకి ఫణీంద్ర, ఉదయ్, గోపిలు అండర్ 16 విభాగంలో ఎంపికైనట్టు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు కె వెంకట్రావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పి మల్లికార్జునరావు, కోచ్ వెంకట్రావు విద్యార్థులను అభినందించారు.

## వైభవోపేతంగా దుర్గమ్మ మొదటి వార్షికోత్సవం!!

- భారీ స్థాయిలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు..
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమరాధనా కార్యక్రమం..

**ముంచంగిపుట్టు ఆగస్టు 19, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి.గత ఏడాది ఇదే రోజునాడు ఇక్కడ నూతన ఆలయం, అమ్మ వారి ఉత్సవమూర్తి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందరభంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు, అర్చనలు, అభిషేకాలు జరిగాయి.వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని అలంకరించారు.ప్రత్యేక పుష్పాలంకరణ సేవలో జగన్మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మద్యాహ్నం భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు.భక్తులు పెద్ద ఎత్తున హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు.గుడి ఆవరణ భక్తి పారవశ్యంతో పులకించిపోయింది.జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ సుభద్రమ్మ దంపతులు స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర తదితర ముఖ్యులు హాజరై అమ్మ వారిని దర్శించుకున్నారు.



## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శిగా సాగిన కృష్ణ పడాల్, లకే వెంకటరమణ

**చింతపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా కమిటీ ఉపా ధ్యక్షులుగా సీనియర్ నాయకులు సాగిన కృష్ణ పడాల్, కార్యదర్శిగా లకే వెంకటరమణ నియమి తులయ్యారు. మంగళవారం జిల్లా అధ్యక్షుడు శతక బుల్లిబాబు నియామక పత్రాలను నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు షర్మిల అప్పగించిన బాధ్యతలను సిద్ధ శుద్ధితో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మరల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా అహర్నిశలు శ్రమిస్తామన్నారు. ఆది నుండి పార్టీని నమ్ముకుని ఉన్న తమకు పదవుల నుంచి గౌరవించి బాధ్యతలను మరింతగా పెంచిందని వారన్నారు. ఈ సందర్భంగా పార్టీకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పాడేరు మండల సిఐటీయు నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**పాడేరు,ఆగస్టు19,ప్రభాతవార్త**





పాడేరు మండ లసిఐటీయు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం జరిగింది.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యు. ఉమా మహేశ్వరరావు సమక్షంలో సోమవారం ఎన్నిక జరిగింది.మండల కన్వీనర్ గా మదేలా.ప్రసాదరావు,కో కన్వీనర్లుగా అర్.ముత్యాలమ్మ(ఆసుపత్రి),జే. సంజీవరావు(ఆటో)మరియు కమిటీ సభ్యులుగా అన్ని కార్మిక సంఘాలు నుండి (20 మంది)అంగన్వాడీ నుండి అంబికా, సి హెచ్ డబ్ల్యూ ల నుండి నాగమణి, సర్వశిక్ష సమగ్ర సంఘం నుండి జయరాజు,మెడికల్ కాలేజి నుండి ప్రసాద్,సెక్యూరిటీ నుండి ఎస్.బాలన్న,ఆర్టీసీ నుండి భారత్,ముఠా నుండి సూరిబాబు,మెడికల్ హెల్త్ నుండి లక్ష్మన్, పంచాయితీ నుండి అప్పారావు,జి సి సి ముఠా నుండి కుమార్,కాఫీ నుండి దేవి,వెలుగు విఓఎ సువర్ణ, ఎం డీ ఎం నుండి సరస్వతి,హాస్టల్ వర్కర్స్, ఐటీడీఏ కాఫీ,విద్యుత్ , ఉపాధి,ఆశా, బిల్డింగ్ తదితర రంగాల నుండి ఎన్నికోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఎన్నికలో భాగంగా సిఐటీయు సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు పాల్గొన్నారు.

## గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం

**హుకుంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**



ఇటీవల ఎడతెరిపిలేని భారీ వర్షాలకు అడ్డుమండ ,మెదాపుట్టు మధ్య గలగెడ్డ దాటుతుండగా నీటి ఉధృతికి ఆదివారం గల్లంతైన అడ్డుమండ గ్రామానికి చెందిన కంబిడి కుమారస్వామి మృతదేహం ఎట్టకేలకు మంగళ వారం లభ్యమైంది. ఆదివారం సాయంత్రం నుండి బంధువులు మృతదేహం ఆచూకీ కోసం వెతక సాగారు. పాడేరు మండలం అడార్ మెట్ట గ్రామం సమీపానగల గెడ్డలో పశువుల కాపరులుకనుగొన్నారు. ఈ విషయం సమీప బంధువులకు సమాచారం అందించడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎన్డి ఆర్ ఎఫ్ బృందాలు సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## వైసీపీ నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు

**పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**



పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ దేవరపల్లి, పనసపల్లి మరియు నేరోడివలస గ్రామాలలో పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మరియు గ్రామ కమిటీలను మండల పార్టీ అధ్యక్షులు సీదరీ రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించటం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు డబ్బులు వేశామని చెప్పి ఇప్పటికీ చాలా మంది రైతులకు డబ్బులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర,మండల పార్టీ ఉపాధ్యక్షులు సర్పంచ్ వనుగు బసవన్నదొర, స్తానిక సర్పంచ్ ఎంపీటీసీ గొల్లోరి నీలకంఠం, దూసురు సన్యాసిరావు, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, చింతలవీది సూపర్ సర్పంచ్ వంతాల నరేష్ ,మాజీ సర్పంచ్ రేగం కొండబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒక వ్యక్తి.. ఒక ఓట్టును కాపాడతాం

- అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, డీసీసీ అధ్యక్షుడు శతక బుల్లిబాబు

**పాడేరు,ఆగస్టు19, ప్రభాతవార్త**

బిహార్లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) అనేది ఓట్లను దొంగిలించేందుకు వాడుతున్న ఆయుధమని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డి




సీసీ అధ్యక్షులు శతక బుల్లిబాబుఆరోపించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఓటర్ చోర్ గాంధీ చాడ్ కార్యక్రమానికి మద్దతుగా మంగళవారం పాడేరు మోదకొండ మాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి కొవ్వొత్తులతో నిరాశ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల చోరీని అడ్డుకొని ఒక వ్యక్తి.. ఒక ఓట్టును పరిరక్షించేందుకు మా నాయకుడు రాహుల్ గాంధీ తమ పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు.దానికి మద్దతుగా ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగిందని వారు వివరించారు. ఈ మేరకు గత లోక్సభ ఎన్నికల్లో ఓటు వేసి.. ప్రస్తుత ఎస్ఐఆర్లో భాగంగా ఓటుహక్కును కోల్పోయిన పలువురితో మాట్లాడిన వీడియోను మా నాయకుడు రాహుల్ గ్నాది వాట్సాప్ చానల్లో పోస్ట్ చేశారన్నారు.దేశంలో ఓటు చోరీ జరుగుతోందన్నారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకొన్నవారికి, అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి వారి గుర్తింపు, ఉనికి కూడా లేకుండా భారత ప్రజాస్వామ్యం నుంచే తొలగింపునకు గురయ్యాయని తెలిపారు. వారి పేర్లను రాహుల్ వెల్లడించారు. వారిలో మాజీ సైనికుడు, రైతు అయిన రాజ్మోహన్ సింగ్(70) కూడా ఉన్నారని తెలిపారు. ఓట్ల తొలగింపులో ఈసీ మాజీ సైనికులను వారు వదిలిపెట్టలేదని మండిపడ్డారు.గత నాలుగైదు ఎన్నికల్లో ఓటు వేసినవారి ఓటుహక్కును కూడా దొంగిలించారు. కారణం అడిగితే.. పైనుంచి ఆదేశాలు ఉన్నాయని చెబుతున్నారు.ఏదో ఒకరోజు ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, ఓటు చోరీకి పాల్పడ్డందుకు సీఈసీపై, ఇద్దరు ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి వీరన్న పాడాల్ , వంతల కృష్ణారావు, లకే వెంకటరమణ, సాగెనీ కృష్ణ పడాలు, బి రాంబాబు, కె ఆదినారాయణ,ఇంచింకి చిన్న చారి, వంతల సింహాచలాం బోడిగి కృష్ణ కుమారి, బి నర్సయ్య సుబ్రమణ్యం పి రంజిత్ కుమార్, గోపినాద్, కె మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు .

## భూములు రీసర్వే మ్యుటేషన్లు జాప్యం చేస్తే చర్యలు తప్పవు

- జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ

**పాడేరు,ఆగస్టు19, ప్రభాతవార్త**

భూములు రీ సర్వే, ముటేష్ల ప్రక్రియలో జాప్యం చేస్తే రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండలాల తాహశీల్దారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మ్యుటేషన్లు, ఆధార్ సంబంధిత సమస్యలు, అన్నదాత సుఖీభవ డేటా సమస్యలు, రీసర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలను వారం రోజుల్లో పూర్తి చేయమని గత వారం చెప్పిన నేటికి పూర్తి చేయలేదని పనితీరు ఇలాగే ఉంటే తాహశీల్దారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వి ఆర్ ఓ, విలేజ్ సర్వేయర్లు తాహశీల్దారుల మాట వినక పోతే మెసేజ్ చేయండి వెంటనే సస్పెండ్ చేస్తామని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బందితో రెగ్యులర్గా సమీక్షలు నిర్వహించాలని తాహశీల్దారుకు సూచించారు. రీ సర్వే డేటా ఈనెలాఖరు నాటికి తాహశీల్దారు లాగిన్ నుండి సబ్ కలెక్టర్ లాగిన్కి పంపించాలని చెప్పారు. ఈనెల 31వ తేదీలోగా 108 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. హౌస్ సైట్ పట్టాలు రీ వెరిఫికేషన్ చేయాలన్నారు. ఎటపాక, కూనవరం, చింతూరు వి ఆర్ పురం మండలాల్లో హౌస్ సైట్ పట్టాలు వెరిఫికేషన్ సక్రమంగా చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. అన్నదాత సుఖీ భవ సమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధన్యత ఇవ్వాలన్నారు. జలపాతాలకు పర్యాటకులను అనుమతించ వద్దన్నారు. కంట్రోల్ రూంలు సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చింతూరు డివిజన్ లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారని అన్నారు. అవరమైన చోట సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాల్తేర్ ఫోటోగ్రఫిక్ సొసైటీ రజతోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, ఆగస్టు19, ప్రభాతవార్త**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా, వాల్తేరు ఫోటోగ్రఫీ సొసైటీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 19, 20 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే రజతోత్సవ సంబరాలు ఆంధ్ర యూనివర్సిటీ హిందీ విభాగంలో పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సెమినార్ హాల్లో ఘనంగా జరిగింది. ఫోటో ఎగ్జిబిషన్ కృష్ణ ఐవిఎఫ్ సెంటర్ అధినేత డాక్టర్ జి. ఏ.రామరాజు ఫోటో ప్రదర్శన ప్రారంభించారు ఈ సందర్భంగా పత్రికా రంగంలో నిష్ణాతులైన సీనియర్ జర్నలిస్టులు మంగరాజు గోపాల్, వివి రమణమూర్తి ఎడిటర్ లీడర్ దినపత్రిక, యుగంధర్ రెడ్డి, ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ, శివశంకర్, ఫోటో జర్నలిస్ట్ ఎంవీ రఘునాథ్ రావు, సీనియర్ ఫోటోగ్రాఫర్ గంగాధర్ గార్లను ఈ సందర్భంగా ఆత్మీయ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామరాజు గారు మాట్లాడుతూ ఒక ఫోటోగ్రఫీ క్లబ్ 25 సంవత్సరాలు పాటు సేవా కార్యక్రమాలు చేస్తూ ఫోటోగ్రఫీలో



మెలికలు నేర్చుకుంటూ 25 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేయటం చాలా గొప్ప విశేషం అంటూ కొనియాడారు ఈ సందర్భంగా 25 సంవత్సరాలుగా క్లబ్ లో ఉన్న కొంతమంది సభ్యులకు ఘన సత్కారం చేశారు ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల కార్యక్రమం ఫోటోగ్రఫీ క్లబ్బు నిర్వర్తించడం చాలా ఆనందంగా ఉంది అకాడమీకి అనుబంధంగా నడుస్తున్న ఈ సంస్థ కార్యక్రమాల న్నింటిలో ముందంజ ఉందని చెప్పడానికి గర్వంగా ఉందని అన్నారు అంతే కాకుండా ఈ వార్షికోత్సవ సందర్భంగా ప్రముఖ నాట్య కళాకారుని శ్రీమతి లిపికా రెడ్డి బృందం చే శ్రీనివాస్ కళ్యాణం మహిషాసుర మర్దిని నచ్చే రూపం ప్రదర్శించారు, రాగమాలిక సంస్కృతిక సేవా సంస్థ సంగీత విభాగం జరిగింది సొసైటీ సెక్రటరీ, సీనియర్ ఫోటో జర్నలిస్ట్, ఎం. వి. శ్రీనివాసరెడ్డి ఫోటో ప్రదర్శనలో సుమారు వెయ్యి ఫోటోలతో ప్రదర్శన ఏర్పాటు చేశామని ఫోటోగ్రఫీ సొసైటీ 2000 సంవత్సరంలో ఆవిర్భవించిన దగ్గర నుండి ఫోటో ప్రదర్శనలు, ఉచిత ఫోటోగ్రఫీ మీద క్లాసులు, వర్క్ షాపులు, ఫోటోషూట్లు నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పి ఎన్ సేతు గౌరవ అధ్యక్షులు వి వెంకటేశ్వరరావు, జగపతి రాజు, వివి రామరాజు, రాము,ఎస్ శ్రీనివాసరావు, సతీష్ కుమార్, వేణుగోపాలరావు, కె. ఎం. కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఉక్కు కార్మికులకు అండగా ఉంటాం..


8లో

మా నాయకుడు జగన్ అప్పుడే చెప్పాడు కూటమి మాటలు నమ్మొద్దని - గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి



# గొలుసు కట్టు చెరువులు కాపాడుకోవాలి..


8లో

పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి -షేడ్ నెట్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

# ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

జాబ్ మేళా క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్ర నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -దక్షిణ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు -పదవ తరగతి పాస్ ఆర్ ఫెయిల్ నుండి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఏదైనా పీజీ చదివినవారికి అవకాశం


8లో

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నిలిచిన

# ఉక్కు ప్లాంట్



ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగదు : రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణపై దుష్ప్రచారానికి తెరదించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళ గిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటైజ్ అవుతుందంటూ వైసీపీకి అనుబంధంగా ఉన్న కొంతమంది నాయకులు, కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారం. ఉక్కు ఆంధ్రలోకమనే నినాదాన్ని నమ్మి పోరాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదు, విశాఖ ఉక్కు ప్లాంట్ ఎప్పటికీ ప్రైవేటీకరణ కాదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు సమకూర్చి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి ప్లాంట్‌కి ఆర్థిక ఊపిరి ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా భరోసా కల్పించారని స్పష్టం చేశారు. 1998లో అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధాని ఉన్న సమయంలోనూ, విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి నేతలు కలసి రూ.1,350 కోట్లు తెచ్చి కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ భరత్‌తో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సహకారంతో భారీ నిధులు సమకూర్చినందువల్లే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు. కొందరు కార్మిక సంఘ నేతలు ప్లాంట్ మొత్తం ప్రైవేటీకరణ అవుతుందని సృష్టిస్తున్న అపోహలకు వాస్తవ ఆధారం లేదని స్పష్టం చేశారు. కొంతమంది కాంట్రాక్ట్ వర్కలను మెరుగైన సేవలు అందించేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఇది కొత్త విషయం కాదని, గతంలో కూడా ఇదే విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 15 వేల మందికి 8వ పేజీలో

# విశాఖ వ్యాప్తంగా కార్డన్ సెర్చ్



103 బృందాలు..525 పోలీసులు..! -500 మంది రౌడీ,సస్పెక్ట్ షీటర్ల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు -మూడు కత్తులు, రూ.6 లక్షల 800లు నగదు, 11 తులాల బంగారు ఆభరణాలు, 4.5 కేజీల గంజాయి, మద్యం సీసాలు, చోరీకి గురైన సెల్ ఫోన్లు స్వాధీనం


8లో

# దేవుడి పేరుతో వ్యాపారం చేయెుద్దు


8లో

దర్శనానికి, పార్కింగ్ టికెట్లు ఏర్పాటు చేయకూడదు -బలవంతంగా డొనేషన్లు వసూలు చేయెుద్దు -లక్కీ డిప్స్, లాటరీలు నిర్వహించకూడదు -డీజేలకు అనుమతులు లేవు -అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి -వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు ఆంక్షలు, బందోబస్తు -నిర్వాహకులు గణేశ్ మండపాల భద్రతా చర్యలు.. పోలీసుల మార్గదర్శకాలను పాటించాలి - పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

## ఉక్కులో తొలగించిన కార్మికుల పేరుతో

# కోట్లు స్వాహా

4 వేల మంది కార్మికుల్ని తొలగించినా... యధావిధిగా కాంట్రాక్టర్లకు కార్మికుల జీతాల బిల్లు చెల్లింపులు


8లో

# రష్యాకు చెందిన వివిధ కంపెనీలు, సంస్థల్లో ఉపాధి కల్పన

## రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

రాష్యాకు చెందిన వివిధ కంపెనీలు, సంస్థల్లో ఉపాధి కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం స్దానిక ఫోర్ పాయింట్ హెూటల్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈసమావేశానికి రష్యాకు చెందిన స్కిల్ కార్పొరేషన్, అధికార ప్రతినిధులు , రష్యానుంచి సెక్రటరీ జనరల్ అనోవా మైకేయిల్, వివిధ హెూదాల అధికారులు, ఏపీ నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి జి గణేష్‌కుమార్, ఆంధ్రాయూనివర్సిటీ వీసీ రాజశేఖర్, ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడి మనోహర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి 8వ పేజీలో



# మాజీ మంత్రి కురసాలకు తండ్రి వియోగం

## పరామర్శించిన పలువురు నేతలు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

మాజీ మంత్రి, వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ మృతి చెందడంతో కన్నబాబు ఇంట విషాదం నెలకొంది. కురసాల సత్యనారాయణ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పలువురు నేతలు, సంబం ధీకులు, బంధువులు, స్నేహితులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, సమన్వయ కర్తలు తిప్పల దేవన్‌రెడ్డి, మెఉల్లి అప్పారావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు జీలకర్ర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు


8లో

# తెలంగాణ ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేసిన ముత్తంశెట్టి


8లో

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉద్యమి వికాస మహోత్సవాలు 8లో

# ఉక్కు కార్మికులకు అండగా ఉంటాం..

గాజువాక,ఆగష్టు 19,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని, వారికి అండగా ఉంటామని గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై కార్మిక సంఘాల నాయకులు మంగళవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డితో భేటీఅయ్యారు. ఉక్కు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మొదట నుండి వ్యతిరేకమని అన్నారు. ఈ విషయం మొదటి నుంచి మా నాయకుడు వై యస్ జగన్ చెబుతున్నాడని అయితే ఉక్కు కార్మికులు కూటమి మాటలు నమ్మి మోసపోయారని అన్నారు. ఉక్కు పరిస్థితిని మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి విశాఖ ఉక్కు కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉక్కు కార్మికుల జీతాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూశామని, సుమారు 12వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు రోజువారి విధులు నిర్వహించే వారిని అలానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న టెంట్ ను కూడా తొలగించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉక్కు కార్మికులకు హెచ్ఆర్ఏ, ఇన్సెంటీవ్స్ తొలగింపు, విద్యుత్ చార్జీలు పెంచడం తదితరుల కార్మిక సంక్షేమంపై అనేక కోతలు విధించిందని వీఆర్ఎస్ పేరుతో అనేక మంది కార్మికులను తొలగిస్తూ మరల సెకండ్ విఆర్ఎస్ ను ప్రకటించడం దారుణమని, అంతేకాకుండా శాశ్వత ఉపాధి పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికులను సుమారు 4000 మంది వరకు తొలగించడం జరిగిందని మరి కొంతమందిని ఇంకా తొలగిస్తామని నేరుగానే ప్రభుత్వాలు చెబుతున్నాయని, స్టీల్ ప్లాంట్ పరిశ్రమకు భూములు ఇచ్చిన నిర్వాసితులను కూడా విధుల నుండి తొలగించడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కులో తొలగించిన కార్మికుల పేరుతో..

గాజువాక,ఆగష్టు 19,ప్రభాతవార్త

విశాఖ ఉక్కు ప్రైవేటికరణ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఒక ప్రక్క కార్మిక వర్గం నిర్వాసితులు ఆందోళన చెందుతుంటే మరో ప్రక్క సందిట్లో సడెమియా అన్నట్లు కాంట్రాక్టర్స్ తో యాజమాన్యం కుమ్మక్కయి తొలగించిన కార్మికుల పేరుతో కోట్ల కొల్లగొట్టడం పై ఉక్కు లో కలకలం రేగింది. ఒక పక్క ఉక్కు ప్రైవేటికరణం పై కేంద్రం జోరు పెంచడంతో మరోపక్క యాజమాన్య భాగస్వాములు కోట్ల రూపాయలను దోచేస్తున్న విషయం బయటపడింది. విశాఖ ఉక్కులో తొలగించిన కాంట్రాక్టు కార్మికుల పేరుతో జీతాలను ఇప్పటికీ కాజేస్తున్న వైనం కల కలం రేపుతోంది. ఉక్కు కార్మాగారంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నాటికి పనిచేస్తున్న 14 వేలమంది కాంట్రాక్టు కార్మికులకు వారి జీత భత్యాల కోసం ఆపరేషన్స్ అండ్ మైంటెనెన్సు పద్దు కింద కాంట్రాక్టర్ లకు ప్రతి నెలా 45 కోట్ల రూపాయలు ఉక్కు యాజమాన్యం చెల్లిస్తోంది. అయితే ఇప్పటివరకు కాంట్రాక్టు కార్మికులు దాదాపు 4వేల మందిని ఉద్యోగాల నుంచి తొలగించి నప్పటికీ బిల్ ఆఫ్ క్వాంటిటీ లో మాత్రం ఎటువంటి మార్పూ లేకుండా బిల్లులు అమలుచేయడం ఉక్కులో చర్చనియాంశమైంది. విశాఖ ఉక్కు లో కాంట్రాక్టు కార్మికుల సంఖ్య 2025 ఆగష్టు 14 వ తేదీ నాటికి కేవలం 10 వేలు లోపు మాత్రమే. అయినప్పటికీ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించే 45 కోట్ల రూపాయల విషయం లో ఎటువంటి మార్పూ జరగలేదు. అంటే తొలగించిన కాంట్రాక్టర్ కార్మికుల జీతం ఎక్కడికి వెళ్తుంది? ప్రతి నెలా ఈ వేల కోట్ల రూపాయలు ఎవరు పంచుకుంటున్నారని కార్మిక వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే జీతాన్ని జూలై నెలలో 53 కోట్ల రూపాయలుగా ఉండగా కార్మికులను తగ్గించినప్పుడు వారి జీతభత్యాలు బిల్లు కూడా తగ్గాలి కదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. కానీ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో మాత్రం కార్మికులు తగ్గుతుంటే వారి జీతాల బిల్లు మాత్రం పెరుగుతోంది. మరి తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయో అనే వాదనలు కార్మిక వర్గాలలో బలంగా వినబడుతున్నాయి. ఈ విధంగా యాజమాన్యం కాంట్రాక్టర్స్ తొలగించిన కార్మికుల పేరుతో కోట్లరూపాయలు నొక్కేస్తూ జూన్ నెలలో 226 కోట్లు, జులై నెలలో 264 కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని లెక్కలు చూపిస్తుండడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవినీతి పై సి బి ఐ,నిఘా అధికారులు దర్యాప్తు చేపట్టి నిగ్గు తేల్చాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మరిడిమాంబ జాతరలో పాల్గొన్న కర్రి సాయికృష్ణ

యలమంచిలి, ఆగష్టు 19,ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ గ్రామదేవత పండుగలు మన సాంప్రదాయాలకు, మన సంస్కృతికి ప్రతిబింబాలు. ప్రజల ఐక్యతకు, గ్రామాభివృద్ధికి ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బివి, యువత, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రతి ఏడాది జరిగే అమ్మవారి జాతర గ్రామ ఐక్యతకు ప్రతీక. ఈసారి నాయకులు ప్రత్యక్షంగా పాల్గొనడం గ్రామ ప్రజలకు ఉత్సాహం కలిగించింది" అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం సాగడానికి కృషి చేసిన కమిటీ సభ్యులకు, గ్రామ యువతకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# గొలుసు కట్టు చెరువులు కాపాడుకోవాలి..

అనకాపల్లి (కలెక్టరేట్), ఆగష్టు 19,ప్రభాతవార్త

జిల్లాలో గొలుసుకట్టు చెరువులను కాపాడుకోవాలని , వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్య పనులపైన ప్రత్యేక శ్రద్ద చూపాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మున్సిపల్ కమిషనర్లు , ఎంపిడిఒలతో కలెక్టర్ విజయ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్య పై ప్రత్యేక డ్రైవ్, ఉపాధి హామీ, తాగునీటి సమస్యలు, జల్ జీవన్ మిషన్ లో కొనసాగుతున్న పనులు,మేజిక్ డ్రెయిన్లు, క్యాటిల్ షెడ్లు, షేడ్ నెట్లు, సోక్ పిట్స్, గొలుసు కట్టు చెరువుల పరిరక్షణ తదితర అంశాల పై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణ పిచికారీ (ఎవిఓ) కార్యక్రమాలు, తుప్పల తొలగింపుతో సహా బావులు, కాలువలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టాలన్నారు. గొలుసు కట్టు చెరువులను కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గొలుసు కట్టు చెరువుల దెబ్బతింటే నీరు వృధా అవుతుందని, వీటి నిర్వహణ పటిష్టంగా, సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులోనికి చెత్త సేకరణ సజావుగా జరగాలని అన్నారు. గ్రామాలలో అన్ని పన్నుల వసూలు పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి పంచాయతీలోను 20 సోక్ పిట్లను నిర్మించాలని ,తద్వారా నీటి నిల్వలు వృద్ధి చెందుతాయని అన్నారు. షెడ్ నెట్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి వారి వృద్ధికి తోడ్పడాలని పి డీ డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. క్రాప్ మిత్రాలకు జీతాలు త్వరిత గతిన చెల్లించాలని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ లో కొనసాగుతున్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డిఆర్డిఏ పిడి శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్ , జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అధికారి మంజులవాణి, డిప్యూటీ సి.ఈ.వో ,పూజా పిడి పూర్ణిమాదేవి, ఈవోపీఆర్డీ నాగలక్ష్మి, హార్టికల్చర్ అధికారి ఎంపి రోశారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఈ నెల 22న ఉదయం 9 గంటలకు జైలు రోడ్డు వద్దగల ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో దాదాపు 30 కంపెనీలు పైగా 1000 మంది పైగా ఉద్యోగాలు కల్పించడం కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ను రాష్ట్ర మంత్రి పివిసిసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులు కు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళా ద్వారా యువతీ యువకులకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ హరిప్రసాద్, రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే విజయకుమార్, డిప్యూటీ మేయర్ గోవింద రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గెడ్డం శ్రీనివాసులు, నార్త్ ఇన్చార్జ్ ఉషాకిరణ్, వెస్ట్ ఇన్చార్జ్ ప్రశాంతి ,చోడవరం ఇంచార్జి రాజు, డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మన్ రఘు, రాష్ట్ర చైర్మన్ పాలవలస యశస్విని, జనసేన పార్టీ సౌత్ నియోజకవర్గం ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి, జనసేన పార్టీ యువసేన డాక్టర్ మక్కెపల్లి శ్రీనివాస్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ చాముండేశ్వర్రావు, రమేష్ , డిగ్రీ కళాశాల మండలి పాల్గొన్నారు. నైపుణ్యం పోర్టల్ లో రిజిస్టర్ అయ్యి అడ్మిట్ కార్డుతో హాజరు కావాలి. స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా ఉంది. ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్ తో హాజరు కాగలరు.

# తెలంగాణ ముఖ్యమంత్రికి ..

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త


మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హైదరాబాద్లో మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కలిశారు. ఈ నెల 21 గురువారం హైదరాబాద్ లో జరగబోయే శివనందిష్ బాబు, కోడలు శ్రావణి వివాహ రిసెప్షన్ కి పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివనందిష్బాబు, శ్రావణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నందిష్ బాబుకి శ్రావణికు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# రష్యాకు చెందిన వివిధ కంపెనీలు, సంస్థల్లో ఉపాధి కల్పన

7వ తరువాయి ..

చాముండేశ్వరరావు, ఉపాధి కల్పనా అధికారులు అరుణ, శాంతి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎల్ ఓ ఐ ప్రాధమిక ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. అనంతరం జిల్లాలో మూడు రోజుల పాటు రష్యా డెలిగేట్స్ పర్యటించనున్నారు. ఈనేపధ్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. రష్యాలో ఉన్న పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు ప్రభుత్వం అందించే సహకారం , పారిశ్రామిక యూనిట్లు ఉద్యోగులకు మధ్య ఉండే సంబంధాలను రష్యా ప్రభుత్వ ప్రతినిధి అయిన అనోవా మైకేయిల్ పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఏపీలో అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు యువతకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ, విద్యాసంస్థలు ముఖ్యంగా మెటలర్జీ కోర్స్ గురించి ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ కి వివరించారు. యువతకు మెరుగైన రీతిలో శిక్షణ అందించేందుకు ఇటీవల ప్రవేశపెట్టిన క్వాంటమ్ కంప్యూటింగ్, మెటలర్జీ కోర్సుల గురించి ఏయూ వీసీ జీపీ రాజశేఖర్ వారికి వివరించారు.

# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో..



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భం గా ప్రార్ధనా గీతం, దీప ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈనేపధ్యంలో ప్రముఖ ఫోటోగ్రఫర్లు బికె అగర్వాల్, ప్రొఫెసినల్ ఫ్రోటోగ్రఫర్ అశోక్ కందిమాల, సీనియర్ అసిస్టెంట్ ఎడిటర్ నివేదిత గంగోలి, సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్ శ్రీహరివర్మ అతిధులుగా పాల్గొన్నారు. అనంతరం శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులకు ఫోటో గ్రఫీ ప్రత్యేక పాట పాడి వినిపించారు. ఫోటో గ్రఫీ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాలలో విద్యార్థులకు ఫోటో గ్రఫీ పోటీ నిర్వహించడం జరిగింది. జూనియర్ విభాగానికి గాను ఫ్లవర్స్ లైఫ్ యట్ బీచ్ అనే అంశాలను సీనియర్ విభాగానికి గాను చారిత్రాత్మక ప్రాంతాలు, సాధారణ ఫోటో గ్రఫీ అనే అంశాలపై ఇవ్వడం జరిగింది. మెఉత్తం 450మంది ఫోటోగ్రఫీ విద్యార్థులు తీసిన దాదాపు 1400ఫోటోలు పోటీకి రావడం జరిగింది. వీటిలో మెఉదటి మూడు స్థానాలు కన్సోలేషన్ బహుమతులు ప్రకటించడం జరిగింది. పోటీలో విజేతలైన విద్యార్థులు తమ అనుభవాల ను పంచుకున్నారు. బి కె అగర్వాల్ మాట్లాడుతూ వివిధ అంశాలను చర్చించారు. శ్రీ ప్రకాష్ పూర్వ విద్యార్థి హరివర్మ తాను తీసిన బహుమతి పొందిన చిత్రాన్ని ప్రదర్శించాడు. కందిమల్ల అశోక్ ఫోటోగ్రఫీ లో నైతిక విలువలు ఎలా పాటించాలి లెన్స్ ను ఎలా ఉపయెఆగించాలి వంటి విషయాలను తెలిపారు. నివేదిత గంగూలీ కాంబోడియా, సౌతాఫ్రికా పలు చోట్ల తను తీసినచిత్రాలు, బహుమతులు గుర్తింపు పొందిన ఫోటోలు గూర్చి వివరించారు. అనంతరం ఫోటోగ్రఫీ కిచేసిన ముఖ్యమైన సేవలకు గాను అశోక్‌ని, నివేదితా గంగూలీ ని పాఠశాల డైరెక్టర్ వాసు ప్రకాష్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. విజేతలకు బహుమతుల ప్రధాన చేశారు. ఇందులో తమ అద్భుతమైన సృజనాత్మకతను ప్రదర్శించిన పలువురిని అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అశోక్ మనకెంతో స్ఫూర్తి దాయకం అని విద్యార్థులు సృజనాత్మకతతో ఫోటోలు తీశారని ప్రశంసించారు.

# విశాఖ వ్యాప్తంగా కార్డన్ సెర్చ్

***ప్రశాంత విశాఖ నగరంలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు రెచ్చిపోతున్నారు.. హత్యలు, కిడ్నాప్‌లు, దాడులకు తెగబడుతున్నారు. గంజాయి, మత్తు పదార్థాలను సేవిస్తూ ఆర్థిక లావాదేవీలను నిర్వహిస్తూ పాత కక్షల కారణంగా ఒకరిపై ఒకరు కత్తులు దాయి.. అక్కడితో ఆగకుండా తుపాకీ సంస్కృతిని అలవాటు చేసుకుని ఒకరిపై ఒకరు తూటాలతో సమాధానం చెప్పుకుంటు విశాఖ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.తాజాగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కలకలమే దీనికి ఉదాహరణంగా చెప్పుకోవచ్చు.. ఈ నేపథ్యంలోనే విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విశాఖ నగరంలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల ఇళ్లపై ఏకకాలంలో కార్డెన్స్ సర్చ్ నిర్వహించారు.. విశాఖ వ్యాప్తంగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మారనాయుధాలుగా చెప్పిన కత్తులు, గంజాయి,లెక్కల్లో లేని బంగారం, నగదు, అక్రమ మద్యం, చోరీకి గురైన సెల్ఫోన్లను గుర్తించారు***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో రౌడీ షీటర్ల ఆగడాలు మీతిమీరుతున్నాయి. కిడ్నాపులు, దాడులు,హత్యలు ,కాల్పులకు తెగబడుతున్నారు. ఇటీవల కాలంలో కేసుల సంఖ్య పెరుగుతుండటంతో రౌడీ షీటర్ల కదలికలపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే రౌడీ షీటర్ల పై పీడీ యాక్ట్ కూడా అమలు చేస్తున్నారు. తాజాగా విశాఖలో జరిగిన పరిణామాల నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు నగర పోలీసులు మంగళవారం నగరంలొ అన్ని ప్రాంతాల్లో గల రౌడీ షీటర్,స్ సస్పెక్ట్ షీటర్ల ఇళ్లలో తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. జోన్-1 , జోన్-2 , క్రైమ్ విభాగం కలిపి మొత్తం 525 మంది అధికారులు, సిబ్బందితో 103 టీంలుగా ఏర్పడి, ప్రతీ టీమ్ బాడీ వార్న్ లేదా మొబైల్ కెమెరాలను వినియోగిస్తూ, రౌడీ/సస్పెక్ట్ షీటర్ల ఇళ్ళు తనిఖీ చేస్తున్నప్పుడు ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్/హోం గార్డ్ కూడా ఉండి సుమారు 500 మంది రౌడీ/సస్పెక్ట్ షీటర్ల ఇళ్ల నందు కార్డన్ సెర్చ్ క్షుణ్ణంగా చేశారు. తెల్లవారు జామున ఆకస్మికంగా చేపట్టిన ఈ దాడులలో జోన్-1 నందు భీమిలి పరిధిలో రెండు కత్తులు స్వాధీనం చేసుకన్నారు, ఎం.వి.పి పరిధిలో ఒక ఇంట్లో కత్తి 2 కే.జిల గంజాయిని స్వాధీనం చేసుకొన్నారు, ఎం.వి.పి పరిధిలో మరొక ఇంట్లో సరైన లెక్కలు లేని రూ. 6 లక్షల 800లు నగదు, 11 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొన్నారు. జోన్-2 నందు కంచరపాలెం పరిధిలో 2.5 కే.జి ల గంజాయిని, గోపాలపట్నం పరిధిలో 11 క్వార్టర్ మద్యం బోటళ్ళు స్వాధీనం చేసుకొన్నారు, క్రైమ్ పోలీసుల బృందం సస్పెక్ట్ షీటర్ల ఇళ్లల్లో నిర్వహించిన కార్డన్ సెర్చ్ నందు మూడవ పట్టణ పరిధిలో చోరికి గురైన 4 మొబైల్ ఫోన్లు, నాల్గవ పట్టణ పరిధిలో రెండు హ్యాండ్ గ్లోవ్స్ గుర్తించారు, గోపాలపట్నం పరిధిలో ఒక సస్పెక్ట్ షీటర్ ఇంటిలో ఒక వ్యక్తి గంజాయి సేవిస్తూ పట్టుబడ్డాడు,ఈ మేరకు పట్టుబడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో..

7వ తరువాయి ..

పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సహకారంతోనే ఉత్పత్తి కొనసాగుతోందని వివరించారు. ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నాయి. అందులో రెండు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిస్తేనే బ్రేక్‌ఈవెన్ సాధ్యమవుతుందని, ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో పని చేయడం వల్ల లాభాల్లోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. నెలకు రూ. 240 కోట్ల జీతభత్యాల భారం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయి ఉత్పత్తితోనే నెలకు రూ. 100 నుండి రూ. 200 కోట్లు లాభాలు సాధ్యమని వివరించారు. ఇక వైసీపీ పాలనలో 2020%-%25 మధ్యకాలంలో ప్లాంట్ కేవలం 20%-%30 శాతం సామర్థ్యంతోనే నడిచిందని, ఒక్క బ్లాస్ట్ ఫర్నెస్ మాత్రమే రన్ చేయడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ సమయంలో కొందరు కార్మిక నాయకులు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో రూ. 3 నుండి రూ. 8 లక్షల వరకు వసూలు చేసి, వందలాది మంది “బ్లాస్ట్ వర్కర్స్” పేరుతో జీతాలు తీసుకునేలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై కఠిన విచారణ తప్పదని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో లాభాల్లోకి తీసుకెళ్లడం కూటమ ప్రభుత్వ లక్ష్యమని, అది ఎప్పటికీ పబ్లిక్ సెక్టార్‌లోనే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నిర్వాసిత కుటుం బాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని, 8,000 మంది నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఇప్పటికే కేంద్రాన్ని ఒత్తిడి తీసుకొచ్చామని పేర్కొన్నారు. అదేవిధంగా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చెందడం రాష్ట్రానికి ప్రమాదకరమని నేతలు హెచ్చరించారు. “అజ్ఞానం కన్నా తప్పుడు జ్ఞానం ప్రమాదకరం” అని చెబుతూ, ఎవరైనా సమాచారాన్ని పంచే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వరద ముంపు, విశాఖ స్టీల్ ప్రైవేటైజేషన్ వంటి దుష్ప్రచారాలు వైసీపీకి అనుబంధమైన వ్యక్తుల వల్లనే జరుగుతున్నాయని, ఇటువంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత, మంత్రి శ్రీ నారా లోకేష్ గార్ల పర్యవేక్షణలో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, పబ్లిక్ సెక్టార్ బలోపేతం, నిర్వాసితులకు న్యాయం, కార్మికుల సంక్షేమం అన్నీ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. “ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుంది” అనే వాదనకు ఎలాంటి ఆధారాలు లేవని, ఎవరైనా ఇలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉద్యమి వికాస మహోత్సవాలు

## ఎంఎస్ఎంఈ సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త




బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విశాఖజోన్ ఎమ్ఎస్ఎమ్ఈ వినియోగ దారులకోసం ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా మంగళవారం ఉద్యమి వికాస మహోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎగుమతిదారులు, దిగుమతి దారులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతీయ ఎమ్ఎస్ ఎమ్ఈలు ఎగుమతిదారులు, దిగుమతి దారులు మధ్య వృద్ధి, ఆవిష్కరణ, సహకారం కు వేదిక కల్పించబడింది. ముఖ్యఅతిధులుగా బి.కుమార్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అండ్ జనరల్ మేనేజర్ ,ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ఆఫీస్ ముంబై, నికేష్ కుమార్ సిన్హా , జోనల్ మేనేజర్,విశాఖ జోన్, సీతారామ్ నిట్టాల, డిప్యూటీజోనల్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు ఎమ్ఎస్ఎమ్ఈ సభ్యులు కలసి సమస్యల పరిష్కరం కోసం చర్చించారు. అనంతరం ఎస్ఎమ్ఈయుసీ ఏజీఎమ్ జయకృష్ణ ఫైనాన్సింగ్ తోపాటు ఆర్థిక ఉత్పత్తులపై వివరణాత్మక మార్గదర్శనం అందించారు. ఎమ్ఎస్ఎమ్ఈ వినియోగదారుల కోసం 200 కోట్లు విలువైన రుణం మంజూరు పత్రాలు అందజేశారు. ఉద్యమ వికాస మహోత్సవం ద్వారా బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎమ్ఎస్ఎమ్ ఈ రంగానికి మద్దతు ప్రాంతీయ ఆర్థిక వృద్ధి పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. వ్యవస్థాపకులు, వ్యాపారాలకు అనుకూల ఆర్థిక పరిష్కారాలు, నిపుణుల మార్గదర్శనం అందించడంలో బ్యాంక్ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుంది అని తెలిపారు.

# దేవుడి పేరుతో వ్యాపారం చేయెుద్దు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు భద్రతా చర్యలు, పోలీసుల మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. మంగళవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు వినాయక చవితి సందర్భంగా జి.వి.ఎం.సీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫైర్ సర్వీసెస్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, ఏ.పి ఫిషరీస్ డిపార్ట్మెంట్, మెరైన్ పోలీస్ అధికారులు వినాయక మండప నిర్వాహకుల తో కో-ఆర్డినేషన్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పండాల్ నిర్వాహకులు విద్యుత్ పనులు ప్రారంభించే ముందు, పండాల్ లోపల, బయట పవర్ లైన్ పరిసరాలను శ్రద్ధగా పరిశీలించాలన్నారు. విద్యుత్ తీగలు పండాల్‌కు తాకకుండా చూడాలన్నారు.మండపాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా తాకరాదనీ ,షార్ట్ సర్క్యూట్ నివారణ కోసం అధిక వేడి ఉత్పత్తి చేసే బల్బులు, కవర్ లేని హాలోజన్ లాంపులు వాడకూడదన్నారు..చిన్న పిల్లలను విద్యుత్ తీగల సమీపానికి అనుమతించరాదన్నారు. విద్యుత్ తీగలు తెగినపుడు లేదా మరమ్మత్తుల అవసరమున్నపుడు, ఏపీ ఈపీడీసీఎల్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.కేవలం 3-పిన్ ప్లగ్‌లు, ఎంసిబి సాకెట్లు మాత్రమే వాడాలన్నారు. ఓవర్‌లోడ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యుత్ పనులు సర్టిఫైడ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్లచే మాత్రమే నిర్వహిం చాలనీ సూచించారు..ఊరేగింపులు, నిమజ్జన స్థలాల్లో సరైన బారికేడింగ్, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీసీ కెమెరాలు, జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు.కుక్కలు, పందులు వంటి జంతువులు మండపాల దగ్గరికి రాకుండా నివారించాలనీ,మండప వేదిక వద్ద మట్టి దిగబడకుండా కప్పాలన్నారు.విగ్రహాల నిమజ్జనం అధికారికంగా గుర్తించిన ప్రదేశాల్లో మాత్రమే జరగాలన్నారు.మండపాల్లో పేలుడు పదార్థాలు ఉంచకూడ దన్నారు. నూనె దీపాలు వెలిగించేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరం అని సూచించారు..మండపాన్ని ప్రతి రోజు మూసివేసే ముందు, వెలిగించే ముందు దీపాలు పూర్తిగా ఆర్పాలన్నారు.మండపాల సమీపంలో అగ్నికి గురి చేసే పదార్థాలు ఉంచరాదనీ,నీరు, ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలనీ, అత్యవసర పరిస్థితుల్లో 101 ఫైర్ స్టేషన్‌కు కాల్ చేయాలన్నారు.నిమజ్జన ఊరేగింపుల్లో పటాసులు వాడకూడదన్నారు.లౌడ్‌స్పీకర్లు, మైకుల వినియోగంపై పరిమితులు ఉండాలన్నారు. పిసిబి నిర్ణయించిన డెసిబెల్ పరిమితిని అతిక్రమించకూడదనీ,. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మైకులు నిషేధించబడ్డాయన్నారు. ఊరేగింపు మార్గాల్లో ప్రజలు రంగులు వేయకూడదనీ,మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. పిఓపి విగ్రహాల వాడకాన్ని నిరోధించేందుకు పాఠశాలలు, కళాశాలల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో తగినంత ఈతగాళ్లను అందు బాటు లో ఉంచాలన్నారు.మండపాల్లో కనీసం 3 వాలంటీర్లు 24/7 అందుబాటులో ఉండాలనీ,వారి కాంటాక్ట్ నంబర్లు స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలన్నారు.మండపాల కార్యకలాపాలు ప్రజలకు అసౌకర్యం కలిగించ కుండా చూడాలనీ, సరైన క్యూలైన్లు, మల్టిపుల్ గ్యాంగ్వేస్ ఏర్పాటు చేయాలన్నారు.అనుమానాస్పద వస్తువులు/ వస్తువులు కనబడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. భక్తులు తెచ్చే పెద్ద బ్యాగులు, సూట్‌కేసులు, పార్సెల్స్ అనుమతించరాదనీ,మండపం రోడ్డులో ఒక వైపు మాత్రమే ఉండాలి. ట్రాఫిక్‌కు అడ్డంకి కాకూడదన్నారు.మండపాల వద్ద వాహనాలు పార్క్ చేయకూడదనీ,అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.చెడు ఉద్దేశాలున్న వ్యక్తులు మండపాల వద్ద సమస్యలు సృష్టించే అవకాశముంధని వారు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు.డీజే సిస్టమ్‌లు మండపాల్లో మరియు ఊరేగింపుల్లో అనుమతించబడవన్నారు.మండపాల్లో జూదం, మత్తు పదార్థాల వినియోగం పూర్తిగా నిషిద్ధం. కమిటీ సభ్యులు దీనిపై బాధ్యత వహించాలన్నారు.మండపాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేసి, 24%ఇ%7 ఫుటేజ్ రికార్డ్ చేసి మానిటర్ చేయాలనీ,సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా వచ్చే పుకార్లను నమ్మకూడదు, ఫార్వర్డ్ చేయకూడదన్నారు. పుకార్లు వచ్చినచోట వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. వాట్సాప్: 7995095799, లేదా 100 /112కు కాల్ చేయాలన్నారు.బలవంతంగా డొనేషన్లు వసూలు చేయకూడదనీ, లక్కీ డిప్స్, లాటరీలు నిర్వహించకూడదన్నారు.

## విగ్రహ ప్రతిష్ట, పందిరి ఏర్పాటు కొరకు అనుమతులు తప్పనిసరి

వినాయక చవితి వినాయక విగ్రహ ప్రతిష్ట కొరకు, పందిరి ఏర్పాటు కొరకు అనుమతులు తప్పనిసరి అని పోలీస్ కమిషనర్ బాగ్చి స్పష్టం చేశారు.. పర్మిషన్ కోసం అప్లై చేయకుండా ఉండకుండా త్వరగా అప్లై చేస్తే త్వరగా పర్మిషన్ వస్తుందన్నారు. చిన్న విగ్రహం గానీ పెద్ద విగ్రహం గానీ పందిరి వేసి మండపం పెడితే తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోనవలెను అన్నారు. విగ్రహం పెద్దది అయి ఉండొచ్చు అలాగే విగ్రహం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసి ఉండవచ్చు అలా అని దేవుడు దర్శనానికి టికెట్ ఏర్పాటు చేయరాదనీ, దేవుడి పేరుతో వ్యాపారం చేయకూడదన్నారు. వెహికల్ పార్కింగ్ కోసం డబ్బులు కలెక్ట్ చేయరాదన్నారు. చీరలు అమ్ముతాం డబ్బులు కట్టండి వంటి వసూళ్లు చేయరాదన్నారు. రోడ్డు బ్లాక్ చేసి విగ్రహం ప్రతిష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించడం చేయకండనీ, మద్యం తాగి అల్లర్లు చేయవద్దన్నారు. ఈ సంవత్సరం నుండి డ్రోన్స్‌తో నిఘా ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటాం అన్నారు.ఎవరైనా త్రాగి, గంజాయి, డ్రగ్స్ సేవించి అల్లరి చేసినట్లు గుర్తిస్తే పోలీసులకు తెలియజేయండనీ లేకపోతే కమీషనర్ ఆఫ్ పోలీస్ ఫోన్ నెంబర్ 7995095799 కు తెలియజేయండనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. విగ్రహం ప్రతిష్ట దగ్గర నుండి నిమజ్జనం వరకు 24ల7 ముగ్గురు కానీ నలుగురు వాలంటీర్లు మండపాలకు గార్డింగ్ ఉండాలి, లోకల్ పోలీస్ స్టేషన్కు సదరు వ్యక్తుల వివరాలు తెలియ పరచాలన్నారు. పందిరి చుట్టూ ఫైర్ ఫైటింగ్ సిస్టం, సీసీ కెమెరా, లైటింగ్స్ ఏర్పాటు చేయాలి. అలాగే పార్కింగ్ ప్రాంతాలను భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలి. క్రౌడ్ మేనేజ్మెంట్ కొరకు వాలంటీర్లను ఏర్పాటు చేసి భక్తులకు ప్రయారిటీ ఇవ్వాలి. ఎక్కువ క్రౌడ్ ఉన్నచోట దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసి తరచుగా ఎనోన్స్ చేస్తూ, దొంగలున్నారు జాగ్రత్త అనే బ్యానర్స్ ఏర్పాటుచేసి దొంగతనాలు జరగకుండా చూడాలి అలాగే పోలీసు వారు కూడా పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా అవగాహన కల్పిస్తారు అని తెలియజేసారు.

# జీవీఎంసీలో ఉద్యోగుల పదోన్నతులపై మేయర్ సమీక్ష



విశాఖపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త

జీవీఎంసీలో జూనియర్ సహాయక ఉద్యోగుల పదోన్నతులపై నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో జీవీఎంసీ అదనపు కమీషనర్ డివి రమణమూర్తి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సహాయక ఉద్యోగుల పదోన్నతులపై అదనపు కమిషనర్ మేయర్ కు పదోన్నతులకు సంబంధించి వివరాలను తెలియజేయగా, మేయర్ స్పందిస్తూ జీవీఎంసీలో జూనియర్ సహాయక ఉద్యోగులను సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించేందుకు గత ఐదు సంవత్సరాల నుండి పలు కారణాల వలన పదోన్నతులు కల్పించడం జరగలేదని, నేడు అందరి ఉద్యోగులను సమన్వయపరిచి వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం అర్హత కలిగిన 30 మంది జూనియర్ సహాయకులకు సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించడం జరుగుతుందని, అర్హత కలిగిన మిగిలిన వారందరికీ మార్చి 2026 నాటికి పదోన్నతులు కల్పించడం జరుగుతుందని మేయర్ హామీ ఇచ్చారు. జూనియర్ సహాయకులు సీనియర్ సహాయకులుగా పొందవలసిన పదోన్నతలపై ఎటువంటి అనుమానాలు లేకుండా సమిష్టిగా సమన్వయంతో అవగాహన కలిగి ఉండాలని అందరికీ పదోన్నతులు కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ చర్యలు చేపడుతుందని మేయర్ ఉద్యోగులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, పర్యవేక్షకులు హెన్నా, పలువురు జూనియర్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పరదేశీపాలెం వంతెనను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



జీవిఎంసి జోన్ వన్ పరిధిలో గల పాత పరదేశి పాలెం లోని పురాతన వంతెన వలన ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా నూతన వంతెన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, రోడ్లు మరియు భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీర్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ పరిధిలోని 1వ జోన్, 2వ జోన్ ల మధ్య ఉన్న పాత పరదేశి పాలెం వంతెనను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ పాత పరదేశి పాలెం ప్రాంతంలో ఉన్న గెడ్డ పారే వంతెన వర్షాకాలంలో వంతెన పైనుంచి వర్షపు వరదనీరు పారుతున్నందున సమీపంలోని ప్రజల రాకపోకలకు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ప్రత్యామ్నాయ చర్యలు ఏర్పాటు లో భాగంగా ఆ వంతెన స్థానంలో నూతనంగా వంతెన నిర్మాణం చేపట్టేందుకు జీవీఎంసీ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా ఒక ప్రణాళిక ప్రకారం అంచనాలు తయారు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 1, 2 జోనల్ కమిషనర్లు ఇప్పి నాయుడు, కనకమహాలక్ష్మి, ఆర్ అండ్ బి పర్యవేక్షకు ఇంజనీరు జాన్స్ సుధాకర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాసరావు, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ వాసు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీరామ్ మూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామకృష్ణ, సహాయక ఇంజనీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూన రవికుమార్‌కు విశాఖ ఎయిర్ పోర్ట్‌లో ఘన స్వాగతం పలికిన సనపల వరప్రసాద్



మాధవధార, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను మంగళవారం విశాఖ ఎయిర్ పోర్ట్‌లో జీవీఎంసీ 50వ వార్డు టిడిపి అధ్యక్షులు, విశాఖ జిల్లా టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ ఘన స్వాగతం పలికారు. లండన్ పర్యటన ముగించుకొని విశాఖ చేరుకున్న కూన రవికుమార్‌కు వరప్రసాద్ సాల్వాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అంద జేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కూన రవికుమార్ పేర్కొన్నారు. తనపై వస్తున్న ఆరోపణలన్ని అవాస్తవమని, తన ఎదుగుదలను చూసి ఓర్వలేక తనపై మహిళా టీచర్ ఆరోపణలు చేస్తున్నారని, ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, తనపై ఎన్ని ఆరోపణలు చేసినప్పటికీ తన పని తాను చేసుకుంటూ వెళ్తానని కూన రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో 51వ వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల కీర్తి,సనపల నరసింహస్వామి, టీడీపీ నాయకులు బత్తుల చక్రవర్తి, సనపల భానుప్రకాష్,బొడ్డేపల్లి లలిత బీజేపీ నాయకులు కిల్లి శ్రీరామ్ మూర్తి,టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌టిఎల్ వ్యవస్థాపక దినోత్సవం

గోపాలపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త:



స్థానిక ఎన్ఏడి కొత్త రోడ్ దరి నావికా సమరశాస్త్ర సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్) 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఆర్‌డిఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ సాంకేతిక బదిలీ విధానంలో వరుణాస్త్రం కోసం రూపొందించిన బెలూన్ రికవరీ సిస్టంను భారత డైనమిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ పీవీ రాజారాంకు అందజేశారు. అలాగే ఎన్ఎస్ఎల్ అభివృద్ధి చేసిన హైబ్రిడ్ జిటిఐఆర్ఎస్ఎస్ ను భారత నావికతదళానికి చెందిన రియల్ అడ్మిరల్ అరవింద్ రాచల్ కు అందజేశారు. ఈ సందర్భంగా కామత్ మాట్లాడుతూ దేశ రక్షణ రంగ వ్యవస్థలో ఎన్ఎస్ఎల్ కీలక భూమిక పోషించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రపంచ స్థాయి నావికా ఉత్పత్తులను రూపొందించేందుకు ఎన్ఎస్టిఎల్ మరింత చొరవ చూపాలని ఆకాంక్షించారు. నావెల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్వి హరిప్రసాద్, మెటీరియల్ అసిస్టెంట్ చీఫ్ రియల్ అడ్మిరల్ అరవింద్ రావల్, ఎన్ఎస్టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ తదితరులు ప్రసంగించారు.

## ఘనంగా వినాయక చవితి రాట పూజా మహోత్సవం



గాజువాక,ఆగస్టు 19,ప్రభాతవార్త

జీవీఎంసీ 62వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినాయక చవితి రాట పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది లాగే వినాయక చవితి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మజ్జి జగదీష్, సెక్రటరీ మురళి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమేజాన్ ఎవ్విరిడే స్టోర్‌తో పెంపుడు జంతువుల ఉత్పత్తులు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త:

పెంపుడు జంతువుల కోసం రోజూవారీ సమస్యలను పరిష్కరించే ఉత్పత్తులను గుర్తించడంలో పెంపుడు జంతువుల అవసరాల కోసం విస్తారంగా మరియు ఆలోచనాత్మకంగా కూర్చబడిన అమేజాన్ ఎవ్విరిడే ఎసన్షియల్స్ ఆఫరింగ్స్ అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు అమేజాన్ ఇండియా ఎవ్విరిడే ఎసన్షియల్స్ విభాగ డైరెక్టర్ నిషాంత్ రామన్ వెల్లడించారు. ఎండ నుండి రక్షించడానికి డాగ్ సన్ గ్లాసెస్, ఇంటి లోపల పరిశుభ్రత కోసం పక్షులకు ధరింపచేసే డైపర్స్, ఇంటరాక్టివ్ ఫీడింగ్ సాధనాలు, వర్షాకాలంలో వాక్స్ కోసం పెట్ రెయిన్ కోట్స్ లేదా పండగల సమయంలో శునకాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కుర్తాలు వంటి ఉత్పత్తులను ప్యూర్ పెట్, రాయల్ కానిన్, ఫుడ్ పప్పీస్, వస్త్రమయ్, కెన్నెల్ కిచెన్ మరియు ఇంకా ఎన్నో వంటి బ్రాండ్స్ నుండి 40 శాతం తగ్గింపు వరకు పొందవచ్చు అన్నారు.

## 'సుందరం సర్కిల్' పేరుతో ప్రత్యేక కస్టమర్ సమావేశం నిర్వహణ

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



సుందరం ఫైనాన్స్ ఆధ్వర్యంలో నగరంలోని బీచ్ రోడ్‌లోని హోటల్‌లో ప్రత్యేకమైన కస్టమర్ మీట్ 'సుందరం సర్కిల్'ను నిర్వహించారు. వేర్ లెగసీ మీట్స్ లాయల్టీ–అండ్ వెల్కమ్స్ ది నెక్స్ట్ జనరేషన్ అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, దీర్ఘకాల వాణిజ్య వాహన వినియోగదారులు, వారి తరువాతి తరాన్ని ఒక వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో జరిపినట్టు ఆ సంస్థ ప్రతినిధి టీఎస్ రావు తెలిపారు. అనుసంధానం, ప్రతిబింబం, భవిష్యత్ దిశగా సంభాషణలతో నిండిన ఈ సాయంత్రం సమావేశంలో సుమారు 50 మందికి పైగా కస్టమర్లు పాల్గొన్నారు. ప్రపంచం వర్చువల్ సౌలభ్యం వైపు అడుగులు వేస్తున్నప్పటికీ, వ్యక్తిగత అనుబంధాల విలువను సుందరం ఫైనాన్స్ ఎల్లప్పుడూ ముందుంచుతుందని ఆయన చెప్పారు. కాంటాక్ట్ ఇది శాశ్వత కస్టమర్ సంబంధాల మూలస్తంభంగా నిలిచిందని, కస్టమర్–సెంట్రిసిటీ ఒక ధోరణిగా మారకముందే, 1924లోనే తమ వ్యవస్థాపకుడి తండ్రి సుందరం అయ్యంగార్ బస్సు రవాణా రంగంలో ఇటువంటి అనేక కార్యక్రమాలకు పునాదులు వేసి మార్గదర్శకత్వం వహించారన్నారు.

## ఇద్దరు బాలికలు అదృశ్యం

### కొద్ది గంటల్లోనే బాలికల మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

చార్జింగ్ పెట్టిన సెల్ ఫోన్ ఏమైందని తల్లి తండ్రి మందలిస్తారని ఇద్దరు బాలికలు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యం అవ్వగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి కొద్ది గంటల్లోనే పోలీసులు వారిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. స్థానిక గవర కంచరపాలెంలో నివాసముంటున్న గేదెల రేఖకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె(10) నాలుగో తరగతి చదువుతుండగా, రెండో కుమార్తె ఇంట్లోనే ఉంటుంది. ఇదిలా ఉండగా రేఖ, ఆమె భర్త రైల్వే స్టేషన్‌లోని ఫుడ్ కోర్టులో పనిచేస్తున్నారు. అయితే ఉదయం ఇంట్లో ఫోన్ చార్జింగ్ పెట్టి, రేఖ ఆమె భర్త పనికి వెళ్లారు. అయితే సాయంత్రానికి ఫోన్ కనిపించకపోవడంతో తల్లి తండ్రి తమను అడుగుతారని కుమార్తెలు భయపడి సోమవారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి పోయారు. ఫుడ్ కోర్ట్‌లో పని ముగించుకుని ఇంటికి చేరుకున్న రేఖ, ఆమె భర్తకు ఇంట్లో ఉండాల్సిన ఇద్దరు పిల్లలు కనిపించక పోవడం తో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిపి ఆదేశాల మేరకు సీఐ కే రవికుమార్, ఎస్సై దివ్యభారతి, సిబ్బంది ఒక బృందంగా, బీచ్ టీం, సిపి స్పెషల్ టీం మరో రెండు బృందాలు గా ఏర్పడి పిల్లల ఆచూకీ కోసం రంగంలోకి దిగారు. ప్రత్యేక దృష్టి సారించిన సిఐ రవి కుమార్, ఎస్సై దివ్య భారతి గాలింపు చర్యలు చేపట్టగా గవర కంచరపాలెంలోని రైల్వే ట్రాక్ ఆవరణలో పిల్లలు ఇద్దరు ఉన్నట్టు స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. ముందుగా ఓ యువకుడు వారిద్దరిని గుర్తించి తన తల్లికి చెప్పగా, ఆమె స్థానిక అంగన్వాడీ కేంద్రానికి ఇద్దరు పిల్లలను అప్పగించింది. విషయం తెలుసుకున్న కంచరపాలెం పోలీ సులు పిల్లలిద్దర్నీ అక్కున చేర్చుకొని మంగళవారం ఉదయం తల్లిదం డ్రికి అప్పగించారు. ఫిర్యాదు చేయగానే సకాలంలో స్పందించిన సీఐ కే రవికుమార్, ఎస్సై దివ్యభారతి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## కానిస్టేబుల్ జాబ్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు గమనిక

### అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఎంపిక ప్రక్రియకు హాజరై సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన కానిస్టేబుల్ అభ్య ర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ (పి.ఈ.టి, పి.ఎం.టి) సెలక్షన్ కాలమందు సమర్పించినవి, గెజిటెడ్ అధికారితో సంతకం చేయించిన 3 సెట్ల జిరాక్స్ కాపీలు, 3 కలర్ ఫోటోలతో ఈ నెల 22న ఉదయం 7 గంటలకు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ పరేడ్ గ్రౌండ్, కైలాసగిరి, విశాఖపట్నం సిటీ, వద్ద హాజరుకావాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్థాయి సంఘం సభ్యులు



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా ఎన్నికైన జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యులు మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను కమిషనర్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థాయి సంఘ సభ్యులను అభినందిస్తూ స్థాయి సంఘానికి వచ్చిన ప్రతి నగరాభివృద్ధి పనులపై క్షుణ్ణంగా స్థాయి సంఘంలో చర్చించి ఆమోదం తెలిపి విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## డోర్ టు డోర్ చెత్త సేకరణ శత శాతం జరగాలి..

### - జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రతి ఇంటి నుండి వ్యర్థాలు సేకరణ శత శాతం నిత్యం జరగాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమిషనరు కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా ఆరోగ్యపు విభాగంపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ఇతర ప్రజా ఆరోగ్య అధికారులతో పాటు టెలి కాన్ఫరెన్స్‌లో శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు కురుస్తున్నందున ప్రజా ఆరోగ్యపు అధికారులు, పారిశుధ్య కార్మికులు నిత్యం చెత్త పేరుకు పోకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలని, చాలా వార్డులలో చెత్త సేకరణ అనుకున్న స్థాయిలో జరగడం లేదని ఆయా శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆరా తీశారు. వర్షాల వలన సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు వారి విధులు పట్ల అంకితభావంతో ఉండి వారి పరిధిలో ఉన్న అన్ని పనులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. ఆగస్టు 27న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అనుమతుల కొరకు సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ జివిఎంసి అన్ని జోనల్ కార్యలయాలతో పాటు ప్రధాన కార్యలయం లోను ఇప్పటికే ఏర్పాటు చేసామని, సాధ్యమైనంతవరకు అనుమతుల కొరకు ప్రధాన కార్యాలయమునకు రాకుండా జోనల్ కార్యలయములోనే అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

అనంతరం ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన జీవీఎంసీ పరిధిలోని గెడ్డలు ఎక్కడా పొంగిపోర్లలేదని, అందుకు నిత్యం గెడ్డలలోని వ్యర్థాలను సకాలంలో తొలగించడమే కారణమని తెలిపారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అపరాధ రుసుం సరిగా వసూలు చేయకపోవడం వలన ప్లాస్టిక్ వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు. దుకాణాల ముందు వ్యర్థాలపై అపరాధ రుసుం వసూలు చేయాలని, నగరంలో ట్రేడ్ లైసెన్సులు కొత్తగా వేయడంపై దృష్టి సారించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. నగరంలో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు వృద్ధి చెందకుండా కావలసిన కెమికల్స్ సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. నగరంలో పందులు, వీధి కుక్కలు, పశువుల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని, వీధికుక్కల నియంత్రణకు ప్రతిరోజు ఆపరేషన్లు, వ్యాక్సినేషన్స్ వేయాలని ఆదేశించారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 40వ వార్డు ఏకేసి కాలనీ–1 సచివాలయం శానిటరీ కార్యదర్శి సన్యాసిరావు విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉన్నందున అతనకి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారులు, జీవీఎంసీ బయాలజిస్ట్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శిలు, మలేరియా సిబ్బంది, వెటర్నరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ గొప్ప అనుభూతినిచ్చింది : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఛాయాచిత్ర ప్రదర్శన తనకు గొప్ప అనుభూతినిచ్చిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ అన్నారు.బీచ్ రోడ్డులో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశాఖ మ్యూజియంలో వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని రెండు రోజుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఫోటోగ్రాఫర్ల ప్రత్యేక ఛాయాచిత్ర ప్రదర్శనను నిశితంగా పరిశీలించి ఆయన స్వయంగా తన మొబైల్ ద్వారా పలు ఫోటోలను క్లిక్ మనిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ఆద్యంతం అద్భుతంగా ఉందన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఒకవైపు నగరాభివృద్ధికి సంబంధించిన ఫోటోలు తో పాటు మరోవైపు పలు సమస్యలను ప్రతిబింబిస్తూ, ఇంకోవైపు అనేక విజయాలకు స్ఫూర్తిగా నిలిచింది అన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను సందర్శిస్తే గత ఏడాదిగా జరిగిన అనేక సంఘటనలు మనకు గుర్తుకు రావడం ఖాయం అన్నారు. ఫోటోగ్రాఫర్లు తీసే ఛాయాచిత్రాలు అక్కడ జరిగే సంఘటన కళ్ళకు కట్టేలా ప్రతిబింబిస్తాయని తెలియజేశారు. ఆయా ఫోటోల ద్వారా నగరంలో అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందన్నారు. వచ్చే సంవత్సరం తప్పకుండా స్క్రీన్ ద్వారా ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన ప్రతి ఒక్కరూ తిలకించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. దానికి జీవీఎంసీ తరఫున సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయన్నారు. ప్రపంచ స్థాయిలో సైతం ఫోటోగ్రాఫర్స్ కు గుర్తింపు ఉందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు రోజులు ఫోటో ఎగ్జిబిషన్ లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించడానికి వచ్చిన పలు స్కూలు విద్యార్థులతో కమిషనర్ మాట్లాడుతూ ఇక్కడ ప్రదర్శించిన మంచి ఫోటోలను గుర్తించి సోషల్ మీడియాలో ఉపయోగించాలని వారికి సూచించారు. జీవీఎంసీ జోన్ - 3 జోనల్ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ అద్భుతమైన రీతిలో ఫోటో ఎగ్జిబిషన్ ఉందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలు చూస్తుంటే ఒక్కసారిగా గత ఏడాది నుంచి ఇప్పటివరకు చోటుచేసుకున్న అనేక విషయాలు తెలుస్తున్నాయన్నారు. అనంతరం కార్యక్రమంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో ఉత్తమ ఫోటో జర్నలిస్టులుగా గెలుపొందిన ఫోటో జర్నలిస్టులకు కమిషనర్ చేతుల మీదుగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి వైజాగ్ ఫోటో జర్నలిస్టుల ప్రెసిడెంట్ వై.రామకృష్ణ అధ్యక్షత వహించగా సెక్రటరీ ఎండి నవాజ్, కోశాధికారి ఎ.శరత్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులంతా కలిసి జీవీఎంసీ కమిషనర్ ను ఘనంగా సత్కరించి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ మ్యూజియం అసిస్టెంట్ డైరెక్టర్ ఫాల్గుణరావు, జీవీఎంసీ పిఆర్‌ఓ నాగేశ్వరరావు, విద్యార్థులు, అధ్యాపకులు నగర ప్రజలు పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్ సెక్రటరీ వేణుగోపాల్‌ను కలిసిన మింది అక్కిరెడ్డిపాలెం గ్రామాల ప్రతినిధులు

గాజువాక,ఆగస్టు19,ప్రభాతవార్త

మింది,అక్కిరెడ్డిపాలెం సమీపంలో బీపీసీఎల్‌కు భూమి కేటాయింపు అంశంపై విశాఖ పోర్ట్ సెక్రటరీ వేణుగోపాల్‌ను జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష ఆధ్వర్యంలో మింది అక్కిరెడ్డిపాళెం గ్రామాల ప్రతినిధులు మంగళవారం కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 45 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో, బీపీసీఎల్ కు భూమి కేటాయింపు ఇప్పటివరకు ఖరారు కాలేదని ఆయన స్పష్టంచేశారని తెలిపారు. అదే విధంగా పోర్ట్ అధికారులు త్వరలోనే సంయుక్త పరిశీలన నిర్వహిస్తారని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే ఆ ప్రాంతంలో పచ్చదనం సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా బోటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను సమర్పించామని గ్రామస్తులు తెలిపారు. ప్రజల ప్రయోజనాలు, నగర పర్యావరణ సమతుల్యత దృష్ట్యా అనుకూలమైన ఫలితం వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష తెలిపారు.

























# గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు చేసిన పోలీసులు

**- ఒక మహిళ సహా ముగ్గురి అరెస్ట్ - రూ.40 లక్షల విలువ గల 200 కిలోల గంజాయి - రూ.3 వేల నగదు సహా ఒక కారు,4 సెల్‌ఫోన్ల స్వాధీనం**







**పాయకరావుపేట ఆగస్టు 19 ప్రభాతవార్త**

మండలంలోని సీతారాంపురం జంక్షన్ వద్ద గల జాతీయ రహదారి మీద స్థానిక పోలీసులు సోమవారం నిర్వహించిన మెరుపు దాడులలో రూ.40 లక్షల విలువ కాగల 200 కిలోల అక్రమ గంజాయితో పాటు నిందితుల నుంచి రూ. 3వేల నగదు,4 మొబైల్ ఆండ్రాయిడ్ ఫోన్లు సహా వెనుక ముందు కూడా నంబర్ ప్లేట్ లేని మహేంద్ర ఎక్స్ యువి 500 కార్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేరానికి సంబంధించి నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి.శ్రీనివాస్ స్థానిక పోలీస్ సీఐ జి అప్పన్న బాబు సహా పోలీస్ సిబ్బందితో కలిసి మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసి నవిలేకరుల సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. ఈ గంజాయి అక్రమ రవాణా కథా కమామిషులో ప్రధాన సూత్రధారి,మొదటి నిందితురాలు కూడా అయిన పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన బైపురెడ్డి రత్నం (40), తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, జి.రాగంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎర్రమిల్లి నాగ వీర శివ (38),కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన సిపిఎఫ్ కంపెనీ సూపర్వైజర్ కోళ్ల నాగ సతీష్ (23) లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.ఈ గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి మరింత లోతుకు వెళితే, ఈ కేసులో మొదటి నిందితురాలు రత్నం సూచన మేరకు రెండవ నిందితుడు నాగ వీర శివ 200 కిలోల అక్రమ గంజాయిని తన ఆటోలో వేసుకుని ఒడిస్సా నుంచి కబ్బాడ మీదుగా నర్సీపట్నంనకు తరలించారు.అక్కడ నుంచి రెండవ నిందితుడు వీర నాగ శివ ఢిల్లీ రిజిస్ట్రేషన్ కలిగిన సెకండ్ హ్యాండ్ కారులో నక్కపల్లి మండలంలోని నెల్లిపూడి వద్ద గల ఒక తోటలోకి ఈ అక్రమ గంజాయిని తరలించిన తర్వాత మూడో నిందితుడు నాగ సతీష్ కు అప్పగించడంతో ఆయన ఈ సరుకును అక్కడ గోప్యంగా ఉంచారు.ఇందులో ప్రధాన పాత్రధారి రత్నం ఆటో డ్రైవర్ నాగ వీర శివతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, 200 కిలోల అక్రమ గంజాయిని నెల్లిపూడి తోటలోకి చేర్చిన తర్వాత మూడో నిందితుడు నాగ సతీష్ ద్వారా,ఆటో డ్రైవర్ నాగవీర శివకు మూడు లక్షల రూపాయల చెల్లించినట్లు తెలిపారు. ఈ నేరంలో ప్రధాన సూత్రధారి బైపురెడ్డి రత్నం నెల్లిపూడి తోటలో రహస్యంగా భద్రపరిచిన ఈ అక్రమ గంజాయిని మహేంద్ర ఎక్స్ యువి 500 తెలుపు రంగు కారులో లోడ్ చేసి రాజమండ్రిలో మరో పార్టీ (కొనుగోలుదారు)కు విక్రయించే నిమిత్తం ముందస్తు ప్రణాళికతో రాజమండ్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సీతారాంపురం జంక్షన్ వద్ద గల జాతీయ రహదారిపై ముందుగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న బాబు ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసుల ఆకస్మి కతనిఖీల్లో భాగంగా గంజాయిని అక్రమంగా తరలిస్తున్న కారులో రూ.40 లక్షల విలువ కాగల 200 కిలోల గంజాయి సహా ఒక కారు,నాలుగు సెల్ ఫోన్లతో పాటు 3 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోగా కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ నేరంలో ప్రధాన పాత్రధారి రత్నం భర్త అక్రమ గంజాయి వ్యాపారం చేస్తుండగా గడచిన ఐదు నెలల క్రితం ఆయన చెన్నైలోనే పోలీసులకు పట్టుబడ్డాడు.ఆ నేరంలో రత్నం భర్త ప్రస్తుతానికి జ్యూడిషల్ కస్టడీ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు గంజాయి అక్రమ రవాణా నేరంపై అరెస్టు కాగా ఆ వ్యాపారాన్ని అతని భార్య ప్రస్తుత కేసులో నిందితురాలు బైరెడ్డి రత్నం అక్రమ గంజాయి వ్యాపారాన్ని కొనసాగిస్తుండగా ఉక్కు పాదం మోపి అక్రమంగా అక్రమ గంజాయి ముఠాను పట్టుకున్నట్లు నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. పేట పోలీస్‌లకు జిల్లా పోలీస్ అధికారుల ప్రశంసలుగంజాయి అక్రమ రవాణా దారులను ఛేదించి చాకచక్యంగా పట్టుకోవడంతో పాటు విధి నిర్వహణలో నైపుణ్యం కనబరచి నస్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న బాబు,ఎస్ఐ ఏ.పురుషోత్తం సహా పోలీస్ సిబ్బందిని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ కుమార్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి పి.శ్రీనివాస్ అభినందించారు.

## కురసాల సత్యనారాయణ కు ఘన నివాళులు, పలువురు సంతాపం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ , మాజీ మంత్రి వర్యులు కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ పార్ధివదేహానికి కాకినాడలో వారి గృహానికి పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్నబాబుకు ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి వర్యులు గుడివాడ అమర్నాథ్, విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, బీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, కంబాల జోగులు, అన్నెంరెడ్డి అదీప్ రాజు, చింతలపూడి వెంకట్రామయ్య, రాష్ట్ర వై. యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిక్కాల రామారావు , అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి, గెడ్డమూరి శ్రీనివాసరావు, పైలా రమేష్ , ధనిశెట్టి



బాబురావు, జగత శ్రీనివాస్ రావు, చేపల తాతాజీ, బచ్చల రాజు లతోపాటు పలువురు ఉన్నారు. కన్నబాబు తండ్రి సత్యనారాయణ మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని తన ప్రగాఢ సంతాపంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ పేర్కొన్నారు.

## గ్రామానికి పూర్తి సహకారం అందిస్తాం: "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని నెల్లిపూడి గ్రామానికి పూర్తిస్థాయిలో అభివృద్ధికి సహకరిస్తామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అభివృద్ధి చేస్తామని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ హామీ ఇచ్చారు. ఇటీవల పార్టీలో చేరిన సర్పంచ్ సురేష్ వర్మ మంగళవారం వెంకటేష్ ని కలిసి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య తోపాటు రహదారి నిర్మాణాలు చేపట్టాలని కోరగా పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, సీనియర్ పార్టీ మహిళా నాయకురాలు తిరుమల రాజు రమాదేవి ఉన్నారు.

## దమ్ము లో భాస్వరం ఎరువులు వేసుకోవాలి

**: జిల్లా వ్యవసాయ అధికారి " మోహన్ రావు"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగం గా మంగళవారం వేంపాడు, చిన రామ భద్రపురం గ్రామాల్లో క్షేత్ర పర్యటన నిర్వహించారు. మండలం లో సుమారు వరి సాధారణ సాగు 4350 ఎకరాలు కాగా, ఈ వారం లో కురిసిన 77మిల్లీ వర్షాలకు సుమారు 1250 ఎకరాల్లో వరి ఉడుపులు దేవవరం, చినరామ భద్రపురం, గోడిచెర్ల, ఉద్దండపురము, గుల్లిపాడు, రమణయ్యపేట,దోశలపాడు,ముకుందరాజుపేట, జి జె పురం , డొంకాడ గ్రామాల్లో ప్రారంభించారని సంతోషమని అన్నారు. వరిలో పంట కాలం లో 32 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం , 20 కిలోల పొటాషియం ఇచ్చే ఎరువులను వేసుకోవాలని సూచించారు . మొదటి దమ్ము చేసేటప్పుడు 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ వేసి దమ్ము చేయడం ద్వారా పచ్చిరొట్ట ఎరువులు ,కలుపు ఎరువుగా మారతాయి అన్నారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేయని యెడ ల చివరిదమ్ములో 50 కిలోల డిఏపి + 15 కిలోల పొటాష్ వేస్తే సరిపోతుందని తెలిపారు. దుబ్బు చేసే దశ అనగా సుమారు 25 నుంచి 35 రోజుల దశలో కలుపు తీసిన తర్వాత ఎకరాకు 20 కిలోల యూరియా వేస్తే సరిపోతుందని వివరించారు. అంకురం దశలో (అడుగు పొట్ట దశలో) ఎకరాకు 20 కిలోల యూరియా + 15 కిలోల పొటాష్ వెయ్యాలన్నారు. ఈ క్షేత్ర పర్యటన లో వ్యవసాయ అధికారి ఉమాప్రసాద్ ,ఏ ఈ ఓ సత్యనారాయణ,ఆర్ ఎస్ కె సిబ్బంది అజయ్,మోహన్, రైతులు పాల్గొన్నారు.

## దోసలపాడులో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ దెందుకూరి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దోసలపాడు సచివాలయం పరిధిలో పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండ కుండా చూసుకోవాలని కార్యదర్శితో పాటు సచివాల యం సిబ్బందికి తెలియచేశారు. ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి నరసింహా రాజు ఉన్నారు.

## చోడవరంలో సిఐటియు జిల్లా 13వ మహాసభలు గోడపత్రిక ఆవిష్కరణ


**చోడవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త**




సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) అనకాపల్లి జిల్లా 13వ మహాసభలు సెప్టెంబర్ 6,7, తేదీల్లో చోడవరంలో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు తెలియజేశారు. సందర్భంగా మంగళవారం మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రుత్తల శంకరరావు, కోశాధికారి వి వి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, ప్రేమ చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు ఎస్వి నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణలు పాల్గొన్నారు. ఈ మహాసభలో కార్మికులు, ఉద్యోగులు స్కీమ్ వర్కర్స్ సమస్యలపై గత మూడేళ్ల కాలంలో నిర్వహిస్తున్న పోరాటాలు, ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతారని, ఈ మహాసభలు జయప్రదం చేయటానికి ఈ ప్రాంత ఉద్యోగులు కార్మికులు ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు.గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు బకాయిలకై ఇప్పటికే అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఈ ప్రాంతంలో కార్మికులు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జిల్లాలోనే అతిపెద్ద సంఘంగా సిఐటియు పనిచేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాల నిర్వహిస్తున్నామన్నారు.ఈ నేపథ్యంలో చోడవరంలో జరుగుతున్న 13వ జిల్లా మహాసభలు ఒక మైలురాయిగా నిలుస్తాయని ఈ మహాసభల జయప్రదంకై అందరూ కృషి చేయాలని కార్మిక వర్గానికి సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.

## ప్యాకేజీ తేల్చకుండా బ్యాంకు ఎకౌంటులు ఎలా వస్సూళ్ళు చేస్తారు :సిపిఎం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ నిర్వాసితులకు ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని ఒకవైపు పోరాడుతుంటే మరో వైపు అధికారులు,అధికార, ప్రతిపక్ష నాయకులు నిర్వాసితులు దగ్గర బ్యాంకు ఎకౌంటు లు వస్సూళ్ళు చేసి నిర్వాసితులకు ద్రోహం చేయడం, నిర్వాసితుల పోరాటాన్ని నీరు కార్చడం సమంజసం కాదని సిపిఎం నాయకులు సిపిఎం నాయకులు అన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి, నిర్వాసితులకు అన్యాయం చేస్తే న్యాయ స్థానము ముందు నిలబడతామని తెలిపారు. భూములు, ఇల్లు లు,సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులను ఈవిధంగా అన్యాయం చేయడం సమంజసం కాదని తెలిపారు. వివాహమైన ఆడపిల్లలకు, అర్హత కలిగిన మనవడు, మనవరాళ్లు కు ప్యాకేజీ ఇవ్వాలి, అందరికీ ఆర్ కార్డు లు ఇవ్వాలి, వెంటనే జిల్లా సంప్రదింపుల కమిటీ వేసి జిల్లా కలెక్టర్ నిర్వాసితులతో చర్చలు జరిపి ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం అమలాపురం పంచాయతీ మూలపర్ర గ్రామంలో నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు రావి నానాజీ, ఎస్.చంటమ్మ,టి.గణేష్,టి.లక్ష్మి, ఎస్.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి. ఓపెన్ స్కూల్‌లో ఎస్ఎస్సి, ఇంటర్ అడ్మిషన్స్ చివరి తేదీ పొడిగింపు: డీఈఓ బ్రహ్మాజీరావు

**పాడేరు,ఆగస్టు19, ప్రభాతవార్త**

ఏ.పి. ఓపెన్ స్కూల్ లో ఎస్ఎస్సి మరియు ఇంటర్ అడ్మిషన్స్ ధరఖాస్తు ను సెప్టెంబర్ 15 వ తేదీ వరకూ గడువు పొడిగించారని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రాహ్మజీరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము ద్వారా 202526 విద్యా సంవత్సరంనకు సంబంధించి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్స్ పొందడానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము సంచాలకులు వారు నోటిఫికేషన్ జారీ చేసి 12 062025 అవకాశం కల్పించిన విషయం విదితమే. పదవ తరగతిలో చేరుటకుగాను 14 సంవత్సరాలు నిండిన వారికి మరియు ఇంటర్మీడియట్ చేరుటకుగాను పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు ధరఖాస్తు చేయుటకు అర్హులన్నారు. పొడిగించబడిన షెడ్యూల్ యొక్క వివరములు: రూ/200/ లేటు ఫీజుతో ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 1509 2025 ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా డీ ఈ ఓ బ్రహ్మజిరావు కోరారు.మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఏ1 సెంటర్ ను సంప్రదించి పూర్తి వివరములు పొందాలని డీ ఈ ఓ బ్రహ్మాజీరావు సూచించారు.

## సచివాలయం నూతన స్టాఫ్‌కి అభినందనలు...

**అగనంపూడి, ప్రభాతవార్త**



అగనంపూడి బీసీ కాలనీకి సచివాలయంలో ఇటీవల బదిలీలో నూతనంగా స్టాఫ్ వచ్చి ఉన్నారు. వీరికి మంగళవారం స్థానిక టిడిపి నాయకులు సన్మానించారు. సందర్భంగా వారికి. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని, వార్డులో మోలిక సదుపాయాల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగనంపూడి గవర్నమెంట్ హాస్పిటల్ మాజీ చైర్మన్ కొర్రయి జగదీశ్వరరావు, 11 బూత్ కన్వీనర్ మేడ్చల్ వెంకటేశ్వరరావు, కోక్ కన్వీనర్ కారణం అప్పారావు. 12వ బూతు ఇంచార్జ్ జి గురుమూర్తి, కో కన్వీనర్, పూడి యుగంధర్, టిడిపి సీనియర్ నాయకులు తలారి వాసు, త్రిరి సత్యనారాయణ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మీ పంట నష్టాలు అధికారులకు చూపండి

**- ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు**

**చోడవరం, ఆగస్టు 19, ప్రభాతవార్త**



రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు మూలంగా పంట నష్టపో యిన వారికి న్యాయం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చెప్పారు. మంగళ వారం ముంపు బాధితు లతో ఆయన మాట్లాడుతూ పంట నష్టాలు వివరాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని రెవెన్యూ, వ్యవసాయ అధికారులు మీ గ్రామానికి వచ్చినప్పుడు ముంపుకు గురైన పంటలను నష్టపోయిన పంటలను చూపించాలని నష్టాలు వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నష్ట పోయిన వారందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తామని, ఎవరు ఆందోళన చ్నెదవద్దని చెప్పారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవం సందర్భంగా డాగురే చిత్రపటానికి చిన్న దొడ్డిగల్లు సత్తమ్మ తల్లి గుడి వద్ద చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వాళ్ళ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు, రోట్లు, పళ్ళు సూపరేండెంట్ డాక్టర్ శిరీష పర్యవేక్షణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చక్ర రావు, గౌరవద్యక్షులు త్రిమూర్తులు,మా సతీష్, నాగేంద్ర, ఆనందకుమార్, అప్పారావు తదితరులు ఉన్నారు.

## ఆర్డీవో వివి రమణ సమీక్ష.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని భూ సేకరణకు సంబంధించిన పలు విషయాలపై ఆర్డీవో వివి రమణ రెవెన్యూ సిబ్బందితో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు ఏపీఐఐసీ సేకరించిన భూములు వివరాలు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ తదితర విషయాలతో పాటు నిర్వాసితుల సమస్యలపై చర్చించారు. ఇప్పటివరకు భూసేకరణ చేసిన వివరాలు,ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇంకా మిగిలిపోయిన వారివివరాలు తాసిల్దార్ ఆర్. నరసిం హమూర్తి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ జివిఎస్ నారాయణరావు, ఏపీఐఐసీ బాధ్యులు సత్యనారాయణ ఆర్డిఓ కి తెలియజేశారు.




# భారీగా అవినీతి

## - తనిఖీలో ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇద్దరు టిఏలు, ఒక ఇసి సస్పెన్షన్. పిడి విద్యాసాగర్






**రాజవొమ్మంగి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన మండల స్థాయి ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. జిల్లా పిడి విద్యాసాగర్ మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా మూడు పంచాయతీల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. దొంగ మాస్టర్లు, ఉపాధి హామీ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వంటి అంశాలు గుర్తించామన్నారు. ముగ్గురూ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇద్దరు టిఏలు, ఒక ఇసి పై శాఖ పరమైన చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ నిధులతో పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ చేసిన పనులు బాగా ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పనుల్లో మాత్రం జిల్లాలో ఎక్కడా లేని అవినీతి ఇక్కడ జరిగినట్లు గుర్తించమన్నారు. 19 పంచాయితీల్లో గుర్తించిన అంశాలు ప్రకారం రాత్రి 9 గంటల వరకు సామాజిక తనిఖీ సాగింది. 11 పంచాయతీలో వెల్లడించిన వివరాల్లో కింద్ర పంచాయతీలో రూ.3,78,331 రూపాయలు రికవరీ వ్రాశామన్నారు. కిర్రాబు పంచాయతీలో 1000 రూపాయలు అపరాధంగా వేయడం జరిగిందన్నారు. బడదనాంపల్లి పంచాయతీలో రూ.13750లు రికవరీ, చెరుకుంపాలెం పంచాయతీలు రూ.56,760లు లబ్బర్తిలో రూ. 1,30, 901లు రికవరీ వేసామన్నారు. లబ్బర్తిలో రూ. 1,000 జరిమానాలు వేసినట్లు పిడి అన్నారు. పింఛన్లలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, భార్యా భర్తలు, దివ్యంగా పెన్షన్లు పొందుతున్నట్లు సామాజిక తనిఖీ వారు గుర్తించారని వెలుగు ఏపిడి దేగలయ్య అన్నారు.ఉపాధి హామీ పనుల్లో టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లను బాధ్యులు చేయడం ఏమిటని ఆదివాసీనేతల వంతు బాలకృష్ణ, కుంజం జగన్నాథం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల వద్దకు ఈసీ రాకుండా మా నుండి డబ్బులు డిమాండ్ చేశారని టిఏలు ఒక్కసారిగా సామాజిక వేదిక వద్దకు రావడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. రాజవొమ్మంగి సీఐ గౌరీ శంకర్, ఎస్సై నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు వివాదాలకు తావు లేకుండా చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా పిడి విద్యాసాగర్, ఏపిడి ఎల్.రాంబాబు, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఎస్.టి.యం గౌరీ శంకర్, ఎస్.ఆర్.పి అచ్యుతారావు, ఏపీఓ శ్రీనివాస్, రెడ్డి బాబు, ఆదివాసీ నేతలు వంతు బాలకృష్ణ, కుంజం జగన్నాథం, పంచాయితీ రాజ్ జె.ఇ రవితేజ, రిటైర్డ్ ట్రిబుల్ వెల్ఫేర్ జే.ఇ వీరభద్రరావు, సర్పంచులు బూసరి సత్యనారాయణ, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, సవిరాల చంద్రుడు, కొంగర మురళీ కృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, ఎంపిటిసి లు సుంద్రు లోవలక్ష్మి, గొల్లపూడి పెద్దిరాజు, నల్లా సత్యనారాయణ, వై. కాపా జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు ఉపాధి హామీ టి.ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, బి. ఎఫ్ టీలు, అర్జీదారులు పాల్గొన్నారు.

## వార్త ప్రభావం

### లోదొడ్డి ఆశ్రమ పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు నియామకం

**రాజవొమ్మంగి, ఆగస్టు 19, ప్రభాతవార్త**



70 మంది గిరిజన విద్యార్థులకు ఒక్కరే.. ఇదేనా గిరిజన అభివృద్ధి అంటూ ఈ నెల 16 తేదీన వార్తలో వచ్చిన ప్రత్యేక వార్త పై అధికారులు స్పందించారు. లోదొడ్డి సర్పంచ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ప్రభాత వార్త తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లోదొడ్డి పాఠశాలను మంగళవారం గ్రామ సర్పంచ్, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు సందర్శించి ప్రధానోపాధ్యాయులు, కొత్తగా వచ్చిన మరో ఇద్దరు ఉపాధ్యాయులతో మాట్లాడారు., 70 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఒక్కరు మాత్రమే ఉన్నారన్నారు., పాఠశాలలో మరొక ముగ్గురు ఉపాధ్యాయులు అవసరమని సోమవారం గ్రీవెన్స్ లో ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలంకు మరోసారి ఫిర్యాదు చేసి ఉపాధ్యాయులు వేసిన తర్వాత మాత్రమే ఇక్కడ నుండి తిరిగి వెళ్తానని పట్టుపట్టడంతో ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ లోదొడ్డి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించడానికి వెంటనే ఆర్డర్స్ ఇస్తానని హామీ ఇచ్చారు, అందులో భాగంగా ఈరోజు పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు రావటం సంతోషమని రామారావు అన్నారు

### తిరుమల సేవలో చెరుకుంపాలెం భజన మండలి

**రాజవొమ్మంగి, ఆగస్టు 18, ప్రభాతవార్త**




చెరుకుంపాలెం గ్రామ శ్రీకోదండ రామాలయ భజన సమాజ అధ్యక్షులు బిక్కిన మాచరమ్మ ఆధ్వర్యంలో ఈనెల 16, 17 తేదీల్లో భజన మండలి సభ్యులు తిరుమల సేవలో పాల్గొన్నారు. 16 తేదీన అఖండ హరి నామ సంకీర్తనలో భజనలను చేసారు. తదుపరి వెంకటేశ్వరస్వామికి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. 18 తేదీ ఉదయం చెరుకుంపాలెం చేరుకొన్నారు. ఈకార్యక్రమంలో బిక్కిన మాచరమ్మ, నక్కా గోవింద్ మీనవల్లి రాజుబాబు, మీనవల్లి సాయిమాధవి, మీనవల్లి రామతులసి, మీనవల్లి పద్మావతి మీనవల్లి దేవి, బొడ్డు వరలక్ష్మి, కంటిపూడి శ్రీదేవి, కంటిపూడి వరలక్ష్మి, తుమ్మల సూర్యభాస్కరం, ఎల్లపు అరవాలమ్మ నిమ్మకాయల బాబ్జి పాల్గొన్నారు.

### బాలికలకు మంచి, చెడులపై అవగాహన అవసరం

**- ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులతో మంప ఎస్సై శంకర్రావు**

**కొయ్యూరు ఆగస్టు 19, ప్రభాతవార్త**




బాలికలకు సమాజంలోని మంచి, చెడులపై అవగాహన ఎంతో అవసరమని మంప ఎస్సై శంకర్రావు అభిప్రాయపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని కొయ్యూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులతో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు తదితర ఉమెన్ సేఫ్టీ విషయాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా వారి పిల్లలకు సమాజంలోని మంచి చెడులపై అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### వినాయక విగ్రహానికి వెండి తొడుగు భహుకరణ

**అరకులోయ, ఆగస్టు 19, ప్రభాతవార్త**



అరకులోయ పెట్రోల్ బంకు సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం లో గతంలో ప్రతిష్టించిన రాతి వినాయక విగ్రహనికి, పాడేరు ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ డిపో మేనేజర్ వేదుల శ్రీనివాస్, వారి సతీమణి శారద, దంపతులు సుమారు లక్షల 35 వేల రూపాయలు విలువచేసే 951 గ్రాముల వెండి తొడుగు ను బహుకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రహానికి వెండి తొడుగును అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కాపుగంటి కృష్ణారావు, అరకు ఆర్టీసీ సిబ్బంది కాపుగంటి గుప్తా, పోతురాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పెదబరుడా గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**చింతపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**



గిరిజన రైతులు వరి సాగు లో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆచార్య ఎన్జీరంగా సైంటిస్టులు బయ్యపురెడ్డి, పాల హుస్సేన్ రెడ్డి, పి జోగారావులు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద బరుడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి టి . మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిస్టులు మాట్లాడుతూ ప్రస్తుతం వరినట్లు వేయడం జోరుగా జరుగుతున్నాయి అన్నారు. నాట్లు వేసే ముందు వరి నారు చివర ఆకులు తుంచి జీవామృతం లో ముంచి పలుచగా ఒకటి రెండు మనలతో నాట్లు వేసుకోవాలని సూచించారు. పొలాల్లో నీరు ఎక్కువగా ఉంటే నీరు అంతా ఆర్యంత వరకు ఉండి, వరి నారును తాడు కొలతతో వేసుకుని నాటుకోవాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చు అన్నారు. సందేహాలున్న రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కూటమి నాయకుడు కొల్లి సీతారాం, ఏఎంసి డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ సిహెచ్ శాలిని, పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వో, అగ్రికల్చర్ అసిస్టెంట్ భవాని మరియు రైతులు పాల్గొన్నారు.

### విజయవంతంగా ముగిసిన మేథోసంపత్తి హక్కుల జాతీయ సెమినార్ తరగతులు

**చింతపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**




గిరిజనులు చేపట్టే చేతివృత్తులు, కళ లపై పేటెంట్లు పొందవచ్చునని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ధర్మరెడ్డి ప్రసాద్ అన్నారు. రెండు రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారత ఆధ్వర్యంలో జరుగుతున్న మేధోసంపత్తి హక్కులపై జాతీయ సెమినార్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఆదివాసీలు వెదురుతో వివిధ రకాల వస్తువులను తయారు చేస్తారన్నారు. విభిన్నంగా తయారుచేసిన ఈ వస్తువులకు పేటెంట్లు పొందవచ్చు అన్నారు. ఆదివాసీలు నీళ్ల తాగడానికి ఉపయోగించే డోకి ,దిప్పలపై పేటెంట్లు పొందవచ్చును అన్నారు. ఆదివాసీల సాంప్రదాయ నృత్యం దింస ఇతర సాంస్కృతిక కలలు సైతం మేదోసంపత్తి హక్కుల పరిధిలోనికి వస్తుందన్నారు. కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ సంతోషి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అరుదుగా కనిపించే వృక్షాలు ఔషధ మొక్కలపై పూర్వీకుల నుంచి వివరాలు సేకరించి వాటికి పేటెంట్లు పొందవచ్చు అన్నారు. మేథోసంపత్తికి విద్యతో సంబంధం లేదన్నారు .గ్రంథాలయ అధికారి టీ జగత్ రాయ్ మాట్లాడుతూ విద్యార్థుల మేధాసంపత్తి పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థుల పుస్తకాలను చదవడం అలవాటుగా చేసుకుంటే మేఘాసంపత్తి అధికంగా పెంపొందించుకోవచ్చు అన్నారు. అలాగే దినపత్రికలను చదవడం ద్వారా మేధా సంపత్తి పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లోనూ పరిశోధనాత్మక సృజనాత్మకత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది వై బాబ్జి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస పాత్రుడు, అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏకలవ్య పాఠశాల వసతీ గృహా సమస్యలను కలెక్టర్‌తో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తా: కిల్లో సన్యాసమ్మ

**ముంచంగి పుట్టు ఆగస్టు 19, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లబ్బూరు లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన ఏకలవ్య పాఠశాల వసతీ గృహంలో పూర్తిస్థాయిలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఉన్నతాధికారులు విద్యార్థులను పాఠశాలకు తరలించడంతో సరైన వసతీ సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆందోళనకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ రీజనల్ చైర్మన్ సివేరి.దొన్నుదొర ఆదేశాల మేరకు మంగళవారం పాఠశాల వసతీ గృహాన్ని సందర్శించి విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహంలో త్రాగునీరు వసతి విద్యుత్తు మరుగుదొడ్లు భోజన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని పూర్తిస్థాయి సౌకర్యాలు



కల్పించకుండా అధికారులు తమను వస్తే గృహానికి తరలించి ఇబ్బందులు పాలు చేశారంటూ వారి ఆవేదనను విద్యార్థులు టిడిపి అధ్యక్షురాలు సన్యాసముకు వివరించారు. ఈ విషయంపై స్పందించిన ఆమె సమస్యలపై అక్కడ ఉన్న ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లా కలెక్టర్ తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సిఎస్ చైర్మన్ సామల. బాబూజీ రావు,మండల మాజీ అధ్యక్షులు కిల్లో. బలరాం, జోలాపుట్ పంచాయితీ మాజీ సర్పంచ్ వంతాల.రామస్వామి మండల ఉప కోశాధికారి కిరసాని. పద్మనాభం, సంయుక్త కార్యదర్శి కిరసాని లోకిరామ్ ,పనసపుట్ పంచాయతీ అధ్యక్షులు జె. గంగాధర్, యూనిట్ ఇంచార్జి కె. సింహాచలం, బూత్ ఇంచార్జి చెట్టి. నవీన్ కుమార్, వనుగు మహేష్ తదితరులు పాల్గున్నారు.

### అప్పలస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**అరకు రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త**



అరకులోయ మండలం లో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా బస్కి పంచాయతీ ముర్రిగూడ గ్రామానికి చెందిన గొల్లోరి అప్పలస్వామి ఇల్లు కూలిపోయింది. దీంతో అప్పలస్వామి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రామారావు ముర్రిగూడ గ్రామానికి చేరుకుని అప్పలస్వామి పరామర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుపేద గిరిజనుడు అప్పలస్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గొల్లోరి అప్పలస్వామి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని బస్కి పంచాయితీ వీఆర్వో కు వినతి పత్రం అందించారు. కాగా వర్షాలు వలన అప్పలస్వామి ఇంట్లో ఉన్న ధాన్యం, చోడి, తదితర తిండిగింజలు పూర్తిగా వర్షపు నీరుతో తడిసి పోయాయి. తక్షణ సాయం కింద 50 కేజీలు బియ్యం, 10 కేజిల పప్పు, 5 కేజిల నూనె ను అందించాలన్నారు.

### డైరీలో ఏర్పాటు మహిళల ఆర్థిక ప్రగతికి మెట్లు

**- డైరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి చంద్రశేఖర్**

**చింతపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**



మహిళల ఆర్థిక ప్రగతికి డైరీ ఫారాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఫస్ట్ సంవర్ధక శాఖ జిల్లా మహిళా డైరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి .చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఉద్యోగులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 15 మహిళా డైరీలను మంజూరు చేసింది అన్నారు. వీటిలో భాగంగా దేవీపట్నంలో రెండు, రాజవొమ్మంగి లో ఆరు, అడ్డతీగల లో మూడు, కొయ్యూరు మండలంలో నాలుగు డైరీలను కేటాయించడం జరిగిందన్నారు. తొలివిడతగా 11 గ్రామాల్లో మహిళా డైరీలను ఏర్పాటు చేశామన్నారు. సేకరించిన పాలను సంఘం, విశాఖ డైరీ, దొడ్ల, శ్రీ చక్ర, అమూల్ డైరీ లకు అందజేస్తామన్నారు. ధైర్యలు నిర్వహిస్తున్న మహిళలకు బ్యాంకు ఖాతాలు తెరవడంతో పాటు రుణాలను కూడా అందించడం జరుగుతుందన్నారు. అలాగే పాడేరు, ఉయ్యూరు మండలాల్లో 15 మెగాగోకులను నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిధులతో 20 సెంట్లు విస్తీర్ణంలో షెడ్లు నిర్మించామన్నారు. గోకులం పరిధి మహిళా రైతుకి రెండు ఆవులను గాని రెండు గేదలను గాని అందజేస్తామన్నారు. గత నెలలో పూర్తి చేసిన పశుగణన ఆధారంగా బాంకెట్ సర్వే ని నిర్వహిస్తున్నామన్నారు. పశువుల ద్వారా ప్రజలు పొందుతున్న ఆదాయం మరియు ఇతర ఆదాయ మార్గాల వివరాలను సర్వే ద్వారా సేకరించి ఆర్థిక పురోగతికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన లేదా ముంపునకు గురైన మరణించిన పశువులకు పరిహారం చెల్లిస్తామన్నారు. గత ఏడాది ప్రమాదంలో మరణించిన పశువులకు 15000, గొర్రెలకు 4 రూపాయల చొప్పున రైతులకు పరిహారం అందజేశామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గోకులాలను నిర్మించడం జరుగుతుందన్నారు. కొయ్యూరు, జికె వీధి ,చింతపల్లి మండలాలకు 120 మంజూరయ్యాయని తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతు సదస్సులో పశువులు మేకలు గొర్రెలు కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలను పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో లంబసింగి, లోతు గడ్డ పశు వైద్యాధికారులు డాక్టర్ చల్లంగి చాలని, డాక్టర్ మత్స్యరాస సౌజన్య దేవి పాల్గొన్నారు.

### భారీ వర్షాలకు కొట్టుకుపోయిన వద్రంగుల మెటల్ రోడ్డు

**- అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వద్రంగుల గ్రామస్తులు**

**- వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్న గ్రామస్తులు - గ్రామానికి తారు రోడ్డు నిర్మించండి**

**ముంచంగిపుట్టు ఆగస్టు 19 ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు కొట్టుకుపోయాయి.మండలంలోని బరడ పంచాయతీ పరిధి వద్రంగుల గ్రామానికి వెళ్ళే మెటల్ రోడ్డు సోమవారం పలుచోట్ల కోతకు గురై కొట్టుకుపోయింది. దీంతో గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు కనీసం గ్రామం లో అంబులెన్స్ కూడా రాలిన పరిస్థితి నెలకొందని గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం,అధికారులు స్పందించి తారురోడ్డు నిర్మించి తమ కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు.





## జి.ఎస్, డబ్ల్యు, ఎస్ సేవల రుసుములు వెంటనే చెల్లించాలి.. డిడి ఓ.హేమ సుందర్



చీపురుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు అందజేస్తున్న జిఎస్డబ్ల్యుఎస్ సేవలకు సంబంధించి వసూలు చేస్తున్న రుసుములను తక్షణమే ఖాతాలకు జమ చేయాలని చీపురుపల్లి డిడిఓ హేమ సుందర్ సచివాలయ సిబ్బందికి సూచించారు. మంగళవారం నాడు చీపురుపల్లి మండలంలోని కరకం గ్రామపంచాయతీ సచివాలయాలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఆధార్ సేవలు, ఈ సేవలు, అందిస్తున్నందుకుగాను వసూలు చేస్తున్న రుసుములను ఖాతాలకు జమ చేయాలని కోరారు. సచివాలయ సిబ్బంది స్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం బురద.. ఎండాకాలం దురద..

### రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రహదారి.. పట్టించుకోని పాలకులు అధికారులు

చీపురుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త



చినుకు పడితే చాలు ఆ రోడ్డంతా చిత్తడి చిత్తడిగా బురద మయమై కనీసం కాలు కూడా పెట్టడానికి వీలు లేనంత ఇబ్బందికరమైన రహదారిగా దర్శనమిస్తుంది.. అదే రహదారి ఎండాకాలం వస్తే ధూళి దుమ్ముతో విలయతాండవం చేస్తూ సమీప గృహాలలో నివాసం ఉంటున్న వారి ఇళ్లలోకి చొరబడి శ్వాస కోస, చర్మవ్యాధులకు సంబంధించిన రోగాల వ్యాప్తికి ఆ రహదారి స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. చీపురుపల్లి పట్టణ నడిబొడ్డిలో గల ఈ ప్రధాన రహదారి గత రెండు దశాబ్దాలుగా ఇదే విధంగా స్థానికులకు ఇబ్బందులు గురిచేస్తున్నప్పటికీ పాలకులు గాని అధికారులు గానీ పట్టించుకున్న దాఖలు లేకపోవడంతో స్థానికులు పాలకుల పనితీరును దుయ్యబడుతున్నారు. చీపురుపల్లి పట్టణ నడిబొడ్డులో గల గాంధీ బొమ్మ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా రైల్వే స్టేషన్ కు వెళ్లే ప్రధాన రహదారి గత రెండు దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఆయా ప్రాంతాల్లో నివసిస్తూ రహదారి వినియోగించుకుంటున్న పలువురు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు ఈ రహదారి సమస్తమైన దృష్టి సారించి శాశ్వత పరిష్కారాన్ని చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## దళాయివలస దండిగాం కాజ్ వేలు పరిశీలన : ఎమ్మార్వో

సాలూరు ఆగస్ట్ 19 ప్రభాతవార్త

భారీగా వర్షాలు పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సాలూరు పట్టణ తాసిల్దార్ నీలకంఠ రావు మండలంలో ఉన్న కాజ్ వేలను పరిశీలించారు. అందులో భాగంగా మంగళవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి ఎమ్మార్వో దళాయివలస ఇంకా దండిగాం కాజ్ వేలను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. తాసిల్దార్ నీలకంఠారావు క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు.

## 'ఉత్తమ ఎంఈఓ'.. సూర్యనారాయణమూర్తికి ఘన సత్కారం



నెల్లిమర్ల,ఆగస్టు19, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండల విద్యాశాఖాధికారి 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తిని మండలానికి చెందిన సీఆర్పీలు, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సీఆర్పీలు, సిబ్బంది ఆయనకు దుశ్శాలువ కప్పి, పుష్ప గుచ్చం అందజేశారు. ఎంఈవో-2 జ్ఞానశంకర్, సిబ్బంది రేవతి, భారతి, అచ్చంనాయుడు, బురద వెంకట రమణ, ఈశ్వరరావు, గరుగుబిల్లి లక్ష్మణరావు, రమేష్ పాల్గొన్నారు.



## డిసిసిబి చైర్మన్ నాగార్జునకు రవిశేఖర్ శుభాకాంక్షలు

నెల్లిమర్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ కిమిడి నాగార్జునకు పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్ తో పాటు నెల్లిమర్ల మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరంలో మంగళవారం జరిగిన నాగార్జున జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రవి శేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు పార్టీ నాయకులు నాగార్జునను దుస్సాలువ తో సత్కరించి, పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, చింతపల్లి వెంకటరమణ, పంచాది సూరి నాయుడు, చందక చిన్నమ నాయుడు, కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలపై ప్రత్యేక దృష్టి సారించాలి



నెల్లిమర్ల, ఆగస్టు 19, ప్రభాతవార్త

గ్రామాల్లో రానున్న వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఐ బి.గణేష్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం మహిళా సంరక్షణ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వహణ కమిటీ ప్రతినిధులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి పొందాలని ఈ విషయంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మైక్ పరిమిషన్తో పాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కూడా పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఈ విషయాన్ని నిర్వాహకులు గమనించాలని అన్నారు.



## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు దృష్టికి నియోజకవర్గ సమస్యలు..

శృంగవరపుకోట,ఆగస్టు19,ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ దృష్టికి తీసుకెళ్లామని స్థానిక బీజేపీ నాయకులు తెలిపారు.జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు. ఎస్.కోటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీని నిర్మించాలని, రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యలు,జిందాల్ భూసేకరణలో జరిగిన అవినీతి, కొత్తవలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, జామిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు ఇలా నియోజకవర్గంలో పలు మండలాల్లో సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోనల్ ఇంచార్జ్ తపనా చౌదరి,జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ అప్పారావు,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్ జగదీశ్వరి,బీజేపీ సీనియర్ నాయకులు దొడ్డి సూర్యారావు, జామి,కొత్తవలస మండల పార్టీ అధ్యక్షులు ఆర్.లక్ష్మీ, కె.శివ పాల్గొన్నారు.

## దేసూరిగెడ్డ సమస్య పరిష్కారంకై జిల్లా కలెక్టర్‌కు వినతి

### సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో వినతి అందజేత దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలి

### -ప్రతి ఏటా రైతులకు తప్పని ఇబ్బందులు - సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన రైతులు

గరుగుబిల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని దేసూరి గెడ్డ సమ స్యను పరిష్కరించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామపంచాయతీ సర్పంచ్ బెంతాడ మహేశ్వర రావు (మహేష్) ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలు పురు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్‌కు వినతి పత్రమును అందజేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో పళ్లెం భార్గవ్ రామ్, చింతల మోహనకృష్ణ, బొబ్బిలి సుదర్శనరావు, పళ్లెం తేజేశ్వరరావు, మరిశర్ల త్రినాధస్వామి, తదితరులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రమును అందజేశారు. గత కొన్ని సంవత్సరాలు నుండి దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఇరువైపులా తుప్పలు, డొంకలు ఎక్కువగా ఉన్న కారణంగా నీరు ప్రవహించేందుకు ఇబ్బందులు ఎదురవుతూ ఉండడంతో పంట పొలాల్లో నీరు నిల్వ ఉంటుందని తెలియజేశారు. మానవీతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, బీవీ, గోవిందరాజులు, కాసూరు నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పెన్నిధి నాగార్జున..



చీపురుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త

పేద ప్రజల పెన్నిధిగా చీపురుపల్లి నియోజకవర్గంలో డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున సేవలను అందజేస్తున్నారని ఆయన జన్మ దిన సందర్భంగా పలువురు కొనియాడారు. విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున జన్మ దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి సామజిక ఆసుపత్రిలో కిమిడి మిత్ర మండలి సభ్యులు రవి, ప్రసాద్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద వితరణ చేశారు. మానవీతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, బీవీ, గోవిందరాజులు, కానూరు నారాయణ రావు పాల్గొన్నారు.



## ఇక 1500 పథకం కోసం మహిళలు ఎదురు చూపులు...

శృంగవరపుకోట,ఆగస్టు19,ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు 14నెలలు కావస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా ఇప్పటి వరకు నాలుగు పథకాలు అమలు చేసి సూపర్ ఫోర్ కొట్టింది.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ఇలా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికి నాలుగు నెరవేర్చారు.మరో రెండు పథకాలు మిగిలి ఉన్నాయి.మహిళలకు నెలకు 1500 ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి యువతకు ఉపాధి కల్పన ఈరెండు పథకాలు అమలు జరిగితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం సూపర్ సిక్స్ కొట్టినట్టే.ఇక సూపర్ సిక్స్ పథకాల్లో ఎక్కువగా మహిళలకే ప్రాధాన్యత ఇచ్చారు.

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రహదారులు

కురుపాం,ఆగస్టు 19 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో గిరి శిఖర గ్రామాలు లో భారీ వర్షాలు వలన రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో గిరిజనులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత మూడు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు గిరి శిఖర్ గ్రామాల్లో కొండచెర్ల విరిగి పడటం, రహదారులు కొట్టుకు పోయాయి. సోమవారం రాత్రి తిత్తిరి పంచాయతీ లోని ఆవిరి నుంచి గూన గూడ కు వెళ్ళే రహదారి వరదకు కొట్టుకు పోవటం తో గిరిజనుల రాక పోకలకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.



## అప్రమత్తంగా ఉండండి..

కొమరాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త

పార్వతీపురం సబ్ కలెక్టర్ డాక్టర్ ఆర్ వైశాలి కొమరాడ మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మాదలంగి దగ్గర్లో గల గుమ్మిడి గెడ్డను పరిశీలించారు. గుమ్మిడిగెడ్డ మీదుగా నీటి ప్రవాహంను పరిశీలించారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం గుండా దాటకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గుమ్మిడిగెడ్డకు ఇరు వైపులా ఎవరు దాటకుండా తాడును ఏర్పాటు చేశామని స్థానిక అధికారులు తెలిపారు. తాహసిల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## గిరిపుత్రులను మోసం చేస్తున్న తోణాం వ్యాపారస్తులు ...!

సాలూరు ఆగస్ట్ 19 ప్రభాతవార్త

సాలూరు మండలం తోణం గ్రామంలో ఉన్న వ్యాపారులు అమాయకులైన గిరిజనులకు కాలం చెల్లిన కూల్ డ్రింక్స్, వంటనూనెలు ఇంకా తినుబండారాలు అంట గడుతూ సొమ్ము చేసుకుంటు వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. వివరాల్లోకి వెలితే గత రెండు రోజులక్రితం గిరిజన బాలిక తోణాం గ్రామంలో ఉన్న వారనాసి గోవింద్ పాన్ షాపులో కాలం చెల్లిన "మజా" డ్రింక్ కొనుగోలు చేసింది. అది తాగిన వెంటనే అస్వస్థకు గురైన ఆ బాలికకు వాంతులు, విరోచనాలు అవ్వడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వెంటనే అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఆ బాలికకు చికిత్స అందించారు. అనంతరం ఆ బాలిక తల్లిదండ్రులు సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దీనిపై రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్సై నర్సింహమూర్తి ఇంకా సిబ్బంది దర్యాప్తులో భాగంగా తోణాం గ్రామం షాపులపై దాడులు నిర్వహించారు. అందులో భాగంగా సుమారు 40 వరకు కూల్డ్రింక్స్, ఇంకా బిస్కెట్స్ ఇతర తినుబండా రాలు కాలం చెల్లినవి అమ్మకాలు జరుపుతున్నారని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు.ఆరు షాపులపై కేసు నమోదు చేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరసింహామూర్తి విలేకరులకు తెలియజేశారు.

## కథలు, కవితల పోటీల్లో గరివిడి విద్యార్థుల ప్రతిభ



గరివిడి, ఆగస్టు 19, ప్రభాతవార్త

గరివిడి ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి బడి పిల్లల కథలు,కవితల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఖమ్మం ఉరిమళ్ల ఫౌండేషన్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి కథలు,కవితలు పోటీల్లో గరివిడి ఉన్నత పాఠశాలకు చెందిన డి.గగనశ్రీ రాసిన భారత వీర గాథ కథకు బహుమతి లభించింది. అలాగే ఎన్.రామ్ చరణ్ రాసిన పచ్చని వనం, టి.జశ్వంత్ రాసిన దేశ భక్తి కవితలకు బహుమతులు లభించాయి. ఏ.సత్య శ్రీనివాస్, బంగార్రాజు, జివిఎస్ ఎన్ మూర్తి,రమేష్, శైలేష్, ఉదయ్ బాలు,శశి భూషణ్‌లు విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

## రైతులు అధునాతన పద్ధతులు పాటించండి.. అధిక దిగుబడి పొందండి : వ్యవసాయ అధికారి

రామభద్రపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో అరికాతోట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. వరి నాట్లు సమయంలో నారు ఆకులు చివర్లు తృంచడం వలన పీకపురుగు ఉధృతిని, దాని గ్రుడ్లను నివారించవచ్చు అని తెలిపారు. ప్రత్తి, మొక్కజొన్న పంటల్లో నానో యూరియా 500 ఎంఎల్ ఒక ఎకరకి పిచికారీ చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది పువ్వాల రేవతి మరియు విస్తరణ అధికారులు టి.శరత్, పి.వెంకటరమణ పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకుల వివరాలు పోలీస్ శాఖకు తెలియజేయాలి : ఎస్ఐ పట్నాన రమేష్ నాయుడు వెల్లడి

గరుగుబిల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు పూర్తి వివరాలను పోలీసు శాఖకు తెలియజేయాల్సి ఉందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పట్నాన రమేష్ నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళ చుదేలాపుస్తుందివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక విగ్రహం వివరాలు, మండపం వివరాలుతోపాటు కమిటీ మెంబర్స్ వివరాలు, కార్యక్రమాల వివరాలను తెలియ జేయాల్సి ఉందన్నారు.

## స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా కంపెనీలో వైభవంగా శ్రీ లక్ష్మి గణపతి సహితీ శత చండీ రుద్రయాగం ప్రారంభం

లక్కవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త



మండలంలోని శ్రీరాంపురం గ్రామ కేంద్రంగా నడపబడుతున్న స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యాజమానులు బండి సురేష్ కుమార్వ పద్మ దంపతులు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి సహిత శత చండీ రుద్రయాగం కంపెనీ ఆవరణలో వేద పండితులు వేద మంత్రోచ్చర్ణలతో మంగళవారం నుంచి ప్రారంభించారు. తొలి రోజు ఉదయం యాగ సంకల్పం గోపూజ యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ఠ చండీ పరాయణ దీక్ష మండపారాధన అర్చన నీరాజన మంత్రపుష్పం వేద స్వస్తి చండీ హోవనం తదితర పూజా కార్యక్రమాలు వేద పండితులు సురేష్ దంపతులచే నిర్వహించడం జరిగింది తొలి రోజు పూజ కార్యక్రమంలో ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొనగా వేద పండితుల ఆశీర్వాధం అందజేశారు. సురేష్ కుమార్ కుటుంబ సభ్యులు కంపెనీ ప్రతి నిధులు పరిసర ప్రాంతం ప్రజలు నాయకులుకార్మికులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్‌పర్సన్‌గా గొట్టాపు గౌరీ ప్రమాణ స్వీకారం



పార్వతీపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని గొట్టాపు గౌరీ అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్‌గా మండలానికి చెందిన గొట్టపు గౌరీ, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బోనల్ విజయ్ చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్వతీపురం ఏఎంసీ పరిధిలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు పంటలకు నీరు నిలవకుండా కాలువలు తీయాలి : వ్యవసాయ అధికారి



పాచిపెంట, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి మొక్కజొన్న పంటలలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. రైతులువర్షాలు ఆగిన తర్వాత పంటలపై మల్టీకే ఒక కేజీ నానో యూరియా అర లీటరు కలిపి తప్పనిసరిగా పిచికారీ చేసుకోవాలని కోరారు. మండలంలో పొలము పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కుదుమూరు గ్రామంలో పొలంబడి నిర్వహించారు. యశోద కృష్ణ ప్రకృతి సేద్య సీఆర్పీలు సురేష్ రాజు అప్పన్న మరియు రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సుడిగాలి పర్యటన వర్ష ప్రభావిత ప్రాంతంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ పర్యటన

మక్కువ ఆగస్టు 19 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మక్కువ మండలంలోనివర్ష ప్రభావిత ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు. మంగళవారం ఉదయం ఆయన వర్ష ప్రభావిత ప్రాంతాలను సందర్శించడం ప్రారంభించారు. ముఖ్యంగా మక్కు వ మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, నీటి వనరులు పొంగిపొర్లుతున్న నీటి కాలువలు, నీటి కాలువలు ఉన్నాయి. వాతావరణశాఖ హెచ్చరిక ప్రకారం, జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు వర్షాల గురించి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ఏవైనా అవాంఛనీయ సంఘటనలనుఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. తహసిల్దార్ భరత్ కుమార్, ఏవో చింతల భారతి, ఎస్ ఐ వెంకటరమణ అధికారులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత..... ఒకని అరెస్టు....

గజపతినగరం, ఆగస్టు 19 (ప్రభాతవార్త)

మండలంలోని మరుపల్లి గ్రామం వద్ద ఒక వ్యక్తి గంజాయి తో పోలీసులకు పట్టుబడ్డాడు. పట్టుబడ్డ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జివివి రమణ అందించిన వివరాలు ప్రకారం, సిఐ రమణ, ఎస్సై కిరణ్ కుమార్ నాయుడులకు అందిన ముందస్తు సమాచారం మేరకు 18వ తేదీన మరుపల్లి గ్రామంలోని నారాయణరావు మాస్టారు రైస్ మిల్లు వద్ద పారాది మోహన్ మురళీకృష్ణ అను వ్యక్తినీ 1.30 కేజీల గంజాయి ప్యాకెట్లతో పట్టుకున్నారు.

## నాలుగు నెలలైనా ఉపాధి హామీ బిల్లులు ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించలేని వైనం

బలిజిపేట ఆగస్టు 19 ప్రభాతవార్త



ఈ వార్షికోత్సవం ఉపాధి హామీ పనులు ముగిసి నేటికీ సుమారు నాలుగు నెలలు అయినప్పటికీ నేటికీ బిల్లులు పడలేదని మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేసి మండల పరిషత్ అధికారికి వినత పత్రం సమర్పించుకున్న ఉపాధి కూలీలు బాబోయ్ మాకు న్యాయం చేయండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం-సిపిఎం పార్టీ నాయకులు పీసా వెంకటస్వామి, వై మన్మధరావు మాట్లాడుతూ, ఉపాధి హామీ బిల్లులు14 రోజుల్లో చెల్లించాలి చెల్లించకపోతే వడ్డీతో సహా చెల్లించాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం చెబుతున్న పని చేసిన 14 రోజులకు బిల్లులు చెల్లించకుండా నాలుగు నెలలు అవుతుంది కష్టపడినటువంటి ఉపాధి కూలీలకు కడుపు కొట్టడం ఎంతవరకు న్యాయం పేదలు మండే వేసవిలో రెండు పూటల పనిచేస్తే బిల్లులు చెల్లించకపోవడం చాలా దారుణం ఎప్పటికైనా బిల్లులు చెల్లించాలని మండల అభివృద్ధి అధికారి వారికి వింత పత్రం సమర్పించారు బిల్లులు చెల్లించడం కోసం ప్రయత్నం చేస్తామని ఆయన తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉందని పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మజ్జి దుర్గారావు పాపమ్మ, రాజేశ్వరమ్మ, అన్నపూర్ణ, సూర్యుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త



## నదులలోకి విడిచిపెట్టిన సాగరం నీరు

మక్కువ ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని అన్ని నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వెంగళరాయ సాగరం నుండి గోముకి రెగ్యులేటర్ నుండి పైన కురిసిన వర్షాలకు ఉధృతంగా వరద చేరుకోవడంతో ప్రాజెక్ట్ అధికారులు నదులలోకి నీటిని గేట్లు ఎత్తి విడిచిపెట్టారు. వెంగళరాయ సాగరం నుండి 1200 క్యూసెక్కుల నీటిని సువర్ణముఖి నదిలోకి, గోముకి రెగ్యులేటర్ నుండి 600 క్యూసెక్కుల నీటిని గోముఖి నదిలోకి ప్రాజెక్ట్ అధికారులు విడిచిపెట్టారు.

## బోరు బావికి మరమ్మత్తులు చేయండి



వేపాడ, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని కృష్ణారాయుడిపేటలో బోరుబావికి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రావాడ వారి ఇంటి వద్ద బోరుబావి మరమ్మత్తులకు గురై మూడు రోజులు కావస్తోందని దీంతో మంచినీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరుబావికి తక్షణ మరమ్మత్తులు జరిపించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు



## వైభవంగా శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు

గజపతినగరం, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని ఎం. వెంకటాపురం గ్రామంలో గల త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం శ్రీ కష్ణ భగవాన్ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నాయుడు, త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి, గజపతి నగరం కమిటీ అధ్యక్షులు బత్తుల గోవింద, సభ్యులు డి. గణేష్, ఎస్.రాము, బి.శంకర రావు, డి.శంకరాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి 21వ వార్షికోత్సవం



బొబ్బిలి ఆగస్ట్ 19 ప్రభాతవార్త

స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న లక్ష్మీ గణపతి దేవాలయం 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం డిఎస్పి భవ్య రెడ్డి. సీఐ కటకం సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవం పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పి కవి భవ్య రెడ్డి సీఐ సతీష్ కుమార్ ఎస్సై రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మంగారు ఆలయంలో మినీ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం



పాచిపెంట, ఆగస్ట్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట బ్రహ్మంగారిలో భక్తులు వినియోగం ఉన్న కొరకు (విశ్వ బ్రాహ్మణులు) ఒరిస్సా రాష్ట్రం జైపూరు పట్టణానికి చెందిన భోగాపురం సూర్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు భోగాపురం శివ ఆర్థిక సహాయంతో నిర్మించినమినీ కళ్యాణ మండపం బాగాపురం శివ, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలగర్ల లక్ష్మణరావు (చిన్న) ప్రారంభించారు. మండలంలో వివిధ గ్రామాల నుండి విశ్వబ్రాహ్మణ కులస్తులు హాజరయ్యారు.

## కెంగువ ఎం.కొత్తవలసలో పొలం పిలుస్తుంది..



గజపతినగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని కింగువ ఎం.కొత్తవలస గ్రామాల్లో వ్యవసాయ శాఖ మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, నానో యూరియా, నానో డిఏపిల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు.వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా సర్వమంగళ దేవి పీఠాన్ని దర్శించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు



పార్వతీపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

పట్టణంలో స్థానిక దుర్గ గుడి శ్రీ విద్యా సర్వమంగళ దేవి పీఠాన్ని దర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నానని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ విద్యా సర్వమంగళ దేవి ఆలయానికి విచ్చేశారు ఆయనను ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురపాక కాళిదాసు శర్మ యాజి ముందుగా పూర్ణకుంభంతో వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ చేతుల మీదుగా పీఠప్రాంగణంలో ఉన్న ఉద్యానవనంలో నూతనంగా నిర్మించిన 25 అడుగుల మేధా దక్షిణామూర్తి విగ్రహం ఆవిష్కరణ చేయడం జరిగింది. మురపాక కాళిదాసు శర్మ యాజి తోపాటు వేద పండితులు, పార్వతీపురం బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు : ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ వెల్లడి

ఆమదాలవలస, ఆగస్ట్ 29,ప్రభాతవార్త



రాజకీయంగా ఎదుర్కొనలేకే కొంతమంది తన వ్యక్తిత్వం పై దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పొందూరు మండలం లోలుగు కేజీబీవీ ప్రిన్సిపాల్‌పై ప్రజలు ఫిర్యాదు చేయడంతోనే ఆమెను వేరొక ప్రాంతానికి అధికారులు బదిలీ చేశారని అన్నారు. ఆమెను మానసికంగా, శారీరకంగా హింసించినట్లు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ఎటువంటి ఆధారాలు ఉన్నా బయట పెట్టాలని సవాల్ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో ముగ్గురు ప్రిన్సిపాల్‌తో మాట్లాడానే తప్ప, మరేనాడు ఆమెతో మాట్లాడలేదని తెలియజేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా ముందుకు వెళ్లి, న్యాయపరంగా ఎదుర్కొంటానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై రివ్యూ చేసే అధికారం ఎమ్మెల్యేలకు ఉంటుందని తెలియజేశారు. దీనిపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. ఈ తప్పుడు ఆరోపణలపై శాసనసభలో ప్రివిజిలైజేషన్ కమిటీ దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, కేజీబీవీ ప్రిన్సిపల్స్, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డిసిసిడి బ్యాంకు నిర్మాణంకోసం స్థల పరిశీలన చేసిన జేసీ



కోటబొమ్మాళి-ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు పార్కు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో డిసిసిబి బ్యాంకు నిర్మాణం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మంగళవారం స్థల పరిశీలను చేశారు. ఆయనతో పాటు టెక్కలి ఆర్‌డీవో ఎన్, కృష్ణ మూర్తి, స్థానిక తహసీల్దార్ ఆర్.అప్పలరాజులు ఉన్నారు. అంతకు ముందు ఆర్‌డీవో కృష్ణమూర్తి తహసీల్దార్ అప్పలరాజుతో కలిసి కోటబొమ్మాళి పెద్ద చెరువుకు పడిన గండిని వారు పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్ వర్షాలపై సమావేశం నిర్వహించారు.

## నారాయణవలస సంత వేలం పాట ఖరారు




కోటబొమ్మాళి-ప్రభాతవార్త

మండలంలోగల నారాయణవలస గురువారం పశువుల సంత వేలం పాట మంగళవారం ఖరారైంది. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన వేలంపాటకు కోటబొమ్మాళి మండలం నారాయణవలస గ్రామానికి చెందిన టి.సంతోషి, జలుమూరు మండలం పెద్ద దూగం గ్రామానికి చెందిన తర్ర గణపతిరావులు పాటలో పాల్గొనగా సంతోషి రూ. 80.05000లుకు పాటను పాడగా అమె పై రూ. 5వేలు అధనంగా వేసి గణపతిరావు రూ. 80.10.000లకు పాటను సొంతం చేసుకున్నారు. ఈ పాట కాలపరిమితి 32 వారాలు ఉంటుందని 2026 మార్చి 31వరకు గణపతిరావు అశీలు వసూళ్ల చేసుకోవచ్చునని ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ తెలిపారు.



## రాజీవ్ నగర్ కాలనీ ఆలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విజయనగరం, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి

నగరంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న పైడితల్లమ్మ ఆలయ పునర్నిర్మానంతో పాటు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఆలయ ధర్మకర్త బర్ల నాగేశ్వరరావు, సత్యవేణి దంపతులు సమకూర్చిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయనిర్వహన కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు కాలనీ పెద్దలు,భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మంగళవారం కడెం ప్రాజెక్టును సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో,అవుట్‌ఫ్లోపై ఇంజినీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామన్నారు.వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు,నివాస గృహాలు,రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి,నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని,ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు.కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి దృష్టి పెట్టి,స్థానిక యువకుల ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటిఇబ్బందులుతలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని,అవసరమైన సహాయకచర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు,నదులు,ప్రాజెక్టులతోట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకిషర్మిల, ఎమ్మెల్సీ దండేవిట్టల్,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్,ఆర్డీఓ రత్నా కళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు తెలంగాణ ఉద్యోగుల జెఎసి మద్దతు

**హైదరాబాద్,ఆగస్టు19,ప్రభాతవార్త:** సి.పి.ఎస్ విధానం రద్దుచేయాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టిజిసిపిఎస్ఈయు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గనిరెడ్డి చైర్మన్ వి లచ్చి రెడ్డి తెలిపారు.భద్రత లేని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ దశాబ్దకాలంగా పోరాటం చేస్తున్న 2 లక్షల పై చిలుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులసంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచొరవ తీసుకుని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని విజ్ఞప్తిచేశారు. పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్‌ను అబాసుపాలు చేయడానికి కుట్ర

## రాష్ట్రానికి వెంటనే యూరియా కోటా విడుదల చేయాలి

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలని బిజెపి,బిఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపి,బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతోనే యూరియాను అడ్డుకుంటున్నారని ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్దతి కాదని ఆయన ఆవేదన చెందారు.తెలంగాణకు రావాల్సిన యూరియా వాటాను తక్షణమే కేంద్రం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మీద అక్కసుతో నే రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వట్లేదని అన్నారు. యూరియా కోసం ఇక్కడ రైతులు ఆందోళన చేస్తుంటే కిషన్ రెడ్డి ఢిల్లీలో పడుకుంటని ఎద్దేవా చేశారు.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఇది మంచి పద్దతి కాదని అన్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాశారని గుర్తుచేశారు.

# గోబ్యాక్ నినాదాలతో అభివృద్ధి కుంటుపడుతోంది

## మాజీ పిసిసి చీఫ్ మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** మార్వాడీ గో బ్యాక్ ఎక్కడి నినాదం ఇలాంటి నినాదాలతో అభివృద్ధి కుంటుపడుతుందని మాజీ పిసిసి చీఫ్ మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ నిజాంకాలం నుంచి మార్వాడీలు ఇక్కడ వ్యాపారాలు చేస్తున్నారని వారిని వెళ్లిపోవాలని అనడం కూడదని హితవు చెప్పారు.రిలయన్స్, డీమార్ట్ లాంటి బడాకంపెనీలలో అన్ని వస్తువులు దొరుకుతున్నాయి, మరి వాళ్ళను ఎందుకు గోబ్యాక్ అందలేదని ప్రశ్నించారు. తరతరాలుగా మార్వాడీలు తెలంగాణలో ఉంటున్నారని మార్వాడీ గో బ్యాక్ అనడం ఏంటి అని ఆయన ఆవేదన చెందారు.తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని తెలిసే అతరాష్ట్రాల నుంచి వారు మంచి పని వాణ్లని ఆయన భావాన్ని చెప్పారు. ఈ వివక్షైన నినాదాలతో అభివృద్ధి కుంటుపడుతుంది. రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే తప్పకుండా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు.

# యూజీ కోర్సుల కౌన్సెలింగ్ ప్రారంభం



విద్యార్థులకు ప్రవేశ ధ్రువపత్రం అందజేస్తున్న రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,డా.శరత్ చంద్ర,తదితరులు

**అత్తాపూర్ ఆగస్టు19,ప్రభాతవార్త :** 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్‌ను పీజేటిఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్. విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.తెలంగాణ ఈఏపీసెట్ 2025లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్షితకు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో బివిఎస్‌సీలో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు.262వ ర్యాంకు పొందిన రెడ్డిగారి రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశంపొందారు.అలాగే 273ర్యాంకర్ సత్యనారాయణరెడ్డి, 276 ర్యాంకర్ మధుమిత, 316 ర్యాంకర్ ఆర్. మధుమిత, 362 ర్యాంకు పొందిన ఎస్. హారిచందన రమ్యగారు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల మరియు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ తాము ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సుల్లో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు. గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఐసీఏఆర్ గుర్తింపు ఉందని విద్యార్థులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ యస్సిరాణి, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శరత్ కుమార్, డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ జయలక్ష్మీతో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ వల్లాడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రత్యేక శ్రద్ధ

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



**సికింద్రాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రధాన అస్పత్రులను కార్పరేట్ ఆస్పత్రుల కంటే మెరుగైన వైద్యం అందించే ఆస్పత్రులుగా తయారు చేయనున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు జరుపుతున్నట్లు వివరించారు. మంత్రి గాంధీ ఆస్పత్రిని సందర్శించి పేషెంట్లు, అటెండెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆస్పత్రిలో డ్రైనేజ్ సమస్య, ఎలక్ట్రిసిటీ, ఫైర్ సర్వీసులు, నర్సింగ్ విభాగంలో కొరతలు ఉన్నాయని గుర్తించామని తెలిపారు. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు అన్నీ ఒకే ఫ్లోర్లో ఉండాలనే అభిప్రాయాలు కూడా వచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆస్పత్రుల సంఖ్య పెరిగినా, పరికరాలు సరిపోవడం లేదని, క్రిటికల్ కేసుల్లో స్టాఫ్ కొరత ఎక్కువగా ఉన్నందున దీనిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. పేషెంట్ అటెండెంట్ల కోసం ప్రత్యేకంగా అకామిడేషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని, సీఎస్ఆర్ కింద శాశ్వత నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

గాంధీ ఆస్పత్రిలో రెండు వేలకుపైగా బెడ్స్ ఉన్నందున వాటికి తగిన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. పాత పరికరాలను తొలగించి, కొత్త పరికరాలతో భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఐవీఎఫ్ సెంటర్లలో నిబంధనలు అతిక్రమిస్తున్న కొన్ని క్లినిక్లపై చర్యలు ప్రారంభమయ్యాయని, కొన్నిటిని ఇప్పటికే మూసివేశామని వెల్లడించారు. అలాగే పెట్లబురుజు, కొండాపూర్లో కొత్త ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇప్పటికే కొన్ని చోట్ల పాజిటివ్ ఫలితాలు వచ్చాయని వివరించారు. హాస్టల్ నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని, పరికరాల నిర్వహణ, స్టాఫ్ నియామకాలు వంటి అంశాలపై త్వరలోనే పూర్తి స్థాయి నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహా హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఈ సమస్యలను సీరియస్‌గా తీసుకుంటోంది త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు.

# నేటి నుంచి ఐ సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

## 28 వరకు ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలి

### సెప్టెంబర్ 2న సీట్ల కేటాయింపు

**సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** రాష్ట్రంలోని ఎంబిఏ, ఎంసిఏ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఐ సెట్-2025 కౌన్సెలింగ్ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం విడుదల చేశారు. ఈ నెల 20నుంచి 28 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించడానికి షెడ్యూల్‌ను జారీ చేశారు. ఈ నెల 25 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్‌ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 2న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

# కేన్సర్ రహిత తెలంగాణగా ప్రభుత్వ ప్రయత్నం

## కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయులుతో మంత్రి దామోదర సమావేశం

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** తెలంగాణ రాష్ట్రాన్ని క్యాన్సర్ రహిత రాష్ట్రంగా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సలహాదారులు నోరి దత్తాత్రేయులుతో మంత్రి మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో నోరి దత్తాత్రేయులు రాష్ట్రంలో క్యాన్సర్ నిర్మూలనపై రూపొందించిన పలు అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఐసిఎంఆర్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2025 సంవత్సరానికి 55 వేల కేసులు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన పలు అంశాలను మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చించారు. రాష్ట్రంలో ఎయే ప్రాంతంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయో వైద్య శాఖ అధికారులు నోటిపై చేయాలని మంత్రి ఆదేశించారు. క్యాన్సర్ బాదితుల డేటాను నమోదు చేసుకోవాలన్నారు. క్యాన్సర్ నివారణపై పరిశోదనలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ బాదితులకు మెరుగైన వైద్య సాయంను రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా సేవలను అందించడాన్ని స్వాగతించారు.90 శాతం క్యాన్సర్ రోగాలను రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సేవలలో కవర్ అవుతున్నాయన్నారు. నిమ్స్, ఎంఎన్‌జె క్యాన్సర్ అసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలున్నాయన్నారు. క్యాన్సర్‌ను తోలి దశలో గుర్తించేందుకు అన్ని జిల్లా ప్రభుత్వ అసుపత్రులలో క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లో పాజిటివ్ వచ్చిన బాదితులను గుర్తించి వారిని సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే అసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ అసుపత్రులలో క్యాన్సర్ బాదితుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. నిమ్స్‌లో క్యాన్సర్ చికిత్సలను అందిస్తున్న సమాచారం ప్రజలకు తెలిసేలా క్యాన్సర్ అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండేలా ప్రమోషన్ల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. క్యాన్సర్ బాధితుల వైద్యం కోసం ప్రతి 100 కిలోమీటర్ల పరిధిలో చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ క్యాన్సర్ బాధితులకు అందిస్తున్న పలు సేవలను మంత్రి దామోదర రాజనర్సింహ డాక్టర్ నోరి దత్తాత్రేయులకు వివరించారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం వర్క్ షాపులను ప్రతి మెడికల్ కాలేజీలో నిర్వహించాలని మంత్రి వైద్య శాఖ అధికారులను అదేశించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్నవారిని రేగ్యూలర్‌గా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. తొలి దశలో క్యాన్సర్‌ను గుర్తించేందుకు వైద్యశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రి అధికారులను అదేశించారు.

# సిఆర్‌పిఎఫ్‌ను హడలెత్తిస్తున్న నకిలీ యాప్

**కీలక సమాచారం విద్రోహులకు చేరవేసేందుకు సైబర్ నేరగాళ్ల కుట్ర**

**జాగ్రత్తలు వహించాలని కేంద్ర హోం శాఖ హెచ్చరిక**

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కేంద్ర పారామిలటరీ బలగాలలో అగ్రగామి అయిన సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని నకిలీ యాప్ హడలెత్తిస్తోంది. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కోసం రూపొందించిన అసలు యాప్‌తో పోలివున్న ఈ నకిలీ యాప్ పేరు సంభవ్ అప్లికేషన్ రైటర్. ఈ యాప్ అసలు యాప్ ను పోలి వుండడంతో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తమ రోజువారి కార్యకలాపాల నిర్వహణ సమయంలో కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నకిలీ యాప్‌ను సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఎవరైనా వాడేందుకు ప్రయత్నిస్తే వ్యక్తిగత సమాచారం అడుగుతోందని, దీనివల్ల భద్రతాపరమైన అంశాలు విద్రోహులకు చేరే వీలుందని సిఆర్‌పిఎఫ్ ఐటి విభాగం చెబుతోంది. కాగా ఈ నకిలీ యాప్ వాట్సాప్, యూట్యూబ్ వేదికలపై ప్రచారం అవుతుందని, దీనినే అధికారిక వెబ్‌సైట్‌గా నమ్మిస్తోందని సిఆర్‌పిఎఫ్ ఐటి విభాగం చెబుతోంది. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కొన్నేళ్లుగా నక్సల్స్ ఆపరేషన్లలో పాల్గొంటుండడంతో పాటు విమానాశ్రయాలు, జాతీయ సంస్థలు, ప్రముఖుల భద్రత పర్యవేక్షిస్తున్నాయి. ఈ క్రమంలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది రోజువారి అవసరాలకు అధికారిక వెబ్‌సైట్ సంభవ్ యాయ్ ఎంతగానో దోహదం చేస్తోంది. కాగా అసలు యాప్‌ను రోజువారి కార్యకలాపాలకు వాడే సమయం లో సిఆర్‌పిఎఫ్ సిబ్బందికి వున్నట్లుండి కొన్నిసార్లు నకిలీ యాప్ ప్రత్యక్షమవుతోందని, దీనిని ఉపయోగించాలంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది వ్యక్తిగత ఐడితో పాటు ఏ యూనిట్‌లో పనిచేస్తున్నారనే వివరాలు కోరుతోందని, ఇతర సున్నితమైన వివరాలు అడుగుతోందని సిఆర్‌పిఎఫ్ ఐటి విభాగం చెబుతోంది. వాస్తవానికి ఇవన్నీ దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలు కాగా వీటిని కొందరు సైబర్ నేరగాళ్లు దొంగిలించి విద్రోహుల కు అమ్మేందుకు యత్నిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ అనుమానిస్తోంది. సిఆర్‌పిఎఫ్ విభాగం కోసం సిఆర్‌పిఎఫ్ సంభవ్ యాప్ వుండగా సైబర్ నేర గాళ్లు సంభవ్ అప్లికేషన్ రైటర్ పేరిట నకిలీ యాప్‌ను వాడుకలో తెచ్చారు. ఈ నకిలీ యాప్ కూడా సిఆర్‌పిఎఫ్ అధికారిక యాప్‌లోని అనేక అంశాలను చూపుతోందని హోంశాఖ పరిశీలనలో వెల్లడయ్యింది. నకిలీ యాప్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కేంద్ర హోం శాఖ దీనిని వెంటనే గూగుల్ ప్లే స్టోర్ వంటి ప్లాట్ ఫామ్‌ల నుంచి తొలగించాలని సైబర్ భద్రతా సంస్థలను కోరింది. ఇదే సమయంలో సిఆర్‌పిఎఫ్‌కు సంబంధించిన అన్ని యూనిట్ల అధికారులకు నకిలీ యాప్ విషయంలో జాగ్రత్తలు వహించాలని ఆదేశించింది. తమ తమ యూనిట్లలోని అందరు అధికారులు, సిబ్బందికి నకిలీ యాప్ విషయంలో జాగ్రత్తలు వివరించి వాటిని పాటించేలా చూడాలని కేంద్ర హోం శాఖ కోరింది. నకిలీ యాప్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరూ డౌన్ లోడ్ చేసుకోవద్దని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులోపడి ఎలాంటి సమాచారం వెల్లడించవద్దని కేంద్రం ఆదేశించింది.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బిసిని ఎందుకు ప్రకటించలేదు?

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు




**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా కాంగ్రెస్‌పార్టీ బిసి వ్యక్తిని ఎందుకు ప్రకటించలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాట్లాడారు. ఇండియా కూటమి నేతల సమావేశంలో ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ప్రకటించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చు కానీ దీనిపై ఎవరికి అభ్యంతరం లేదు. అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరుగా ఉందన్నారు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదు. సమతుల్యత ఏమీ పాటించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ రాజకీయాలు, రాహుల్ గాంధీ రాజకీయాలు, ప్రత్యేకంగా కాంగ్రెస్ రాజకీయాలు తెలంగాణ చుట్టే తిరుగుతున్నాయని, నిత్యం కాంగ్రెస్ పార్టీ బిసి జపమే చేస్తుంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఒబిసి అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు. రాహుల్ గాంధీ తానే ఓబిసిల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్ మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బిసి వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బిసి అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ పడిందన్నారు.

# కేంద్రమంత్రి నడ్డాను కలిసిన గువ్వల బాలరాజు

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు బిజెపిలో చేరిన సంగతి తెలిసిందే. ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్‌సైతం నడ్డాను మర్యాదపూర్వకంగా కలిసారు.

# ఎస్సీ గురుకులాలను ఆకస్మిక తనిఖీ చేసిన అలగు వర్షిణి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** రాష్ట్రంలోని పలు ఎస్సి గురుకుల విద్యాసంస్థలను సొసైటీ కార్యదర్శి, ఎస్సి సంక్షేమ శాఖ కమిషనర్ అలగు వర్షిణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిగి, కొడంగల్, మద్దూరు, శంకర్‌పల్లి ప్రాంతాల్లోని గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకట రెడ్డి, జాయింట్ సెక్రటరీ (అకడమిక్) సక్రూ నాయక్, డిప్యూటీ సెక్రెటరీ రజినీ, ఇంజనీర్లు పాల్గొన్నారు. పరిగి గర్ల్స్ జూనియర్ కాలేజీని సందర్శించి అక్కడ విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం, వసతి, బోధన విధానాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ మెనూ పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. రోజువారీగా అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై ఎలాంటి సమస్యలూ లేవని విద్యార్థులు తెలిపారు. అంతేకాకుండా మైక్రో షెడ్యూల్ ( పాఠ్య ప్రణాళిక )వల్ల పోటీ పరీక్షలకు మరింత సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం కలుగుతోందని తమ ఆనందాన్ని సెక్రటరీతో పంచుకున్నారు. కొడంగల్ బాయ్స్ జూనియర్ కాలేజీని సందర్శించారు.కొడంగల్‌లో విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని కార్యదర్శి ప్రకటించారు. శంకర్‌పల్లి (గొలిదొడ్డి విస్తరణ)లో నడుస్తున్న ప్రత్యేక కోచింగ్ సెంటర్‌ను కూడా సెక్రటరీ అలగు వర్షిణి పరిశీలించారు.

# భారత్ ఐటీ, టెలికం రంగాల పితామహుడు రాజీవ్ గాంధీ

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఆగస్టు 19:** భారత ఐటీ, టెలికం రంగాల పితామహుడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా నివాళులు అర్పించారు. భారత్‌లోకి టెక్నాలజీని తీసుకొచ్చిన రాజీవ్ గాంధీని కంప్యూటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారని అన్నారు. 21వ శతాబ్దిలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశానిర్దేశం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. ప్రపంచంతో ఇండియా పోటీపడేలా అడుగులు వేయించారని.

# బాలసదనాల్లో పెద్దఎత్తున ఖాళీలు

## పలు కేటగిరిల్లో 267 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తింపు

### భర్తీకి ప్రతిపాదనలు రూపొందిస్తున్న మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు

**హైదరాబాద్,ఆగస్టు18 ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటైన బాలసదనాలు,జిల్లా స్థాయి శిశు సంరక్షణ యూనిట్లలో పలు కేటగిరీల్లో 267 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలు చెబుతున్నాయి.నవజాత శిశువు మొదలు ఆరేళ్లలోపు ఉన్న చిన్నారుల సంరక్షణలో ఈ గృహాలు కీలక పాత్ర పోషిస్తాయి.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 17 శిశుగృహాలు,బాలసదనాలున్నాయి.వీటితో పాటు రాష్ట్రమహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ కమిషనరేట్ పరిధిలో శిశువిహార్‌ఉంది.మంజూరైన పోసుల్లో దాదాపు 60 శాతానికి పైబడి ఖాళీగా ఉన్నట్లు సమాచారం. పారామెడి ఈ గృహాల్లో మొత్తం 32 మంది వైద్యులు పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం 8 మంది మాత్రమే కొనసాగుతున్నారు.నర్సుల కేటగిరిలో 70 శాతం మేర పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఇవి కాకుండా సూపరింటెండెంట్, మ్యాట్రిన్స్,నైట్ వాచ్‌మెన్ పోస్టులు కూడా పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లా స్థాయి శిశు కేంద్రాల్లో చాలా కేటగిరిల్లో వేకెన్సీ ఉంది.శిశు గృహాల్లో మొత్తం 267 పోస్టులు ఖాళీగా ఉండగా జిల్లా స్థాయి శిశు సంరక్షణ కేంద్రాల్లో 67 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు గణాంకాలు వెల్లడించారు.వీటి భర్తీకి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వ అనుమతి కోసం పంపాలని అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ఎసిబి వలలో తహాశీల్దార్, సర్వేయర్

## పాసుబుక్కులో జెండర్ మార్పుకు లంచం డిమాండ్

### రూ.50 వేలు తీసుకొని మరో లక్ష డిమాండ్‌తో పట్టుబడ్డ అధికారులు

**ఆమనగల్లు, ఆగస్టు19, ప్రభాతవార్త:** ఆమనగల్లు తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. గంటల తరబడిగా చేపట్టిన సోదా, విచారణలో అధికారులు తహాశీల్దార్ చింతకింది లలిత, సర్వేయర్ కోటరవిలు అవినీతికి పాల్పడినట్లు రుజువు కావడంతో ఏసిబి అధికారులు ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.బాధితుని ఫిర్యాదు మేరకు తెలంగాణ ఏసిబి రేంజ్ సిటి2 యూనిట్ అధికారులు ఆమనగల్లు తహాశీల్దార్ కార్యాలయంపై దాడులు చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన దాడులు మధ్యాహ్నం 4గంటల వరకు కొనసాగించారు. ఏసిబి అధికారి తెలిపిన వివరాల ప్రకారం భూమిపాసుపుస్తకంలో జెండర్ సవరణ కొరకు రెండు వారాల క్రితం ఒకవ్యక్తి తహాశీల్దార్ కార్యాలయానికి వచ్చారని, అందుకు గాను తహాశీల్దార్ సిహెచ్ లలిత రూ.50 వేలు లంచం డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ధరణి ఆపరేటర్ ద్వారా ముట్టజెప్పినట్లు తెలిపారు. అట్టి పని పూర్తి కాకపోవడంతో బాధితుడు తిరిగి వారంరోజుల తరువాత కార్యాలయానికి వచ్చి జెండర్ మార్పు గురించి మరోసారి తహాశీల్దార్‌ను అడిగినట్లు ఏసిబి అధికారి తెలిపారు. దీంతో తహాశీల్దార్ మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని సదరు వ్యక్తికి సూచించారన్నారు. బాధితుడు మీసేవలో ప్రయత్నించగా సర్వర్ సమస్య వస్తుందన్న విషయాన్ని తహాశీల్దార్‌కు వివరించాడు. దీంతో మీసేవతోపాటు జెండర్ ప్రక్రియ కూడా మేమే చేస్తామని చెప్పి తహాశీల్దార్ లలిత, సర్వేయర్ కోటరవిలు కలిసి మరో లక్ష రూపాయాలు అదనంగా డిమాండ్ చేశారన్నారు. దీంతో బాధితుడు రెండు వారాల క్రితం ఏసిబి సిటి2 యూనిట్ అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించినట్లు ఏసిబి అధికారి వివరించారు. దీంతో కేసు నమోదు చేసుకుని దాడులు చేసినట్లు ఆయన తెలిపారు.



విచారణలో తహాశీల్దార్ లలిత 50వేలు లంచం తీసుకున్నట్లు, మరో లక్ష అదనంగా డిమాండ్ చేసినట్లు నిర్ధారించుకుని ఇరువురిని అరెస్టు చేసినట్లు ఏసిబి అధికారి వెల్లడించారు.




# మిస్ యూనివర్స్ ఇండియా 'మణిక'

ఈ ఏడాది మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్నారు. జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ 2025 (మిస్ యూనివర్స్ ఇండియా 2025) పోటీల్లో ఆమె గెలుపొందారు. 2024 మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా.. మణికకు కిరీటాన్ని అలంకరించారు. ఈ ఏడాది నవంబర్‌లో థాయ్‌లాండ్‌లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున మణిక ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక ఈ పోటీల్లో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన తాన్య శర్మ ఫస్ట్ రన్నరప్‌గా, మోహక్ ధింగ్రా సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. హరియాణా అమ్మాయి కౌశిక్ మూడో స్థానాన్ని సొంతం చేసుకున్నారు. మిస్ యూనివర్స్ ఇండియా 2025'గా నిలవడంతో మణిక గురించి నెటిజన్‌లు తెగ వెతికేస్తున్నారు. రాజస్థాన్‌లో పుట్టిన ఆమె ప్రస్తుతం ఢిల్లీలో చేరారు. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్. చదువుతున్నారు. క్లాసికల్ డ్యాన్సర్. జాతీయ స్థాయిలో ఎన్నో



ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు సొంతం చేసుకున్నారు. చిత్రలేఖనంలోనూ ప్రావీణ్యం ఉంది. మిస్ యూనివర్స్ రాజస్థాన్ 2024 టైటిల్‌ను కూడా కైవసం చేసుకున్నారు. మణికకు సమాజ సేవ కూడా ఎక్కువే. న్యూరోనోవా అనే సంస్థను స్థాపించారు. న్యూరోలాజికల్ సమస్యలతో బాధపడే వారికి సేవలు అందిస్తారు. మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. మణిక. "నా ప్రయాణం నా స్వస్థలం గంగానగర్ నుంచి వచ్చింది. అక్కడినుంచి ఢిల్లీకి వచ్చి ఈ పోటీకి సిద్ధమయ్యాను. మనపై మనం నమ్మకంతో, ఆత్మవిశ్వాసంతో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. నా విజయం వెనక ఎంతోమంది ఉన్నారు. నాకు సాయం చేస్తూ నన్ను ప్రోత్సహించిన అందరికీ పేరునా కృతజ్ఞతలు" అని తెలిపారు. □

# సాధికారతకు సవ్యసాచులు !



సవిత, సులోచన, గోదావరి

స్వయం సహాయక బృంద సభ్యులుగా.. స్థిరమైన ఉపాధి పొందుతూ, తమ జీవన ప్రమాణాల్ని మెరుగుపరచుకోవడం ద్వారా స్ఫూర్తిగా నిలిచిన మహిళ (లఖ్‌పతి దీదీ)లను ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది కేంద్ర ప్రభుత్వం. కామారెడ్డి జిల్లాకు చెందిన ఈ ముగ్గురూ ఆ జాబితాలో ఉన్నారు. వీళ్ల ప్రత్యేకత ఏంటంటే..

**రూ.40 కోట్ల రుణాలు! -గడ్డం సులోచన**

మాది లింగంపేట మండలం మోతె గ్రామం. ఓం సాయిరాం సంఘంలో 25 ఏళ్ల క్రితం సభ్యత్వం తీసుకున్నాను. చిన్న మొత్తాలతో పొదుపు ప్రారంభించా. స్త్రీనిధి ద్వారా రుణం తీసుకుని వ్యవసాయం అభివృద్ధి చేసుకోవడంతో పాటు పిల్లలను బాగా చదివాను. వాళ్లు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. నేను సంఘానికి నాయకురాలుగా పనిచేస్తూ పొదుపు విలువను అందరికీ వివరించా. రుణాలను సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించా. గ్రామ, మండల సమాఖ్యల అధ్యక్షురాలుగా పనిచేశాను. మండలంలో 22 కేంద్రాలద్వారా 1.30 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడంతో రూ.41 లక్షల కమీషన్ వచ్చింది. ఈ ఏడాది మండలంలో 756 సంఘాలకు 38.99 కోట్ల రుణాలు ఇప్పించాం. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావడం చాలా ఆనందంగా ఉంది.

**నాయకత్వ లక్షణాలతో ముందుకు - గరిగే గోదావరి**

మాది కామారెడ్డి మండలం శాబ్దిపూర్. 1999లో సంఘ సభ్యురాలిగా చేరాను. మొదట్లో చిన్న మొత్తానికీ కష్టమైనా జాగ్రత్తగా పొదుపు చేసుకుంటూ వచ్చా. ఆ తర్వాత బ్యాంకు లింకేజీ నుంచి రుణాలు తీసుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నాను. వచ్చిన లాభాలతో మూడెకరాల భూమి కొనుగోలు చేశాం. పిల్లల్ని చదివించుకుంటున్నాం. 'అమ్మ ఆదర్శ పాఠశాల' ఛైర్మన్‌గా పనిచేసి మౌలిక సదుపాయాలు కల్పించాను. పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు కుట్టేందుకు గ్రామంలో మహిళా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారి కొనుగోలు కేంద్రాలనూ ఏర్పాటు చేయించారు. ఈ ఏడాది ఆరు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయించారు. ఒకప్పటితో పోల్చితే మేమంతా మెరుగైన స్థితిలో ఉన్నాం. ఢిల్లీ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాక నా బాధ్యత మరింత పెరిగిందనిపిస్తోంది.

**50 మందికి ఉపాధి చూపుతోంది! -బొందుగుల సవిత**

బీర్కూర్‌లోని లక్ష్మీగణపతి మహిళా సంఘం మాది. 2014లో సభ్యత్వం తీసుకున్నా. టైలరింగ్ చేస్తూ వచ్చిన మొత్తంలోంచి కొద్దికొద్దిగా జమ చేసుకున్నా. ఆ తర్వాత బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్నా. టైలరింగ్ కేంద్రం, నా భర్త వడ్రంగి దుకాణం పెట్టడానికి రుణాన్ని సద్వినియోగం చేసుకున్నాను. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం కుట్టిచ్చే పనిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. మా మండలంలో ఆ పని నాకు వచ్చింది. 50 మందికి ఉచితంగా ఉపాధి దుస్తులు కుట్టడం నేర్పించి వారికి చూపించాను.

ఆ తర్వాత మండలం మొత్తం పాఠశాలల్లో దుస్తులు కాంట్రాక్ట్ నాకే ఇచ్చారు. ఒక్కో డ్రెస్సుకు ప్రభుత్వం రూ.75 వరకు ఇస్తుంది. అయితే ఈ యూనిఫాం కుట్టడాన్ని లాభాపేక్షతో కాకుండా సేవాభావంతో చేస్తున్నా. నా పొదుపు అలవాటు ఢిల్లీ వరకూ తీసుకువెళ్తుందని ఎప్పుడూ ఊహించలేదు. □

# సరైన పద్ధతిలో పండ్ల శుభ్రత

వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేయాలి.. ఆరోగ్యానికి పండ్లు ఎంతో మంచిది. పుచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం. పండ్లు శుభ్రం చేస్తున్నారా.. ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.

మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి. స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగి పోతుంది. పైవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే. □



**చెలి చిట్కా**

గులాబ్ జామ్ చేసినప్పుడు చక్కెర ఎక్కువగా మిగిలితే అందులో వేయించిన గోధమరవ్వ వేసి వుడికించి హల్వా చేసుకోవచ్చు. □

# ఆఫీసులో ఐకమత్యం ఉందా !



ఐకమత్యమే మహాబలం.. చిన్నపప్పుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్తుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా? కొందరి తీరు నచ్చదు. ఇంకొన్నిసార్లన మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు. స్నేహితులున్నా.. కనిపించని పోటీ. నేనూ మెప్పు పొందాలనే తత్వం.. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా మాన ముఖం అనుకుంటేనే విజయం. అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎద్దులూ కల్గి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారవుతాయి. ఆఫీసులోనూ అంతే! కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకకరికి నమ్మకం తప్పనిసరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పైఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళలో తోడుండేవారే ఉండరు. ఇల్లంతా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసే చోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది. □

# హాయిగా నవ్వేస్తే పోలా?

నవ్వు నాలుగు విధాల చేటు అంటూ ఆడపిల్లల నవ్వులపైనా ఆంక్షలు విధించే ఆనాటి రోజులు కావివి. నవ్వడమే యోగం, భోగం అంటూ వైద్యులు సూచిస్తోన్న సందర్భాలే ఇప్పుడన్నీ. ఇదే విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీలో ప్రచురితమైన అధ్యయనంతో పాటు మేరీ ల్యాండ్, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయాలు చేసిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వివరాల ప్రకారం నవ్వు మవ్వు మహిళల్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్), ఎపినెఫ్రైన్ (ఆందోళన హార్మోన్) స్థాయిలను తగ్గిస్తుంది. హృదయ నాళాల పనితీరునీ మెరుగుపరుస్తుంది. ఒంట్లో ఇమ్యునోగ్లోబులిన్ ఎ(ఐజిఎ) స్థాయిలను పెంచి అంటువ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది. డిప్రెషన్‌తో బాధపడుతున్న మహిళల్లో ఆ లక్షణాలనూ తగ్గించ గలదట. నిద్రలేమితో బాధపడుతున్న స్త్రీలతో గాఢనిద్రకు సాయపడుతుందట. అంతేకాదు, నవ్వు థెరపీలా పనిచేసి మెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తుందట. మరి ఇన్ని ప్రయోజనాలున్నాయని తెలిశాక నవ్వకపోతే ఎలా? □



# వార్డ్‌రోబ్ సువాసనభరితంగా !

దుస్తులు అమర్చే వార్డ్‌బోబ్ ఎప్పుడూ మూసే ఉండడం వల్ల ఒక్కోసారి అందులో నుంచి అదో రకమైన వాసన వస్తుంటుంది. అలా జరగకుండా ఉండాలంటే ఈ చిట్కాలు ప్రయత్నించమచ్చంటున్నారు నిపుణులు.

✦ వార్డ్‌రోబ్ ఎప్పుడూ తాజాగా, పరిమళభరితంగా ఉండాలంటే లావెండర్, జెరానియం.. వంటి అత్యవసర నూనెలినటిన అరల మూలల్లో ఖాళీల్లో స్ప్రే చేయాలి.

✦ ఓ చిన్న గంధపు చెక్కను వార్డ్‌రోబ్ మూలలో ఉంచడం వల్ల కూడా అందులోంచి పరిమళాలు వెదజల్లేలా చేయచ్చు.

✦ సహజ పదార్థాలతో తయారు చేసిన సబ్బుల్ని ఒక సన్నటి కటన్ క్లాత్‌లో చుట్టి వార్డ్‌రోబ్ మూలల్లో అమర్చాలి. తద్వారా ఈ సబ్బుల నుంచి వెదజల్లే పరిమళాలు అల్మరా అంతా పరచుకుంటాయి. ✦ చిన్న చిన్న రంధ్రాలున్న ఒక జార్‌లో కొన్ని కాఫీ గింజల్ని పోసి.. ఆ జార్‌ని వార్డ్‌రోబ్ లో అమర్చినా అందులోని దుర్వాసనలు తొలగిపోయి.. క్లోజెట్ పరిమళభరితంగా మారుతుంది. ✦ అలాగే సహజ పదార్థాలతో మూలికలతో తయారు చేసిన పరిమళభరిత శాషేలను కూడా వార్డ్‌రోబ్‌లో ఉంచవచ్చు. □



# పోషకాలు పోని మైనం కాగితాలు

వంటంతా అయిపోయిన తర్వాత వాటిని వేరే పాత్రల్లోకి మార్చి.. వేడి చల్లారకుండా ఉండేందుకు ̄పైన మూతలు పెడతాం. ఫ్రిజ్‌లో దాచాలంటే కవర్లలో చుడతాం. ఈ మధ్యకాలంలో సిల్వర్‌ఫాయిల్ కాగితాలని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పదార్థాలకు గాలి ఆడక రుచినీ, పోషకాలనీ కోల్పోతాయి. బదులుగా ఫ్రిజ్‌లో కాయగూరలని కూరగిన్నెలని ఉంచడానికి మైనం కాగితాలు బీక్స్ వాక్స్ పేపర్స్ అందుబాటు లోకి వచ్చాయి. ఈ కాగితాల వల్ల పదార్థాలు తాజాదనం కోల్పోకుండా ఉంటాయి. ఈ కాగితాలని శుభ్రం చేసి మళ్లీమళ్లీ వాడుకోవచ్చు. సిల్వర్ ఫాయిల్‌లా కాకుండా ఇవి త్వరగా నేలలో కలిసిపోయి పర్యావరణ చిక్కులు లేకుండా చేస్తాయి. □





# కైకేయికి సుమంత్రుడి హితబోధ



శ్రీరాముడి వనవాసం, భరతుడి పట్టాభిషేకం-అనే వరాలను కోరింది కైకేయి. అవి తప్ప మరేదైనా కోరమని దశరథుడు ప్రాధేయపడినా పట్టు వీడలేదామె. అప్పుడు దశరథుని రథసారథి సుమంత్రుడు కలగజేసుకుని- అమ్మా! దశరథుడు మీకు పతీశ్వరుడే కాదు, మా అందరికీ ఆయన ప్రభువు. ఆయనను లక్ష్యపెట్టక.. అలాంటి వరాలను దక్కించుకువాలన్న మొండి పట్టుదల సబబు కాదమ్మా. ఇక్ష్వాకు వంశ సంప్రదాయం ప్రకారం రాజపుత్రుల్లో మొదటివారికే పట్టాభిషేకం జరగాలి. కానీ మీరు ఆ ఆచారాన్ని పట్టించుకోవడంలేదు. రాముణ్ణి అడవులకు పంపడం సరికాదు తల్లీ! మీకింలాంటి పంతం, పట్టుదల మీ మాతృమూర్తి నుంచే వచ్చిందని నా అనుభవం చెబుతోంది. ఒక గంధర్వ యోగి మీ తండ్రికి ఇచ్చిన వర ప్రభావం వల్ల కేకయ మహారాజు ఏ ప్రాణుల అరుపులు విన్నా.. వాటికి అర్థం ఏమిటో తెలుసుకోగలడు. ఒకసారి ఆయన శయన మందిరంలో ఉండగా..పక్షుల కువకువల్లోని భావం గ్రహించి నవ్వుకున్నారాయన. అది చూసిన మీ మాతృమూర్తి తననే గేలిచేస్తున్నాడనుకుని, కారణం అడగ్గా.. ఇదొక రహస్యం. ఎవరికీ చెప్పకూడదు. చెబితే మరణిస్తానన్న షరతు ఉంది అంటూ బదులిచ్చారు. ఆమె మరింత అసహనంతో తమరైమై తేనేం.. అదేంటో తెలియాల్సిందే అంది. దాంతో కేకయ మహారాజు తనకు వరమిచ్చిన గంధర్వ యోగిని సలహా అడిగాడు. చెబితే చనిపోతావని బదులివ్వడంతో, ఆ రహస్యాన్ని తనలోనే దాచుకున్నాడు. తర్వాత కూడా ఆయన హాయిగా జీవించాడు., కానీ మీ మాతృమూర్తికి మాత్రం అంత్యకాలం సమీపించింది. మీరు కూడా అలాంటి తప్పే చేస్తున్నారు. పుత్రులకు తండ్రుల లక్షణాలు, కుమార్తెలకి తల్లుల లక్షణాలు అబ్బుతాయన్నది లోకోక్తి. మీ విషయంలో అదే జరిగినట్లుంది. దయచేసి అలా కోరకండి, విజ్ఞతతో వ్యవహరించండి. మహారాజు చెప్పిన మాటను పాటించి..రాజ్యానికి, ప్రజలకు మేలు చేయండి అంటూ హితబోధ చేశాడు. కానీ కైకేయి వినలేదు. తన పంతమే నెగ్గించుకుంది. □

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి మునగ చపాతి



ఆరోగ్యానికి మంచిదని మునక్కాడలు లేదా మునగాకుతో చారు చేస్తే.. పిల్లలు ససేమిరా తినరు. ఆ ఆకును పిండిలో కలిపి..చపాతి చేశారనుకోండి. వంక పెట్టకుండా తినేస్తారు. మునగ చపాతి ఎలా చేయాలంటే.. మునక్కాడలను ముక్కలు కోసం, ఉడికించి, పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. గుజ్జును ఉంచి, పిప్పిని తీసేయాలి. ఇందులో కప్పు గోధుమపిండి, అరకప్పు వేయించిన మునగాకు, రెండు చెంచాల కొత్తిమీర, చెంచా నూనె వేసి బాగా కలపాలి. దానికి కారం, ఉప్పు, పసుపు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, వేయించిన నువ్వులు జతచేయాలి. గుజ్జులో ఉన్న తడి సరిపోలేదంటే.. కొన్ని నీళ్లు చిలకరిస్తూ కలిపి పక్కన ఉంచాలి. అరగంట నాననిచ్చి చపాతీలు ఒత్తుకుని పెనం మీద నూనె లేదా నెయ్యితో కాల్చుకోవాలి. అంతే.. నోరూరించే మునగ చపాతీలు రెడీ. మునగలో ఐరన్, పొటాషియం, జింక్.. ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు అనేకం ఉన్నాయి. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రుచి మాత్రమే కాదు..కాకుండా ఇంత మేలు చేస్తుంది కనుక. మీరూ ప్రయత్నించండి. □

# తెల్లజుట్టును దాచేద్దాం !

తెల్లజుట్టు.. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఎదుర్కొంటున్న సమస్య ఇది. అయితే నెరిసిన జుట్టు కనిపించకుండా హెయిర్ డై వేసుకోవడం, హెన్నా పెట్టుకోవడం.. వంటి తాత్కాలిక చిట్కాలు పాటిస్తారు కొందరు. నిజానికి ఈ పద్ధతిని అనుసరించడానికి కాస్త సమయం పడుతుంది. మరి, తక్షణమే తెల్లజుట్టును దాచేసి నల్లగా కనిపించేలా చేయాలంటే.. ఈ సింపుల్ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.

◆ తెల్ల జుట్టును తక్షణమే నల్లగా మార్చుకోవాలంటే. రూట్ టచప్ స్ప్రేలు/ పౌడర్లు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకుంటే సరిపోతుంది. క్షణాల్లో జుట్టు నల్లబడుతుంది. జుట్టు రంగును బట్టి వివిధ షేడ్స్‌లో లభించే ఇవి. తలస్నానం చేసే వరకు రంగు వెలిసిపోకుండా కాపాడతాయి!

◆ బయట దొరికే హెయిర్ మస్కారా, కన్సీలర్ స్టిక్స్‌తో సైతం నెరిసిన జుట్టును తిరిగి నల్లగా మార్చుకోవచ్చంటున్నారు నిపుణులు. ..



◆ కొంతమందికి అప్పుడప్పుడే జుట్టు నెరిసిపోవడం మొదలవుతుంది. అలాంటి వారిలో ఈ మార్పు కుదుళ్ల వద్ద ఎక్కువగా గమనించవచ్చు. ఇలాంటి వారు సహజసిద్ధంగా తెల్లజుట్టును దాచుకోవాలంటే. వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించవచ్చు నిపుణులు. ముఖ్యంగా మెస్సీ బన్స్, బ్రెయిడ్ బ్రెస్, టెక్చర్డ్ స్టైల్స్.. కట్టు వేసుకుంటే కుదుళ్లు, ఆ భాగంలో నెరిసిన జుట్టు తక్కువగా బయటికి కనిపించే ఆస్కారం ఉంటుందట! ◆జుట్టుకు అదనపు హంగులద్దేందుకు ప్రస్తుతం వివిధ రకాల హెయిర్ ఫ్లెయిర్స్ దొరుకుతున్నాయి. ఆర్టిఫిషియల్ పువ్వులు, తీగలు, ముత్యాలు.. సాధారణంగా వీటిని ఉపయోగిస్తే ఇవి హెయిర్ బ్యాండ్‌గా, ఫ్లక్కర్ మాదిరిగా, బాన్ చుట్టూ, వదులైన హెయిర్‌స్టైల్ వేసుకున్నప్పుడు అక్కడ అమర్చుకునేలా.. ఇలా ఎలాగైనా జుట్టును స్టైలింగ్ చేసుకోవచ్చు. అందు అందాన్ని ఇనుమడింపజేసుకోవడంతో పాటు వీటి మాటున తెల్లజుట్టునూ దాచేయచ్చు. ◆ ఐషాడో, ఐబ్రో పౌడర్‌తో కూడా నెరిసిన జుట్టును దాచేయచ్చంటున్నారు నిపుణులు. జుట్టు రంగులో కలిసిపోయే షేడ్ని ఏంచుకొని.. బ్రష్ సహాయంతో కుదుళ్లు, జుట్టుపై అప్లై చేసినా ఫలితం ఉంటుంది. ◆ జుట్టు రంగుల్ని బట్టి ఆయా షేడ్స్‌లోనూ హెయిర్ స్ప్రేలు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించినా తక్షణమే తెల్లజుట్టును దాచేయచ్చు. తదుపరి షాంపూ చేసుకునే వరకు ఈ రంగు నిలిచి ఉంటుందంటున్నారు నిపుణులు. □

# 'మురళీనాయక్' పాత్ర పోషించడం నా అదృష్టం



**తెలుగు** సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇది దేశం గర్వపడే సినిమా అవుతుందిఖ అన్నారు హీరో గౌతమ్ కృష్ణ. విషాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై గౌతమ్ కృష్ణ కథానాయకుడిగా కే సురేష్ బాబు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్ లో ఈ సినిమాని అనౌన్స్ చేశారు.

ప్రెస్ మీట్ లో హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ,జై భారత్ జై మురళి నాయక్. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. ఇది ఒక రియల్ హీరో కథ. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఇప్పటివరకు ఒక్క తెలుగు సైనికుడు మీద కూడా బయోపిక్ రాలేదు. తెలుగు సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. నా గత సినిమా సోలో బాయ్ రిలీజ్ అయినప్పుడు మురళి నాయక్ ఫ్యామిలీని పిలిచి వారితో మాట్లాడడం జరిగింది. వారితో మాట్లాడుతున్నప్పుడు మురళి నాయక్ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను.

మురళి భారత సైన్యానికి సేవలందించాలనే కళ లక్ష్యంతో ఆర్మీలో చేరారు. మురళి నాయక్ లాంటి ఎంతోమంది సైనికులు బోర్డర్లో పోరాటం చేయడం వల్లే మనం ఇక్కడ మనం ఆనందంగా ఉండగలుగుతున్నాం. మురళి కథ ప్రపంచానికి తెలియాలి. ఆపరేషన్ సింధూరం మన దేశ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయం. అలాంటి ఒక వార్ లో పాల్గొని వీరమరణం పొందిన మురళి నాయక్ కథ ప్రపంచానికి తెలియాలి. ఇంత పవర్ఫుల్ సబ్జెక్టు నాకు చెప్పే అవకాశం రావడం నా అదృష్టం. మురళి పేరెంట్స్ ని కలిసాము. వారు ఏమి ఆలోచించకుండానే కచ్చితంగా మీరు ఈ కథని చెయ్యండి అని చెప్పారు. మాకు ఎలాంటి ఆశ లేదు. మా అబ్బాయి జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూపించండి. ఈ దేశానికి పరిచయం చేయించండని చెప్పారు. మురళి గురించి తెలిసింది ఒక్క శాతమే. ఆయన కథను చెబుతుంటే నాకు కన్నీళ్లు ఆగలేదు. అలాంటి గ్రేట్ స్టోరీ ని ప్రెజెంట్ చేయాలని మేము అనుకుంటున్నామ. దానికి మీ ప్రతి ఒక్కరు సపోర్టు కావాలి. ఇది నార్మల్ సబ్జెక్ట్ కాదు. మురళి నాయక్ రియల్ హీరో ఈ సినిమాని గ్రాండ్ స్కేల్లో తీయడానికి ముఖ్య కారణం నిర్మాత కె సురేష్ బాబు . మురళి నాయక్ నార్మల్ పర్సన్ కాదు. ఆయన సినిమా కూడా మామూలుగా ఉండకూడదు.

చాలా అద్భుతంగా ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో తీయడానికి పూర్తి సహకారం ఉంటుందని సురేష్ బాబు గారు ముందుకు వచ్చారు. అందుకు ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సినిమాలు చాలా బిగ్ అండ్ గ్రాండ్ స్కేల్లో నిర్మిస్తున్నారు. మురళి నాయక్ పేరెంట్స్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది ఒక కేవలం సినిమా మాత్రమే కాదు. దేశం గర్వపడే ఒక ఎమోషన్.

నిర్మాత కే సురేష్ బాబు మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. ఇది సినిమా కంటే ఇండియన్ ఎమోషన్. మురళి నాయక్ జీవితం అందరికీ ఇన్స్పిరేషన్. ఆయన దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ఈ కథ, ఈ సినిమా అందరూ గర్వపడేలా ఉంటుంది. మురళి నాయక్ జీవితాన్ని తనపైకి అద్భుతంగా తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నాం. పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమాని నిర్మిస్తున్నాం.మురళి నాయక్ తండ్రి మాట్లాడుతూ, భారత్ మాతాకీ జై, మురళి ఆపరేషన్ సింధూర్లో విరోచితంగా పోరాడారు. గౌతమ్ బాబు మురళి గురించి మంచి మూవీ తీయాలి. భారతీయులందరికీ గుండెల్లో నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తీయడానికి మురళి నాయక్ తల్లిదండ్రులుగా మేము అంగీకరిస్తున్నాము. మురళి పాత్రలో గౌతం బాబుని చూడడం మురళి తల్లిదండ్రులుగా మేము చాలా సంతోషపడుతున్నాం.

ఈ సినిమా పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నాను. జైహింద్ మురళి నాయక్ తల్లి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మురళి ఆర్మీలో జాయిన్ కావాలని కలలు కన్నాడు. భారత్ కి సేవ చేయాలని వెళ్ళాడు. చచ్చినా బ్రతికిన అక్కడే అనుకున్నాడు. తల్లిదండ్రులుగా మేము కూడా తనకి సపోర్ట్ చేశాము. గౌతమ్ కూడా నాకు కొడుకు లాంటి వాడే. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

# కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్



**ప్రతిష్టాత్మక** పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఎన్నడూ చూడని కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ పెద్దిలో నెవర్ బిఫోర్ లుక్‌తో మెస్మరైజ్ చేయడానికి రెడీ అయ్యారు. టాప్ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ కోసం స్పెషల్ కేర్ తీసుకొని సరికొత్త లుక్ లో ప్రెజంట్ చేయబోతున్నారు. రామ్ చరణ్ స్టైల్, స్వాగ్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేయనున్నారు.

రీసెంట్ గా స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు మార్చి 27, 2026న ఈ చిత్రం విడుదల కానుంది.

# 'అర్జున్‌చక్రవర్తి'లాంటి సినిమా ఇంతవరకు రాలేదు



**సినిమా** ఖచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది: నిర్మాత శ్రీని గుబ్బల

విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత శ్రీని గుబ్బల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మీ నేపథ్యం గురించి?**

మాది వెస్ట్ గోదావరి తణుకు. మా నాన్న గుబ్బల రామారావు సోషల్ వర్కర్. నేను యుఎస్ వెళ్లి 18 ఏళ్ళు అవుతుంది. నాకు మొదటి నుంచి క్రియేటివిటీ పై ఆసక్తి ఉంది. మేం సాఫ్ట్వేర్ లో కూడా క్రియేటివ్ వర్క్ చేస్తుంటాం. క్రియేటివిటీ మీద ఇష్టం డెవలప్ అవుతూ అలా సినిమాల్లోకి రావడం జరిగింది.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

మా కజిన్ ద్వారా డైరెక్టర్ విక్రాంత్ పరిచయమయ్యారు. ఆయన చెప్పిన కథ చాలా నచ్చింది. ఒక ఆరు నెలలు ట్రావెల్ అయిన తర్వాత ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయాలనుకుని నిర్ణయించుకున్నాం. డైరెక్టర్ కి క్రియేటివ్ సైడ్ పూర్తిగా ఫ్రీహ్యాండ్ ఇచ్చాం.

**మీ తొలి సినిమాని స్పోర్ట్స్ డ్రామాగా తీసుకోవడానికి కారణం?**

క్రియేటివ్‌గా ఏదైనా కొత్తగా చేస్తున్నప్పుడు ఆ ఆనందం వేరుగా ఉంటుంది. కబడ్డీ బ్యాక్ డ్రాప్ లో ఇప్పటివరకు కొన్ని కథలు వచ్చాయి. అయితే ఈ సినిమాలో చూపిస్తున్నంత సీరియస్ గా ఇప్పటివరకు సినిమా రాలేదు. కచ్చితంగా ఒక బెంచ్ మార్క్ మూవీ అవుతుందని చాలెంజ్‌గా తీసుకుని సినిమా చేశాం.

**అర్జున్ చక్రవర్తి కథ గురించి చెప్పండి?**

నల్గొండలో కబడ్డీ ప్లేయర్ నాగులయ్య. అతనిని అర్జున్ అని కూడా పిలుస్తారు. ఆయన అద్భుతమైన ప్లేయర్. ఆయన జీవితంలో ట్రూ ఈవెంట్స్ 60, 40 ఫిక్షన్ తో ఈ కథని చేయడం జరిగింది.

# యూనివర్సిటీ పేపర్ లీక్ 22న రిలీజ్



**ఆగస్టు 22** న రిలీజ్ అవుతోన్న ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమాలో అద్భుతమైన ఎమోషన్స్ వున్నాయి.. ప్రముఖ హాస్య నటులు పద్మశ్రీ బ్రహ్మానందంహాయిగా తలరా స్నానంచేసి నేత చీర కట్టుకున్న స్త్రీలా ఉన్న సినిమా యూనివర్సిటీ పేపర్ లీకేజ్.. అందరం చూడాల్సిన సినిమా.. ప్రముఖ హాస్య నటులుపద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ, నలభై సంవత్సరాలనుండి నాకు తెలిసిన నారాయణ మూర్తి నిరంతరం ప్రజలు, ప్రజలు అందునా పేదవాళ్లు పేదవాళ్లు.వారు పడుతున్న కష్టాలు వారు పడుతున్న భాధలు.. నటుడుగా నటించడం కాకుండా ఒక మెసేజ్ అనేది ప్రపంచానికి ఇవ్వాలి అనేటటువంటి వ్యక్తి నారాయణ మూర్తి. నేను థియేటర్ లో ప్రివ్యూ లు చూసి చాలాకాలం అయ్యింది. ఈ సినిమా ఎందుకు చూడాలి అనుకున్నాను అంటేదర్శకుడు వేరు నిర్మాతవేరు టెక్నీషియన్స్ వేరు. ఆ 24శాఖల పని అంతా అవన్నికూడా ఒక్కడే కాడి మోసి తాను చెప్పాలనుకున్నది అద్భుతంగా సినిమా తీసి చూపించాలనుకుంటాడు ఎందుకు అంటే అది మీకోసం ప్రజలకోసం పేద ప్రజలకోసం . ఈ సినిమా చూస్తున్నంతసేపు నాకు అనిపించింది ఇందులో అద్భుతమైన ఎమోషన్ వుంది. తండ్రి కొడుకు, తండ్రి కూతురు.. ఆ తండ్రి చదివించి చదివించి ఆ తండ్రి చేసిన త్యాగం, అలాగే ఆ కొడుకు తండ్రి కోసం చేసిన త్యాగం ఇలాంటి ఎమోషన్స్ అన్నిటినీ ఒకచోటకు తీసుకొచ్చి, ఎంత దారుణంగా హ్యూమన్ ఎమోషన్ తో ఈ సొసైటీ ఆడుకుంటుందో చెప్పే ప్రయత్నం నారాయణ మూర్తి చేశారు.అవినీతి బంధుప్రీతి అలుముకున్న చీకటి బజారు అలుముకున్న ఈదేశం ఎటు దిగజారు అన్నాడు శ్రీ శ్రీ. 50 ఏళ్ల కిందట మాట అది. దాన్ని ఈరోజు మాములు మనుషులకు కూడా అందుబాటులో ఉండాలి అని కష్టపడి కష్టపడి సినిమా తీసాడు తనకోసం కాదు మీకోసం. తన ఈ చొక్కా ఈ ప్యాంట్ అదే అతని జీవితం. అది మీకు అంకితం..ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ:తెలుగు చలన చిత్ర పరిసరాల్లో ఒక కస్తూరి శివరావు గారు ఎరా చూసాము రమణారెడ్డి గారు రేలంగి ఎరా చూసాము అల్లు రామలింగయ్య ఎరా చూసాము పద్మనాభం, రాజబాబు గార్ల ఎరా చూసాము ఇపుడు బ్రహ్మానందం ఎరా చూస్తున్నాము. ఆయన మహానటుడు మహా జ్ఞాని. అన్నింటిని మించి మాస్టరు. అందుకే నా పేపర్ లీకేజ్ సినిమా లోగోను ఆయనచే ఆవిష్కరింపచేసుకొని సినిమా రెడీ అయిన తరువాత ఆయనను కలసి ఈ సినిమా చూసి నాలుగు మాటలు చెప్పాలని విజ్ఞప్తి చేశాను. ఇంత బిజీలో కూడా యూనివర్సిటీ సినిమా చూసి నన్ను ఆశీర్వదించి నాపై ప్రేమను చూపిస్తున్న బ్రహ్మానందంకి మీ అందరి సమక్షంలో శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఆగస్టు 22 న రిలీజ్ చేస్తున్నాను మీరు చూడండి ఏమాత్రం బాగున్నా ఆదరించండి. మరిన్ని సినిమాలు తీసే శక్తిని ప్రసాదించండి అని అన్నారు.

నటీనటులు : ఆర్. నారాయణ మూర్తి, వైఎస్ కృష్ణేశ్వర్ రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్, పాటలు గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ.మోటపలుకులు రమేష్,ఎడిటింగ్ మాలిక్‌కెమెరా బాబూరావు దాస్‌కథస్క్రీన్ ప్లే మాటలు సంగీతం దర్శకత్వం నిర్మాత ఆర్. నారాయణ మూర్తి

# 'లవ్‌యూ రా' ఘనంగా ఆడియో లాంచ్



సముద్రాల సినీ క్రియేషన్స్ బ్యానర్ మీద చిన్ను హీరోగా, గీతికా రతన్ హీరోయిన్‌గా సముద్రాల మంత్రయ్య బాబు, కొన్నిపాటి శ్రీనాథ్ ప్రజాపతి నిర్మాతలుగా రానున్న చిత్రం లవ్ యూ రా. ఈ మూవీకి ప్రసాద్ ఏలూరి దర్శకత్వం వహించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన ఈవెంట్‌ను సోమవారం (ఆగస్ట్ 18) నాడు నిర్వహించారు. ఈ క్రమంలో 'ఏ మాయ చేశావే పిల్లా' 'వాట్సప్ బేబీ'యూత్ అబ్బా మేమ్ము,'దైవాన్నే అడగాల్తా అనే పాటలను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లోహీరో చిన్ను మాట్లాడుతూ,లవ్ యూ రానాకు మొదటి చిత్రం. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో మా వెన్నంటే నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రసాద్ గ నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చారు. 'లవ్‌యూ రా'ఆద్యంతం అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఉంటుంది. గీతిక పాత్రకు ప్రాణం పోశారు. కృష్ణ సాయి కారెక్టర్ అందరినీ నవ్విస్తుంది. చంద్ర శేఖర్ పాత్ర చాలా బాగా వచ్చింది. మా చిత్రంలో హారర్, కామెడీ, లవ్ ఇలా అన్ని అంశాలుంటాయి. ఈశ్వర్‌మాకు మంచి పాటలు ఇచ్చారు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. మీడియా సపోర్ట్ ఉంటేనే మాలాంటి వాళ్లు ఆడియెన్స్ వరకు చేరుకుంటాం. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ,లవ్ యూ రా చిత్రం సెప్టెంబర్ 5న రాబోతోంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. శ్రీనాథ్ చెప్పినట్టుగా ఈ మూవీ వందకు రెండొందల శాతం సక్సెస్ అవుతుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు. హీరోయిన్ గీతిక మాట్లాడుతూ,లవ్‌యూ రా టీం అంతా కలిసి ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మా మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నిర్మాత శ్రీనాథ్ ప్రజాపతి మాట్లాడుతూ, లవ్ యూ రా సినిమాను నేను చూశాను. నాకు చాలా నచ్చింది. అందుకే ఈ మూవీతో అసోసియేట్ అయ్యాను. ఎక్కడా కూడా కొత్త వాళ్లు ఈ మూవీని చేసినట్టుగా అనిపించదు. ఈ మూవీ కచ్చితంగా అందరినీ ఆకట్టుకుంటుంది. నేచర్‌లో తీసిన నేచురల్ మూవీ అని అన్నారు.

దర్శకుడు ప్రసాద్ ఏలూరి మాట్లాడుతూ, 'లవ్ యూ రా ' మా మూవీని చూసి మెచ్చుకున్న డిస్ట్రిబ్యూటర్ దయానంద్‌కి థాంక్స్. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. నాకు రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా స్ఫూర్తి. చిన్న చిత్రాల్ని కూడా మీడియా ఎంకరేజ్ చేస్తూనే ఉంటుంది. మా మూవీని మీడియా ప్రమోట్ చేయాలని, ఆడియెన్స్ వరకు రీచ్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.నటుడు కృష్ణ సాయి మాట్లాడుతూ,'లవ్ యూ రా'చిత్రం అందరినీ నవ్వించేలా ఉంటుంది. మా దర్శకుడు ఈ చిత్రం గురించి చాలా కష్టపడ్డారు. మా హీరో చిన్ను, హీరోయిన్ గీతిక చక్కగా నటించారు. మా సినిమాను సక్సెస్ చేయాలని ఆడియెన్స్‌ను కోరుకుంటున్నాను అని అన్నారు.

# అక్టోబర్10న శశివదనే : విడుదల



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ బ్యానర్ల మీద అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల నిర్మించినచిత్రం'శశివదనే' . ఈమూవీకి సాయి మోహన్ ఉబ్బనదర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఫీల్ గుడ్ వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కించిన 'శశివదనే' చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు సోమవారం నాడు ప్రకటించారు.'శశివదనే' చిత్రాన్ని దసరా సీజన్‌లో అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నట్టుగా నిర్మాతలు ప్రకటించారు. ఓ అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్, మ్యూజిక్ ఎంత ప్రాముఖ్యం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సినపని లేదు. శశివదనే మూవీని మేకర్స్ ఓ దృశ్యకావ్యంగా మలిచారు. ఈ సినిమాకు అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం మేజర్ అస్సెట్ కానుంది. రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన ఈ చిత్రంలో శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు నటించారు. అక్టోబర్ 10న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. నటీనటులు : రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్, శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు. సాంకేతిక బృందంబ్యానర్ : ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్, సమర్పణ : గౌరీ నాయుడు, నిర్మాతలు : అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల, దర్శకుడు : సాయి మోహన్ ఉబ్బన, సంగీత దర్శకుడు : శరవణ వాసుదేవన్, నేపథ్య సంగీతం :అనుదీప్ దేవ్, కెమెరామెన్ :శ్రీ సాయికుమార్ దారా, ఎడిటర్ : గ్యారీ బీహెచ్, కాస్ట్యూమ్ డిజైనర్ :గౌరీ నాయుడు, పీఆర్వో : ఫణి, నాయుడు (బియాండ్ మీడియా) మార్కెటింగ్ : విష్ణు తేజ పుట్టా (క్రాస్ క్లిక్ మార్కెటింగ్ .

# 'లిటిల్ హార్ట్స్' ఈవెంట్‌లో అనిల్ రావిపూడి



.టీనేజ్ లైఫ్ లోని ఫన్నీ ఇన్సిడెంట్స్ ను"లిటిల్ హార్ట్స్" మూవీలో లైవ్‌లీగా చూపించారు టీజర్ రిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి..90 మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ మౌళి తనుజ్, అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. 90 మిడిల్ క్లాస్ బయోపిక్ ఫేమ్ డైరెక్టర్ ఆదిత్యహాసన్"లిటిల్ హార్ట్స్"మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టీజర్ ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈటీవీ విన్ నుంచి నితిన్ మాట్లాడుతూ అనగనగా, ఎయిర్, కనకమహాలక్ష్మి హ్యాట్రిక్ సక్సెస్ తర్వాత ఈటీవీ విన్ నుంచి వస్తున్నచిత్రమిది. థియేటర్స్ లోమీరుఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. థియేటర్స్ లో ఒకసారి చూస్తే మళ్లీ చూడాలని అనుకుంటారు. "లిటిల్ హార్ట్స్" ను థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్న బన్నీవాస్, వంశీ నందిపాటి కి థ్యాంక్స్ అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ "లిటిల్ హార్ట్స్" టీమ్ అందరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. ఒక మంచి మూవీ చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆదరించండి అన్నారు. డైరెక్టర్ సాయిమార్తాండ్ మాట్లాడుతూ 2గంటల 3 నిమిషాల సినిమా చాలా బాగా వచ్చింది. థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. మంచి ప్రయత్నం చేశామని నమ్మకంతో మేమంతా ఉన్నాం. అన్నారు. నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ "లిటిల్ హార్ట్స్"" ఈ సినిమాలో నాకొక కొత్త తరహా క్యారెక్టర్ లో నటించే అవకాశం దక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను తప్పకుండా చూడాలని కోరుతున్నాననిఅన్నారు. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ, మా "లిటిల్ హార్ట్స్" సినిమా టీజర్ లాంఛ్ చేసేందుకు వచ్చిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి థ్యాంక్స్. ఆయన మంచి సినిమాలు చేయడమే కాదు.అందరికీ రీచ్ అయ్యేలా ఎలా ప్రమోట్ చేయాలో చేసి చూపించారు."లిటిల్ హార్ట్స్" సినిమా చూసి మీరంతా థియేటర్స్ లో కడుపునొప్పి పుట్టేలా నవ్వితే వాళ్లకు కడుపునొప్పి తగ్గేందుకు మెడిసిన్స్ ఫ్రీగా ఇస్తాం. సెప్టెంబర్ 12న మా మూవీని థియేటర్స్ లో తప్పకుండా చూడండి. అన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరణ చూపిస్తారు. శివానీ బిజీ హీరోయిన్ అవుతోంది. రాజీవ్ ఈ అల్లరి కొడుకును భరించే తండ్రిగా ఆకట్టుకునేలా నటించారు. ఈటీవీ విన్ సాయి, నితిన్‌కు నాఅభినందనలు, మంచి కంటెంట్ తీసుకొస్తున్నారు.మంచి కంటెంట్ థియేటర్స్ లోకి రావాల్సిన అవసరం ఉంది. మీరు వీలైనన్ని ఎక్కువ మూవీస్ థియేటర్స్ కు తీసుకురావాలని కోరుతున్నా. వంశీ కి, బన్నీవాస్ కి కంగ్రాట్స్ చెబుతున్నా, వాళ్లు ఈ మూవీతో హిట్ కొట్టినట్లే. అన్నారు.

నటీనటులు మౌళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు.

# ఎప్పటికి గుర్తుండి పోతుంది

**నిర్మాత విజయ్ డొంకాడ**




'పరదా' ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఆడియన్స్ కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది: నిర్మాత విజయ్ డొంకాడ సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు.

అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి.

'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత విజయ్ డొంకాడ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఎఈ కథని టేకాఫ్ చేయడానికి కారణం?**

డైరెక్టర్ ప్రవీణ్ నాకు సినిమాబండి నుంచి తెలుసు. ఆనంద మీడియా బ్యానర్ పెట్టిన తర్వాత మేము దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఒక సినిమా చేయాలనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన అది కుదరలేదు. అయితే ఈ బ్యానర్‌లో తొలి సినిమాగా ఒక గుర్తుండిపోయే కథ చెప్పాలని భావించాము. అప్పుడు ప్రవీణ్ పరదా ఐడియా చెప్పారు. చాలా నచ్చింది. తప్పకుండా ఇది గుర్తుండిపోయే సినిమా అవుతుంది. కమర్షియల్‌గా ఎంత చేస్తుందనేది ఆడియన్స్ డిసైడ్ చేస్తారు. కథగా మాత్రం నాకు చాలా బాగా నచ్చింది. తెలుగులో చాలా కొత్త అటెంప్ట్ అవుతుంది.

**ఇది నిజంగా జరిగిన కథ?**

కాదండి. పరదా ఫిక్షనల్ స్టోరీ. అయితే ఈ కథ మొదలవడానికి ఒక ట్రూ ఇన్స్పిరేషన్ ఉంది. అయితే అది ఏంటి అనేది ఇప్పుడే రివిల్ చేయడం లేదు. మీరు సినిమాలో చూసినప్పుడు తెలుస్తుంది.

**ఈ కథలో అనుపమని తీసుకోవాలని ఆలోచన ఎవరిది?**

నేను, డైరెక్టర్ కలిసి తీసుకున్న నిర్ణయం.ఈ కథ అనుకున్నప్పుడే అనుపమ పర్ఫెక్ట్ ఆప్ట్‌గా ఉంటుందని మేమిద్దరం అనుకున్నాం. అనుపమ కథ విన్న వెంటనే ఓకే చెప్పారు. కథ వినగానే చాలా కనెక్ట్ అయ్యారు. ఫస్ట్ కాపీ చూసి ఈ సినిమా తన కెరీర్‌లో బెస్ట్ సినిమా అవుతుందని చాలా ఎమోషనల్ అయ్యారు. చాలా ఓన్ చేసుకొని ప్రమోషన్స్ చేశారు. అలాగే దర్శన, సంగీత పాత్రలు కూడా అద్భుతంగా వుంటాయి. సంగీత చాలా మంచి సపోర్ట్ ఇచ్చారు.

ఆట

# సింక్‌ఫీల్డ్ కప్ విజేతగా ప్రజ్ఞానంద



**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్, సింక్‌ఫీల్డ్ కప్-2025 విజేతగా భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద రమేష్‌బాబు నిలిచాడు, ఈ విజయం ప్రజ్ఞానందను ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానానికి చేర్చింది. అంతేకాకుండా ప్రత్యక్ష రేటింగ్‌లో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను కూడా అధిగమించాడు. మిస్సోరీలోని సెయింట్ లూయిస్‌లో మంగళవారం సింక్‌ఫీల్డ్ కప్ ప్రారంభ రౌండ్‌లో ప్రజ్ఞానంద ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజును ఓడించాడు. తెల్లటి పావులతో ఆడుతున్న ప్రజ్ఞానంద, గుకేష్‌పై ఆధిపత్యాన్ని సంపాదించి అతడిని ఓడించాడు. ఈ నేపథ్యంలో 36 కదలికలలో ప్రపంచ ఛాంపియన్ పదవి నుంచి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆట ప్రారంభంలో గుకేష్ స్వల్ప పొరపాటు చేసి, అభివృద్ధిలో వెనుకబడ్డాడు. ప్రజ్ఞానంద ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. గుకేష్ పోరాటాన్ని ప్రదర్శించినప్పటికీ, సింక్‌ఫీల్డ్ కప్‌లో తన కెరీర్‌లో తొలి విజయం కోసం ప్రజ్ఞానంద ఆధిక్యాన్ని కోల్పోకుండా చూసుకున్నాడు. ఈ విజయం మూడు సంవత్సరాలలో క్లాసికల్ చెస్‌లో గుకేష్‌పై ప్రజ్ఞానంద సాధించిన తొలి విజయాన్ని కూడా సూచిస్తుంది. అతను చివరిసారిగా 2022లో గుకేష్‌ను ఓడించాడు. అంతేకాకుండా, ఈ విజయం ప్రజ్ఞానందను లైవ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ముందుకు తీసుకెళ్లింది. అతను ఇప్పుడు 2784 లిజుని రేటింగ్‌తో ప్రపంచంలో 3వ స్థానంలో ఉన్నాడు, 2783.2తో మూడవ స్థానంలో ఉన్న ఫాబియానో కరువానాను అధిగమించాడు.

## ఆసియా కప్ కోసం టీమిండియా

# కెప్టెన్‌గా సూర్య

### గిల్‌కు వైస్, బుమ్రా, సంజుకు చోటు



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ కోసం ఖరారు చేసిన 15 మంది సభ్యులతో కూడిన జట్టులో శుభ్‌మాన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, సంజు సామ్సన్‌లు ఎంపికయ్యారు. మంగళవారం మధ్యాహ్నం ప్రకటించిన ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తారు మరియు గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లను నియమించబడిన స్పిన్నర్లుగా ప్రకటించారు. పేస్ అటాక్‌లో ముగ్గురు స్పెషలిస్ట్‌లు మాత్రమే ఉన్నారు. బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్-సీమ్-బౌలింగ్ ఎంపిక కాగా, హార్దిక్, శివమ్ చోటు దక్కించుకున్నారు. ఆసియా కప్ కోసం ఖరారు చేసిన టీమిండియా పూర్తి జట్టులో సూర్యకుమారన యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్ధిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ సింగ్ రాణా ఉండగా, ఐదు స్టాండ్ బైలుకు సంబంధించి ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ ఉన్నారు.

# వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌కు ప్లేస్ నిల్

### ఆల్‌రౌండర్లలో దక్కని స్థానం.. అఫ్ఘానిస్థాన్ ప్లేయర్లదే హవా



**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఆసియా ఆటగాళ్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను నిర్ణయించే ఐసీసీ తాజాగా వన్డే ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈసారి ర్యాంకింగ్స్‌లో ఆసియా క్రికెటర్లు ఆధిపత్యం చెలాయించారు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించారు. అయితే, ఈ ర్యాంకింగ్స్‌లో ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే టాప్5లో ఒక్క భారత ఆటగాడికి కూడా చోటు దక్కలేదు.

ముఖ్యంగా, అఫ్గానిస్తాన్ క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శనతో టాప్ 2 స్థానాలను కైవసం చేసుకున్నారు. జింబాబ్వే, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌కు చెందిన స్టార్ ఆటగాళ్లు కూడా టాప్ 5లో చోటు దక్కించుకున్నారు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్5లో అఫ్ఘనిస్తాన్ యువ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 296 రేటింగ్‌తో మొదటి స్థానంలో నిలిచాడు. 2025లో లాహోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుత ప్రదర్శన చేసి, తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ సాధించాడు. అలాగే సీనియర్ ప్లేయర్, అఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ 292 రేటింగ్‌తో రెండో స్థానంలో ఉన్నారు. నబీ చాలా కాలంగా అఫ్ఘన్ జట్టుకు వెన్నెముకగా నిలిచారు.

2017లో గ్రేటర్ నోయిడాలో ఐర్లాండ్‌పై అతను తన కెరీర్ బెస్ట్ 350 రేటింగ్ సాధించారు. ఇక జింబాబ్వే స్టార్ ఆల్ రౌండర్ సికిందర్ రజా 290 రేటింగ్ పాయింట్‌లతో మూడో స్థానంలో ఉన్నారు. అతను తన జట్టు కోసం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ నిలకడగా రాణిస్తున్నాడు. 2024లో పాకిస్తాన్‌పై అతను 299 రేటింగ్ సాధించారు. బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ 249 రేటింగ్‌తో నాలుగో స్థానంలో ఉన్నారు. 2022లో మీర్‌పూర్‌లో భారత్‌పై అతను కెరీర్ బెస్ట్ 295 రేటింగ్ సాధించారు. టాప్ 5లో న్యూజిలాండ్ స్థానం సంపాదించింది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ 246 రేటింగ్ పాయింట్‌లతో ఐదో స్థానంలో ఉన్నారు. 2025లో బే ఓవల్‌లో పాకిస్తాన్‌పై అతను తన కెరీర్ బెస్ట్ రేటింగ్ నమోదు చేశారు.



## యూరప్ స్మాష్‌లో..

# శ్రీజ, ఠక్కర్ సంచలన విజయం

### 3-2 తేడాతో మనికా ఓటమి

**న్యూఢిల్లీ:** యూరోప్ స్మాష్‌లో తెలంగాణ ప్లేయర్ అకుల శ్రీజ మానికా బాత్రాను ఓడించగా, పురుషుల విభాగంలో మానవ్ ఠక్కర్ ప్రపంచ 23వ ర్యాంక్‌ను ఓడించాడు. స్వీడన్‌లో జరిగిన డబ్ల్యూటిటి యూరప్ స్మాష్‌లో నిర్వహించిన అఖిల భారత మహిళల సింగిల్స్ పోరులో శ్రీజ అకుల మణికా బాత్రాపై విజయం సాధించింది. ప్రపంచంలోనే అత్యధిక ర్యాంక్ పొందిన భారత మహిళల సింగిల్స్ ప్యాడ్లర్ అయిన అకుల, 2025 సీజన్‌లో పేలవమైన ఫామ్‌తో మరింతగా విస్తరించిన అనుభవజ్ఞురాలైన బాత్రాపై 3-2 తేడాతో సంచలన విజయం సాధించి తన సత్తా చాటింది. తొలి గేమ్‌ను 5-11 తేడాతో ఓడించిన అకులకు అంతగా మంచి ఆరంభం లభించలేదు, కానీ ఆ తర్వాతి రెండు గేమ్‌లను 11-9, 15-13 తేడాతో గెలిచింది.

బాత్రా పుష్‌ఓవర్ ద్వారా నాల్గవ గేమ్‌ను 12-10 తేడాతో ఆధిక్యం సాధించినా, ఐదవ గేమ్‌లో అకుల 11-8 తేడాతో గెలిచి, 45 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఇక పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో మానవ్ ఠక్కర్ జపాన్‌కు చెందిన ప్రపంచ 23వ ర్యాంకర్ హిరోటో షినోజుకాపై సంచలన విజయం సాధించాడు. భారత పురుషుల సింగిల్స్ ప్యాడ్లర్‌లో అత్యున్నత ర్యాంక్ పొందిన థక్కర్, షినోజుకాపై ఆధిపత్యం సంపాదించాడు.

భారత ఆటగాడు కేవలం 30 నిమిషాలకు పైగా జరిగిన ఈ పోటీలో 12-10, 11-5, 5-11, 11-8 తేడాతో గెలిచి రెండవ రౌండ్‌లోకి అడుగుపెట్టాడు. పురుషుల డబుల్స్ భారత్ జోడీ థక్కర్ మనుష్ షా, మిక్స్‌డ్ డబుల్స్ జత షాదియా చిటాలే మొదటి రౌండ్ బైలు పొందారు.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# కపిల్‌కు స్వర్ణం

### మనుకు డబుల్ కాంస్య పతకాలు







**న్యూఢిల్లీ:** 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ రైఫిల్/పిస్టల్/షాట్‌గన్‌లో భారత్ ఖాతాలో తొలి స్వర్ణం నమోదైంది. ఎయిల్ పిస్టల్ విభాగంలో కపిల్ బైన్సా స్వర్ణ పతకం, వ్యక్తిగత విభాగంలో డబుల్ మెడలిస్ట్ మను భాకర్ ఒక కాంస్య పతకాన్ని సాధించారు. అంతేకాకుండా జట్టు విభాగంలో ఒలింపిక్ మను భాకర్, సురుచి సింగ్, పాలక్ గులియాతో కూడిన భారత్ బృందం కాంస్య మరో పతకం సాధించింది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో మంగళవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల జూనియర్ ఫైనల్‌లో భారత్ షూటర్ కపిల్ బైన్స్లా 243.0 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. కపిల్ క్వాలిఫికేషన్‌లో 579 పాయింట్లు సాధించి 4వ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో బ్లాక్‌ల వెలుపల అత్యంత వేగంగా ఆడిన ఆటగాడు ఇల్ఖోంబెక్‌ను కపిల్ 15వ షాట్ తర్వాత మొదటిసారి దాటాడు. 20వ షాట్ తర్వాత ఉజ్బెక్ చివరి రెండు షాట్‌లకు కపిల్ కంటే ముందున్నాడు. అయితే ఆ తర్వాత కపిల్ 10.8 మరియు 10.6తో ముగించగా, ఇల్ఖోంబెక్ తన 23వ రేసులో 10.4తో దూసుకెళ్లి 9.4తో ముగించి కపిల్‌కు టైటిల్‌ను అందించాడు. కాగా రెండవ రోజు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్ రెండు కాంస్య పతకాలతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 23 ఏళ్ల మను 219.7 పాయింట్లు సాధించింది. మను భాకర్, సురుచి ఫోగట్ మరియు పాలక్ గులియాలతో కూడిన భారత త్రయం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు విభాగంలో 1730 స్కోరుతో కాంస్యం గెలుచుకుంది. వ్యక్తిగతంగా అర్హత రౌండ్‌లో, మను చివరి షాట్‌లలో పరిపూర్ణ 100 పరుగులు సాధించి, 583 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఫైనల్లో మను మొదటి ఐదు షాట్ల తర్వాత 50.3 పాయింట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. తదుపరి క్రమంగా పాయింట్లను పెంచుకునే యత్నం చేయడంతో పదకొండవ షాట్‌లో బలమైన 10.5 స్కోరుతో ఆమె రెండవ స్థానానికి ఎగబాకింది.

## వాణిజ్యం



## నాల్గో రోజూ

# లాభాల్లో సూచీలు

### రూ.25 వేలకు చేరువలో నిఫ్టీ

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** జీఎస్టీ విషయంలో కేంద్రం తలపెట్టిన సంస్కరణలు, రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో పురోగతి కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలను ముందుండి నడిపించాయి. ఇతర ఆటోమొబైల్ షేర్లు కూడా రాణించడం సూచీలకు కలిసొచ్చింది. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1400 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 25 వేల స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 81,319.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,273.75) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. ఇంట్రాడేలో 81,755.88 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 370.64 పాయింట్ల వద్ద 81,644.39 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 103.70 పాయింట్ల లాభంతో 24,980.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఎటెర్నెల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫినసర్వ్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.81 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3343 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఆసికా మార్కెట్లు చాలావరకు నష్టాల్లో ముగియగా ఐరోపా మార్కెట్లు లాభాలతో ట్రేడింగ్ ఆరంభించాయి.

# అమెజాన్‌లో కొలువుల జాతర

### పండుగ సీజన్‌లో 1.50 లక్షల జాబ్స్

### భర్తీకి 400కుపైగా నగరాల్లో రిక్రూట్‌మెంట్!

### వరంగల్, గుంటూరు, రాజమండ్రి తదితర నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు






**హైదరాబాద్,ఆగస్టు 19, ప్రభాతవార్త:** పండుగ సీజన్‌లో ఏకంగా 1.50 లక్షల మందికిపైగా ఉద్యోగులను భర్తీ చేసేందుకు ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ రెడీ అవుతోంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లాంటి పెద్ద నగరాలతో పాటు వరంగల్, గుంటూరు, రాజమండ్రి లాంటి చిన్న నగరాల్లోనూ జాబ్ రిక్రూట్‌మెంట్లు చేయబోతోంది. పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 26న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు నవరాత్రులు, అక్టోబరు 2న దసరా, అక్టోబరు 21న దీపావళి పండుగలు ఉన్నాయి. ఏటా ఈ ఫెస్టివల్ సీజన్‌లో అమెజాన్‌కు ఆర్డర్లు వెల్లువెత్తుతుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేయడానికి అమెజాన్‌కు అదనపు మానవ వనరులు అవసరం. అందుకోసమే ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఉద్యోగాల్లో భర్తీ అయ్యేవారు అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హబ్‌లు, డెలివరీ స్టేషన్లలో వివిధ విధులను నిర్వర్తిస్తారు. అమెజాన్ ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. అయితే మునుపటి కంటే అత్యధికంగా ఈదఫా 1.50 లక్షల మందికిపైగా యువతకు ఉద్యోగాలను ఇవ్వబోతోంది. ఇప్పటివరకు అమెజాన్ నిర్వహించిన అతిపెద్ద సీజనల్ ఉద్యోగ నియామక డ్రైవ్ ఇదేనని అంటున్నారు. ఈసారి దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలను కూడా ఈ డ్రైవ్‌లో భాగం చేశారు. దీనివల్ల దాదాపు 400కుపైగా నగరాల్లోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి. వారంతా తమతమ ఇళ్లకు సమీపంలోనే ఉంటూ, అమెజాన్‌లో ఉద్యోగాలు చేసుకోవచ్చు. అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హబ్‌లు, డెలివరీ స్టేషన్లలో ఉండే ఖాళీలను అమెజాన్ భర్తీ చేయబోతోంది. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల ద్వారా ఆర్డర్ల స్వీకరణ, నిల్వ, ప్యాకింగ్, పంపిణీ వంటి పనులన్నీ జరుగుతాయి. అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లు నేరుగా సార్టేషన్ హబ్‌లకు చేరుకుంటాయి. వాటిని అక్కడ వివిధ ఏరియాల వారీగా వేరు చేస్తారు. అనంతరం వాటిని కస్టమర్ అడ్రస్‌కు డెలివరీ చేస్తారు. ఇక డెలివరీ స్టేషన్లలో అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లను పంపిణీ కోసం సరిగ్గా, సవ్యంగా సిద్ధం చేస్తారు. అమెజాన్‌లో అసోసియేట్‌లుగా ఉద్యోగాలు పొందేవారు కస్టమర్ల ఆర్డర్లను స్వీకరించడం, ప్యాకింగ్, సార్టింగ్, లాస్ట్ మైల్ డెలివరీ వంటి పనులు చేయాల్సి ఉంటుంది. అమెజాన్ ఇచ్చేవి సీజనల్ ఉద్యోగాలే అయినప్పటికీ, కొందరు పండుగ సీజన్ తర్వాత కూడా కంటిన్యూ అవుతుంటారు. ఇంకొందరు ఏటా పండుగల సీజన్‌లలో అమెజాన్ కోసం సేవలు అందిస్తుంటారు. లాజిస్టిక్స్, ఈ కామర్స్‌లో అనుభవం పొందాలని భావించే యువతకు ఈ ఉద్యోగాలు మంచి అవకాశం. అమెజాన్‌లో ఉద్యోగాలు పొందే వారికి నెలవారీ వేతనంతో పాటు మరిన్ని సౌకర్యాలు, ప్రయోజనాలు లభిస్తాయి. ఆఫీసుల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లతో పాటు గోదాంలలో విశ్రాంతి గదులు ఉంటాయి. పెద్ద అమెజాన్ కేంద్రాలలో ఏసీ టిఫిన్ సెంటర్లు కూడా ఉంటాయి. ఉద్యోగులకు వైద్యసాయం అందించేందుకు శిక్షణ పొందిన నర్సులతో, యామాకేర్ ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహిస్తారు. మెరుగైన వైద్యం అవసరమైతే ఉద్యోగులను ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారు. తీవ్రమైన ఎండలు, వర్షాలు ఉన్నప్పుడు, అందుకు అనుగుణంగా ఉద్యోగాల డ్యూటీ టైంలను సర్దుబాటు చేస్తారు. అమెజాన్ ఉద్యోగులు ముందస్తు చెల్లింపు కార్యక్రమంతో ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందులో భాగంగా వారు శాలరీ పడే తేదీ కంటే ముందే వేతనంలో 80 శాతం భాగాన్ని తీసుకోవచ్చు. ఈ ఫీచర్ వారికి అత్యవసరాల్లో చేదోడుగా నిలుస్తుంది. అమెజాన్ అసోసియేట్‌లకు ప్రతినెలా రెండు వీక్లీ ఆఫ్‌లు, వార్షిక సెలవులు, అనారోగ్య సెలవులు లభిస్తాయి. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), గ్రాట్యుటీ, ఈఎస్ఐసీ బీమా కవరేజ్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు సైతం ఉద్యోగులు పొందొచ్చు. మొత్తం మీద ఈ ఉద్యోగం వల్ల ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రత లభిస్తాయి. అమెజాన్ ఈ సంవత్సరంలో ఇప్పటివరకు వేలాది మంది భారతీయ మహిళలకు అసోసియేట్‌లుగా ఉద్యోగాలు ఇచ్చింది. అమెజాన్ ఉద్యోగుల్లో దాదాపు 2,000 మందికిపైగా దివ్యాంగులు సైతం ఉన్నారు. అన్ని వర్గాలకు ఉద్యోగాల భర్తీలో అమెజాన్ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పిస్తోంది.





# చాట్ జిపిటి గో రూ.399కే

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** భారత్లో లో చాట్ జీపీటీ గో పేరుతో ఓపెన్ ఏఐ కొత్త సేవలను ప్రకటించింది. రూ.399కే ఈ ప్లాన్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది. మెసేజ్‌లు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్లోడ్ల సంఖ్యను భారీగా అనుమతించనుంది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతోపాటు యూపీఐతోనూ చెల్లింపులు చేసే సౌలభ్యాన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది. ఉచిత ప్లాన్‌తో పోలిస్తే జీపీటీ గో లో మెసేజ్ లిమిట్, ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్లోడ్లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. మెమొరీ కూడా ఉచిత ప్లాన్లో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు భారీగా పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా ఈ అధునాతన కృత్రిమ మేధ టూల్స్‌ను అందుబాటులో ధరల్లో అందించేందుకు చాటీజీపీటీ గో పేరుతో కొత్త ప్లాన్లను ప్రవేశపెడుతున్నాం" అని తాజా ప్రకటనలో వెల్లడించింది. ఇదివరకే అందుబాటులో ఉన్న రూ.1999 చాట్ పీటీ ప్లస్ ప్లాను అదనంగా ఇది ఉండనుంది. దీంతోపాటు నిపుణులు. సంస్థల కోసం ఇప్పటికే ప్రో ప్లాన్‌కు రూ.19,900తో అడ్వాన్స్డ్ ఫీచర్లను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని చాటే జీపీటీ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ నిక్ టర్లీ పేర్కొంటూ. భారత్‌లో లెర్నింగ్, వర్క్, క్రియేటివిటీ, ప్రాబ్లమ్‌సాల్వింగ్ కోసం నిత్యం లక్షలాది మంది యూజర్లు చాటిజీపీటీని ఎలా ఉపయోగిస్తున్నారనే విషయం నుంచి ఓపెన్ ఏఐ ప్రేరణ పొందుతోందన్నారు. ఈ నేపథ్యంలో యుపిఐ ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చాట్‌జిపిటీ లోగోను ప్రవేశపెడుతున్నామన్నారు. ధరలు కూడా భారత్ కరెన్సీలోనే కనిపించనున్నాయని ఆయన ఇతర దేశాలకు విస్తరించే ముందు భారత్‌లో వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఓపెన్ ఏఐ అత్యంత ఆడ్వాన్స్‌డు ఏఐ మోడల్ చాట్‌జిపిటీ 5ను ఇటీవల పరిచయం చేసింది. ఈ సందర్భంగా ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్టమన్ మాట్లాడుతూ చాట్‌జిపిటిని మార్కెట్‌లలో రెండో స్థానంలో ఉన్న భారత్ త్వరలోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు నిపుణులు ,డెవలపర్లు క్రియేటర్లు, సంస్థలకు చెందిన లక్షలాది మంది యూజర్లతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఓపెన్ ఏఐ ఇప్పటివరకు తయారు చేసిన అత్యంత శక్తివంతమైన మేడల్‌గా దీన్ని పేర్కొంది.





# 1జిబి ప్లాన్‌కు మంగళం!

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్టెల్ కూడా వినియోగదారులకు షాకిచ్చింది. ఎంట్రీలెవల్ ప్రీపెయిడ్ ప్లాన్ రూ.249కు మంగళం పాడేసింది. బుధవారం (ఆగస్టు 20) నుంచి ఈ ప్రీపెయిడ్ ప్లాన్ యూజర్లకు అందుబాటులో ఉండదు.

1జీబీ డేటా ప్లాన్ను జియో తొలగించిన కొన్ని గంటల్లోనే ఎయిర్టెల్ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. వొడాఫోన్ ఐడియా నుంచి ఇదే తరహా నిర్ణయం వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 24 రోజులకు 1 జీబీ డేటా, అపరిమిత కాల్స్తో ప్రస్తుతం ఎయిర్టెల్ ఈ ప్యాక్ అందిస్తోంది. ఇకపై ప్రతి యూజర్ కనీస రీఛార్జి రూ.319 చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్యాక్ నెలరోజుల వ్యాలిడిటీతో వస్తోంది.

ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా రూ.299కు 1జీబీ/డే ప్లాన్ను అందిస్తోంది. తొలుత జియో..: 28 రోజులకు రోజుకు 1 జీబీ డేటా అందించే ప్లాన్ ను జియో నిలిపివేసింది. ఇకపై రోజుకు 15 జీబీ ప్లాన్లే ఆప్షన్గా అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే ఈ మార్పు అమల్లోకి వచ్చింది. జియో వెబ్సైట్లో 1జీబీ ఎంట్రీ లెవల్ ప్లాన్ కనుమరుగైంది. ప్రస్తుతం 28 రోజులకు రూ.299తో 1.5 జీబీ/డే, రూ.349తో 2 జీబీ/డే ప్లాన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తిళిశిగే పెంచుకునేందుకే ఎంట్రీ లెవల్ ప్లాన్లు సవరించడం వల్ల యూజర్లు కనీసం రోజుకు 1.5జీబీ అందించే ప్లాన్కు మారాల్సి ఉంటుంది. దీంతో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయాలు (తిళిశిగే) ఆ మేర పెరగనున్నాయి. జియో యూజర్లలో 20 25 శాతం మంది 1జీబీ ప్లాన్ వాడే వాళ్లుంటారని అంచనా ఎయిర్టెల్ యూజర్లలో 1820 శాతం మంది ఎంట్రీ లెవల్ ప్లాన్ యూజర్లు ఉంటారు. ఈ ప్లాన్లు తొలగింపు వల్ల ఆయా టెలికాం సంస్థల ఆదాయాలు 47 శాతం, సగటు ఆదాయం రూ.1013 మేర పెరుగుతుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.